Pubilshed from Ananthapuramu

PRGI NO : APTEL/2023/90641

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




అనంతపురము ANATHAPURAMU | సంపుటి : 03 Vol.No : 03 | సంచిక : 159 Issue No :159 | ఆదివారం Sunday | ఫిబ్రవరి 7, 2026 7 FEBRUARY 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana

# క్వాంటమ్ విప్లవానికి మనదే నాయకత్వం...

- సీఎం చంద్రబాబు
- అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ భవనానికి శంకుస్థాపన
- ఇది కేవలం ఏపీకి కాదని, యావత్ భారతదేశ చరిత్రలో ఒక చారిత్రక రోజని సీఎం వ్యాఖ్య
- క్వాంటమ్ విప్లవానికి భారత్ నాయకత్వం వహిస్తుందన్న ధీమా
- హైదరాబాద్‌కు హైటెక్ సిటీలా, దేశానికి క్వాంటమ్ సెంటర్ గేమ్ ఛేంజర్ అవుతుందని ప్రకటన
- ఈ నెల 16న మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ అమరావతికి రానున్నట్లు వెల్లడి

## ఇది చారిత్రక ఘట్టం





ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి :

"ఇది కేవలం అమరావతికో, ఆంధ్రప్రదేశ్‌కో సంబంధించిన రోజు కాదు. యావత్ భారతదేశ చరిత్రలో ఇదొక చారిత్రక దినం. గతంలో మనం వ్యవసాయ, పారిశ్రామిక విప్లవాలను అందిపుచ్చుకోలేకపోయాం. కానీ, కమ్యూనికేషన్, ఐటీ విప్లవంలో వేగంగా అడుగులు వేశాం. ఇప్పుడు ప్రపంచం ముందున్న క్వాంటమ్ విప్లవంలో మనం అనుసరించడం కాదు, ఏకంగా నాయకత్వం వహించబోతున్నాం. ఆ మహాయజ్ఞానికి అమరావతి నుంచే పునాది వేస్తున్నాం" అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. అమరావతి భవిష్యత్తును, తద్వారా దేశ సాంకేతిక ప్రగతిని నిర్దేశించే 'క్వాంటమ్ వ్యాలీ' భవన నిర్మాణానికి శనివారం కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రి జితేంద్ర సింగ్‌తో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో చంద్రబాబు తన దార్శనికతను, భవిష్యత్ ప్రణాళికలను ఆవిష్కరించారు.

2 లో

## మోడీ మలేషియా పర్యటన

కౌలాలంపూర్ (మలేషియా) : రెండురోజుల పర్యటన నిమిత్తం ప్రధాని మోడీ శనివారం మలేషియాకు చేరుకున్నారు. మోడీకి మలేషియా ప్రధాని అన్వర్ ఇబ్రహీం విమానాశ్రయంలో స్వాగతం పలికారు. ఇరువురూ ఒకరినొకరు ఆలింగనం చేసుకున్నారు. అలాగే మలేషియాలోని ప్రవాస భారతీయులు మోడీకి ఘనస్వాగతం పలికారు. ఆ తర్వాత మోడీ, అన్వర్‌లు ఇద్దరూ ఒకే కారులో అధికారిక హోటల్‌కు వెళ్లారు.



వివరాలు 2లో..

## వీటిపై జీరో టారిఫ్‌లు



- పీయుష్ గోయల్

న్యూఢిల్లీ : భారత్- అమెరికాల మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందం వల్ల అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భారత్ ఎగుమతి చేసే కొన్ని ఉత్పత్తులపై సున్నా శాతం సుంకాల్ని విధించనున్నారు. ఈ ఒప్పందం నేటి నుంచే అమల్లోకి రానుంది.

- మిగతా 2లో..



## ఉపాధి పథకం పేరుమార్పుతో నష్టం లేదు

- లోపాలను సవరించడానికే మార్పులు
- పట్టాదారు పుస్తకాలు పంపిణీ చేసిన మంత్రి సత్యకుమార్

ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం : ఉపాధి హామీ పథకం పేరు మార్పు వల్ల కూలీలకు ఎలాంటి నష్టం జరగదని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్‌యాదవ్ పేర్కొన్నారు. రావుల చెరువులో పట్టాదారు పుస్తకాలను పంపిణి చేశారు. దీంతో రైతులకు మేలు జరిగిందని, వారి భూమికి భరోసా దక్కిందన్నారు.

వివరాలు 2లో..

## ప్రశ్నిస్తే ప్రతిపక్ష నాయకులను చంపేస్తారా ?



### దాడులతో ప్రతిపక్షాన్ని నిలువరించడం ప్రజాస్వామ్యమా ?

- నియంతను తలపించేలా 20 నెలల చంద్రబాబు పాలన
- లోకేష్‌తోపాటు చంద్రబాబుకీ చిప్ చెడిపోయినట్టుంది
- అందుకే ఇష్టానుసారం గతి తప్పి వ్యవహరిస్తున్నారు
- పెట్రోల్ బాంబులు, యాసిడ్ దాడులు ప్రజాస్వామ్యానికి మంచిది కాదు
- శాంతిభద్రతలకు విఘాతం కలిగేలా ప్రభుత్వమే లిదాడులను ప్రేరేపించడం సిగ్గుచేటు
- ఇలాంటి దాడులను ఎదుర్కొనే అన్ని న్యాయ మార్గాలను ఉపయోగించుకుంటాం
- తిరుమల ప్రతిష్టను దిగజార్చేలా దుష్ప్రచారం చేస్తుంటే మేం చూస్తూ ఊరుకోం
- వైయస్సార్సీపీని రాజకీయంగా ఎదుర్కోలేక దేవుడిని రాజకీయాల్లోకి లాగుతున్నారు
- లడ్డూలో జంతువుల కొవ్వు కలవలేదని సిట్ చార్జిషీట్ తో తేటతెల్లం అయ్యింది
- అయినా చంద్రబాబు, పవన్ కళ్యాణ్ దిగజారి చేస్తున్న వ్యాఖ్యలను ప్రజలు చీదరించుకుంటున్నారు
- మండలి విపక్షనేత బొత్స సత్యనారాయణ

2 లో..

ప్రజాభూమి ప్రతినిధి, ఇబ్రహీంపట్నం :

ప్రభుత్వ వైఫల్యాలు, అరాచకాలపై ప్రశ్నిస్తే ప్రతిపక్ష నాయకుల ఇళ్లపై పెట్రోల్ బాంబులు, యాసిడ్ బాటిల్స్‌తో దాడులు చేసి చంపేయాలన్న కుట్ర చేయడం దుర్మార్గమని శాసనమండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ మండిపడ్డారు. టీడీపీ గూండాల దాడిలో ధ్వంసమైన ఇబ్రహీంపట్నంలోని జోగి రమేష్ ఇంటికెళ్లి వారి కుటుంబ సభ్యులని పరామర్శించిన అనంతరం పార్టీ నాయకులతో కలిసి మీడియాతో మాట్లాడారు. 20 నెలల చంద్రబాబు పాలన, సీబీఐ సిట్ ఛార్జిషీట్ తర్వాత కూడా ఇంకా దిగజారిపోయి చంద్రబాబు చేస్తున్న వ్యాఖ్యలు చూస్తే కొడుకు లోకేష్‌కే కాదు.. చంద్రబాబుకి కూడా చిప్ చెడిపోయిందేమో అని ప్రజలంతా అనుకుంటున్నారని ఆయన వ్యాఖ్యానించారు.

## ఉపాధి హామీ పథకం పరిరక్షణ యాత్ర

- పథకాన్ని నీరుగారుస్తున్న కేంద్ర బిజెపి
- ఎపి కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

ప్రజాభూమి ప్రతినిధి, తిరుపతి : మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పరిరక్షణ యాత్రలో భాగంగా తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మండలం కోటపోలూరు పంచాయతీలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిలా రెడ్డి రచ్చబండ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు.



పేద బడుగు బలహీన వర్గాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుని వచ్చిన మహాత్మా గాంధీ జాతి ఉపాధి హామీ పథకం చట్టాన్ని బిజెపి ప్రభుత్వం నీరుగారుస్తుందని,పేదల కడుపు కొట్టేందుకే పథకం పేరు మార్చి 125 రోజులు పెంచుతున్నట్లు బూటకపు మాటలు చెబుతున్నారని తెలిపారు. 8 గంటల ఉన్న పనిని 12 గంటలు చేశారని, పూర్తిగా కేంద్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం,కేంద్ర ప్రభుత్వం 60 శాతం నిధులు ఇస్తామని చెప్పడం పేద ప్రజలకు ద్రోహం చేసినట్లు కాదా అని మండిపడ్డారు.

2 పేజీలో..



## జోగి రమేష్‌పై నాన్ బెయిలబుల్ కేసు

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ : వైసిపి సీనియర్ నేత, మాజీ మంత్రి జోగి రమేష్‌పై పోలీసులు నాన్ బెయిలబుల్ కేసు నమోదు చేశారు. జగన్ పర్యటనలో పోలీసు విధులకు ఆటంకం కలిగించారని..

2 పేజీలో..

## మహాశివుని కల్యాణంకు రండి

- ముఖ్యమంత్రి ని ఆహ్వానించిన శ్రీశైలం ఎమ్మెల్యే, ఆలయ బోర్డు సభ్యులు
- నేటి నుంచి 18 వరకు శ్రీశైలంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు



ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : మహా శివరాత్రి సందర్భంగా నేటి నుంచి 18 వరకు శ్రీశైలంలో బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఈ బ్రహ్మోత్సవాలకు ముఖ్యమంత్రి చంద్రబాబును ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, ఆలయ బోర్డు ఛైర్మన్ రమేష్ నాయుడు, ధర్మకర్తల మండలి సభ్యులు, అధికారులు క్యాంప్ కార్యాలయంలో కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా స్వామివారి చిత్రపటం, ప్రసాదాలను సీఎం చంద్రబాబుకు అందజేశారు. ఆలయ పండితులు వేద మంత్రోచ్చారణలతో ఆశీర్వచనం ఇచ్చారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను ఎమ్మెల్యే, ఆలయ బోర్డు సభ్యులు సీఎంకు వివరించారు. భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలు, భద్రత, రవాణా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను సీఎం ఆదేశించారు. అదే విధంగా మహానందిలో జరిగే మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలకు కూడా సీఎం చంద్రబాబును ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి ఆహ్వానించారు.



## నంది అవార్డులను త్వరలోనే ప్రకటిస్తాం

- మంత్రి కందుల దుర్గేష్

ప్రజాభూమి ప్రతినిధి, రాజమండ్రి : సినిమా, టివి, నాటకరంగ కళాకారులకు ఇచ్చే నంది అవార్డులపై ఎపి మంత్రి కందుల దుర్గేష్ కీలక ప్రకటన చేశారు. నంది అవార్డులకు సిఎం చంద్రబాబు ఆమోదముద్ర వేశారని, త్వరలోనే అవార్డులు ఇస్తామని ప్రకటించారు. శనివారం రాజమండ్రిలో మీడియాతో మంత్రి మాట్లాడుతూ .... 2014, 2015, 2016 సంవత్సరాలకు గాను 2017లో నంది అవార్డులను అప్పటి ప్రభుత్వం (టిడిపి) ఇచ్చిందని... ఆ తర్వాత మళ్లీ ఇవ్వలేదని గుర్తు చేశారు. అప్పటి నిబంధనల ప్రకారమే ఇప్పుడు కూడా అవార్డులు ఇవ్వాలా ? లేక మార్పులు ఏమైనా చేయాలా ? అనే దానిపై తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉందని చెప్పారు. డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్, నందమూరి బాలకృష్ణ నుంచి ఈ అవార్డులపై సలహాలు తీసుకుంటామని తెలిపారు. రెండు, మూడు నెలల్లో అవార్డుల వేడుక ఉంటుందని వెల్లడించారు. నంది నాటకోత్సవాలను కూడా నిర్వహిస్తామని వెల్లడించారు.

# సంపాదకీయం

## విపక్షంగా కాంగ్రెస్ వైఫల్యం



దేశంలో రాజకీయ నేతలు బానిస భాజాలంతో బతుకుతున్నారు. అధికారపక్షంపై బట్టకాల్చి మీద పడేస్తే.. తరవాత అధకారం మనదే అన్న ధోరణిలో ఉన్నారు. ఎవరి లక్ష్యమైనా అధికారమే. అధికారంలో ఉన్నవారు దానిని కాపాడుకునే ప్రయత్నం..లేనివారు అధికారంలోకి వచ్చే ప్రయత్నాల్లో విన్యాసాలు చేస్తున్నారు. తాజాగా ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో ఎవరి పేరుందో వెతికి మరీ విమర్శలకు దిగుతున్నారు. కాంగ్రెస్, కమ్యూనిస్టులు ఇందులో ముందున్నారు. పార్లమెంట్ సమావేశాలు జరుగుతన్న వేళ సమస్యలపై పోరాటం ఆపేశారు. ప్రజల పక్షాలన పోరాడలేక చతికిల పడ్డారు. పార్లమెంట్‌కు రావడం గోల చేయడం, వాకౌట్ చేయడం ఇదీ విపక్షాలు అలవాటు చేసున్న నమూనా. అధికార బిజెపి ఏదయితే కోరుకుంటుందో అదే చేస్తున్నారు. మనదేశంలో జరిగిన దారుణ ఘటనలకు సంబంధించి కాశ్మీర్ ఫైల్స్, కేరళ ఫైల్స్‌పై చర్చ అసవరం లేదు. దేశంలో జరుగుతున్న సమస్యలపై చర్చ పట్టదు. ఉపాధిపతకానికి గాంధీ పేరు తొలగించారని ఆందోళన చేస్తారు. ఇది ప్రజలకు కూడాగుడ్డా పెట్టేది కాదు. నిజానికి ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో రాహుల్ ఓ అసమర్థ నేత అని ఉంది. అది నిజమే అన్నట్లుగా గత పదేళ్లుగా రాహుల్ ప్రజల సమస్యలపై ఒక్కటంటే ఒక్క పోరాటం చేయలేదు. పార్లమెంట్‌లో పోరాడడం లేదు. నాయకత్వ లక్షణాలను పుణికిపుచ్చుకోవడం లేదు. అందుకే కాంగ్రెస్ పార్టీకి ఏమైంది అన్న ఆందోళన కలుగుతోంది. నాయకత్వ సమస్య ఈ పార్టీని పట్టిపీడిస్తున్నది. సుదీర్ఘ కాలం అధికారంలో కొనసాగిన ఆ పార్టీ నాయకత్వం ఇప్పుడు వెలవెలబోవడానికి కారణం కేవలం రాహుల్ అన్నదే గుర్తించాలి. కాంగ్రెస్ పార్టీ జవసత్వాలు పొందడానికి కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు రాహుల్ పాదయాత్ర చేసి ఇప్పుడేమో అచేతనంగా ఉండిపోయారు. పార్టీ జవసత్వాలు కోల్పోవడానికి ఆ పార్టీ నాయకత్వం అనుసరిస్తున్న విధానాలే కారణమని వేరుగా చెప్పాల్సిన పనిలేదు. నవతరం ఆశిస్తున్నది ఏమిటో గుర్తించి అందుకు అనుగుణంగా పార్టీని తీర్చిదిద్దడంలో, విధానాల రూపకల్పనలో కాంగ్రెస్ నాయకత్వం పూర్తిగా విఫలమవుతోంది. వరుస ఓటములతో పార్టీ భవిష్యత్తు మసకబారిన సమయంలో పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేసేందుకు కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్‌గాంధీ పెద్దగా కార్యాచరణ చూపడం లేదు. మోడీ వైపల్యాలను ఎండగట్టడానికి పార్లమెంట్ మంచి వేదిక. పార్లమెంటులో వివిధ అంశాలను లేవనెత్తి వాటిపై చర్చించే అవకాశం ఉంటుంది. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం కావచ్చు, బడ్జెట్ ప్రసంగం కావచ్చు...వీటిపై చర్చలో ప్రభుత్వ విధానాలను ఏకిపారేయవచ్చు. కానీ దానిని ఉపయోగించు కోవడంలో విపక్షనేతగా రాహుల్ పూర్తిగా విఫలం అయ్యారనే చెప్పాలి. సంబంధం లేని మాజీ ఆర్మీ చీఫ్ నరవాణెళి రాతలను ప్రస్తావిచడం ద్వారా అభాసుపాలయ్యారు. ఎందుకంటే ఆ పుస్తకం ఇంకా అచ్చు కాలేదు. ఇలా వరుస వైఫల్యాలను చూసిన తరవాత కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్తు ఉంటుందన్న నమ్మకం కలగడం లేదు. 75 ఏళ్లకు చేరువలో ఉన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో పోటీపడటంలో 50 ఏళ్లు పైబడిన రాహుల్‌గాంధీ ఎందుకు వెనుకబడుతున్నారు. ప్రజలు ఏమి కోరుకుంటున్నారన్నది పట్టించుకోవడం లేదు. వారి ఆలోచన ల్లో వచ్చిన మార్పు ఏమిటి అన్నది పసిగట్టలేకపోవడమే కారణంగా కనిపిస్తోంది. ప్రజల ఆలోచనల్లో వస్తున్న మార్పును గుర్తించడానికి నిరాకరిస్తూ తుప్ప పట్టిన భావజాలాన్నే కొనసాగించడం వల్లనే కమ్యూనిస్టు పార్టీలు అంతర్ధానం అయ్యాయి. వారు ఇప్పటికీ అది గమనించడం లేదు. అమెరికాతో ఒప్పందాన్ని కూడా వ్యతిరేకించడమంటే అంతకు మించిన దౌర్భాగ్యం మరోటి లేదు. ప్రపంచంలో మనదేశం మనుగడ సాగించాలంటే ఒప్పందాలు తప్పవు. ట్రంప్ బెదరింపుల కారణంగా ఇంతకాలం మోడీ నిశ్శబ్దంగా ఉన్నారు. ఇప్పుడు ఒప్పందానికి ఓకే చెప్పిన తరవాత కాంగ్రెస్, కమ్యూనిస్టులు విమర్శలు చేస్తున్నారు. ఇదే వారి నాయకత్వ లోపానికి, అంతర్జాతీయ అవగాహన లేదనడానికి నిదర్శనంగా చూడాలి. ప్రపంచీకరణ కారణంగా కష్టపడే వారికి ఉపాధి అవకాశాలకు కొదవ లేదు. జీవన ప్రమాణాలు కూడా మెరుగుపడ్డాయి. ఫలితంగా మనవాళ్లు ఏదేశమైన వెళ్లి పనిచేసుకో గలుగుతున్నారు. రాజకీయ పార్టీలు ప్రపంచ పరిణామాలకు అనుగుణంగా సాగాలి. అవి మన ప్రజలకు ఎలా ఉపయోగమో ఆలోచన చేయాలి. అలా చేయకపోవడం వల్లనే కాంగ్రెస్, కమ్యూనిస్టులు కాలక్రమంలో మెజారిటీ ప్రజలకు దూరమయ్యారు. యువతరానికి పూర్తిగా దూరమయ్యారు. కాంగ్రెస్ పార్టీలో ఆలోచనా పరులు లోపించారు. ఒకరిద్దరు రాహుల్‌ను కంట్రోల్ చేస్తున్నారు. అందుకే ఆయన ఆలోచనలు ఎంతసేపు మోడీని దింపడమెలా అన్న ధోరణిలో సాగుతున్నారు. మోడీని దింపేముందు మోడీ పనులను నిలదీప ప్రయత్నాలు చేయడం లేదు. మోడీని దోషజగా నిలబెట్టే యత్నాలు చేయడం లేదు. తొలి తరం కాంగ్రెస్ నాయకత్వం అప్పటి పరిస్థితులకు అనుగుణంగా ప్రభుత్వ రంగాన్ని ప్రోత్సహించింది. ఆ తర్వాత దశలో ప్రపంచ వ్యాప్తంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా ప్రైవేటీకరణను ప్రోత్సహించారు. పివి నరసింహారావు సంస్కరణ పుణ్యమా అని ఆర్థికంగా అభివృద్ధి చెందినప్పడే పేదల సంక్షేమం చేపట్టవచ్చని నమ్మారు. సుదీర్ఘకాలం అధికారంలో కొనసాగి, మళ్లీ అధికారంలోకి రావాలనుకుంటున్న పార్టీ నాయకుడి చర్యలు కాలానుగుణంగా ఉండడం లేదు. ముత్తాత జవహర్‌లాల్ నెహ్రూ, నాయనమ్మ ఇందిరాగాంధీ, తండ్రి రాజీవ్‌గాంధీ, పివి నరసింహారావు, మన్మోహన్ సింగ్‌లు అనుసరించిన విధానాలను రాహుల్‌గాంధీ అధ్యయనం చేయకపోవడం వల్ల దౌర్భాగ్యంగా చూడాలి. మరోవైపు ప్రధాని నరేంద్ర మోదీ ప్రజల మనోభావాలకు అనుగుణంగా వ్యూహ రచన చేస్తూ భారతీయ జనతా పార్టీని విజయపథంలో నిలబెడుతున్నారు. '75 ఏళ్ల వయసులో కూడా ప్రధాని మోదీ యువతను ఆకర్షించడానికి కారణం ఏమిటన్నది ఆలోచన చేస్తున్నారు. కాంగ్రెస్ తన నాయకత్వ పటిమను బలపర్చుకోకుంటే రాణించడం కలష్టమన్న విషయం రాహుల్ ఎంత తొందరగా గుర్తిస్తే అంతమంచిది.

## క్వాంటమ్ విప్లవానికి మనదే నాయకత్వం..

# ఇది చారిత్రక ఘట్టం



ఆనాటి రోజులను గుర్తు చేసుకున్న చంద్రబాబు, "1995లో నేను ముఖ్యమంత్రి అయినప్పుడు బిల్ గేట్స్ ఇంటర్నెట్‌ను ఆవిష్కరించారు. అప్పుడు దాని ప్రాముఖ్యతను గుర్తించి రాష్ట్రాన్ని ఆ దిశగా నడిపించా. మాజీ ప్రధాని వాజ్‌పేయి గారు టెలికమ్యూనికేషన్ రంగంలో సంస్కరణలు తీసుకురావడం, నేను హైటెక్ సిటీని ప్రారంభించడం దేశ ఐటీ రంగంలో గేమ్ ఛేంజర్‌గా నిలిచాయి. ఆనాడు వాజ్‌పేయి గారు హైటెక్ సిటీని ప్రారంభిస్తే, నేడు క్వాంటమ్ వ్యాలీకి ఇక్కడ పునాది పడింది. ఇది దేశానికే మరో గేమ్ ఛేంజర్ అవుతుంది. ఈ చరిత్రలో మనమందరం భాగస్వాములం" అని ఉద్వేగంగా ప్రసంగించారు.తుళ్లూరు మండలం ఉద్దండరాయునిపాలెంలో ప్రభుత్వం కేటాయించిన 50 ఎకరాల విస్తీర్ణంలో ఈ క్వాంటమ్ వ్యాలీ రూపుదిద్దుకోనుంది. ఇది కేవలం ఒక భవనం కాదు, క్వాంటమ్ కంప్యూటింగ్, క్వాంటమ్ కమ్యూనికేషన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ, రక్షణ, ఆరోగ్యం, ఆర్థిక రంగాల్లో పరిశోధనలు, ఆవిష్కరణలకు కేంద్రంగా మారనుంది. వచ్చే 40 ఏళ్ల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఈ ప్రాజెక్టును చేపట్టినట్లు సీఎం స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టీ వంటి దిగ్గజ సంస్థల ప్రతినిధులను ఉద్దేశించి మాట్లాడుతూ, "భారతదేశంలోనే తొలి 133 క్యూబిట్ క్వాంటమ్ కంప్యూటర్‌ను అమరావతికి తీసుకురావాలి. ఒకటి రెండు నెలల్లో ఒప్పందాలు పూర్తిచేసి, ఈ ఏడాది చివరికల్లా తొలి క్వాంటమ్ కంప్యూటర్‌ను ఇక్కడ ఏర్పాటు చేయాలి. ఏప్రిల్ 14 నాటికి మరో రెండు క్వాంటమ్ సెంటర్లను కూడా ప్రారంభిస్తాం" అని లక్ష్యాలను నిర్దేశించారు. 2030 నాటికి రాష్ట్రంలో 2.5 లక్షల మంది క్వాంటమ్ నిపుణులను తయారు చేయాలనే బృహత్ ప్రణాళికను ఆయన వివరించారు.అమరావతిని ప్రపంచ పటంలో నిలపాలన్న తన సంకల్పానికి బలం చేకూరుస్తూ, మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ ఈ నెల 16న అమరావతికి రానున్నట్లు చంద్రబాబు ప్రకటించడం సభలో హర్షాతిరేకాలు రేపింది. దేశంలోని ఐటీ నిపుణుల్లో 35 శాతం మంది తెలుగువారేనని గుర్తు చేస్తూ, వారి ప్రతిభను రాష్ట్ర భవిష్యత్తు కోసం వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్, మంత్రులు నారాయణ, కందుల దుర్గేశ్, ఐఐటీ, టీసీఎస్, ఐబీఎం, ఎల్ అండ్ టీ సంస్థల ఉన్నతాధికారులు, విద్యావేత్తలు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ శంకుస్థాపన, ఆంధ్రప్రదేశ్‌ను భవిష్యత్ సాంకేతిక హబ్‌గా మార్చే ప్రయాణంలో ఒక మైలురాయిగా నిపుణులు అభివర్ణిస్తున్నారు.

# ప్రశ్నిస్తే ప్రతిపక్ష నాయకులను చంపేస్తారా ?



వైయస్సార్సీపీని రాజకీయంగా ఎదుర్కోలేక దేవుడిని రాజకీయాల్లోకి మా పార్టీపై బురదజల్లడం, శాంతిభద్రతలకు విఘాతం కలిగే ప్రభుత్వమే దాడులను ప్రేరేపించడం సిగ్గుచేటని చెప్పారు. ఇలాంటి దాడులను ఎదుర్కొనే అన్ని న్యాయ మార్గాలను ఉపయోగించుకుంటామని స్పష్టం చేశారు. సీబీఐ సిట్ చార్జిషీట్ లో తాము కోరుకున్న విధంగా జంతువుల కొవ్వు కలిసిందని చెప్పకపోవడంతో ఇప్పుడు ఏకసభ్య కమిషన్ పేరుతో రాజకీయ కక్షసాధింపు చర్యలకు పూనుకుంటున్నారని విమర్శించారు. దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు మీదనే చంద్రబాబుకి విశ్వాసం లేకుండా ఇంకా తిరుమల లడ్డూపై దిగజారి మాట్లాడుతున్న చంద్రబాబుకి కలియుగ దైవమే తగిన విధంగా బుద్ధి చెబుతాడని బొత్స సత్యనారాయణ హెచ్చరించారు.

**ప్రెస్‌మీట్‌లో బొత్స సత్యనారాయణ ఏం మాట్లాడారంటే "**

కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా అదుపు తప్పాయి. పోలీసులను అడ్డం పెట్టుకుని ప్రతిపక్ష వైయస్సార్సీపీ నాయకుల మీద అక్రమ కేసులు, రౌడీలతో దాడులు చేయించి ప్రశ్నించే గొంతులను నొక్కాలని చూస్తున్నారు. రాష్ట్ర చరిత్రలో గతంలో ఎన్నడూ లేనివిధంగా ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తే దాడి చేసే సంస్కృతిని చంద్రబాబు రాజకీయాల్లోకి తీసుకొచ్చాడు. రాష్ట్రాన్ని ప్రమాదకరమైన స్థితిలోకి చంద్రబాబు తీసుకెళ్లిపోతున్నాడు. ఇలాంటి ప్రభుత్వం ఇంకా కొనసాగినంత కాలం రాష్ట్ర ప్రజలకు నష్టమే తప్ప భద్రత ఉండదని 20 నెలలుగా జరుగుతున్న దాడులు చూస్తే అర్థమైపోతుంది.

శాంతిభద్రతలను కాపాడాల్సిన ప్రభుత్వ పెద్దలే ప్రతిపక్ష నాయకుల మీద దాడులను ప్రోత్సహించడంపై ఏం సమాధానం చెప్పుకుంటారు. పెట్రోల్ బాంబులు, యాసిడ్ బాటిల్స్ విసురుతుంటే పోలీసులు చోద్యం చూస్తూ కూర్చున్నారు. పోలీసులే టీడీపీ నాయకులతో కుమ్మక్కై దాడులు చేస్తుంటే నిందితులకు ఎస్కార్టుగా వ్యవహరించారు. ఎన్నికలప్పుడు గొప్పగొప్ప మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కూటమి పార్టీలు ఇప్పుడు అందుకు పూర్తి భిన్నంగా వ్యవహరిస్తున్నాయి. అడుగడుగునా వారి చర్యలు చూస్తుంటే చేతిలో అధికారం ఉందనే అహంకారం కనిపిస్తోంది. బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిందిపోయి రౌడీలు, గూండాలను తీసుకొచ్చి దాడులను ప్రోత్సహించి శాంతిభద్రతలకు విఘాతం కల్పించడం సిగ్గుచేటు. ప్రభుత్వమే దగ్గరుండి ప్రతిపక్ష నాయకుల మీద హత్యాయత్నం చేసే ఈ చర్యలను ప్రజాస్వామ్య వాదులు తీవ్రంగా ఖండించాలి. ఇంత జరుగుతుంటే బీజేపీ నాయకులు ఏం చేస్తున్నారు? గొప్ప గొప్ప కబుర్లు చెప్పే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఈ దాడులకు ఏం సమాధానం చెబుతారు?

తిరుమల లడ్డూ తయారీకి వాడిన నెయ్యిలో జంతువుల కొవ్వు కలవలేదని దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఏర్పాటు చేసి సీబీఐ సిట్ ఛార్జిషీట్‌లో పేర్కొన్న తర్వాత కూడా చంద్రబాబు, లోకేష్‌లు తప్పుడు ప్రచారం ఆపలేదు. కలియుగదైవం శ్రీ వేంకటేశ్వరుడిని రాజకీయాల్లోకి లాగడం మానుకోవాలని, జంతువుల కొవ్వు కలవలేదని చెప్పిన తర్వాతైనా తప్పుడు ప్రచారం ఆపాలని మంత్రి లోకేష్ కి హితవు పలుకుతూ జోగి రమేష్ మాట్లాడారు. లోకేష్‌కి చిప్ చెడిపోయింది కాబట్టే ఇంకా తప్పుడు ఆరోపణలు చేస్తూ స్వామి వారి ప్రతిష్టను దిగజార్చుతున్నాడని చెప్పాడు. అందులో ఏం తప్పుందని ఆయన ఇంటి మీద దాడికి టీడీపీ గూండాలను ఉసిగొల్పారు? మీ తప్పులను ప్రశ్నిస్తే పెట్రోల్ బాంబులతో దాడులు చేసి చంపేస్తారా? పజ్రాస్వామ్యంలో ఇలాంటి సాంప్రదాయం మంచిది కాదు. దీనిపై ఖచ్చితంగా న్యాయస్థానాల్లో మాకున్న అన్ని అవకాశాలను ఉపయోగించుకుంటాం. టీడీపీ దురాగతాలపై పోరాడతాం. వైయస్సార్సీపీని రాజకీయంగా లేకుండా చేయాలన్న దురాశతో చేస్తున్న ఇలాంటి చర్యలను ప్రజలు ఎప్పటికీ హర్షించరు. ఇలాంటి దాడులకు వైయస్సార్సీపీ వెరవదు.

**సిట్ ఛార్జిషీట్ అనుకూలంగా లేదనే ఈ ఏకసభ్య కమిషన్ :** ప్రభుత్వం విఫలమైన ప్రతిసారీ తిరుమల లడ్డూ అంశాన్ని తెరపైకి తెచ్చి డైవర్షన్ పాలిటిక్స్ చేయడమే కూటమి నాయకులు పనిగా పెట్టుకున్నారు. సీబీఐ సిట్ చార్జిషీట్‌ని కూడా వక్రీకరించేలా దుష్ప్రచారం చేయడం చూస్తుంటే చంద్రబాబుకి సుప్రీంకోర్టు అంటే విశ్వాసం లేనట్టుంది. చంద్రబాబుకి చేతనైతే మంచి పాలన అందజేసి ప్రజల మన్ననలు పొందాలి. రాబోయే రోజుల్లో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత చంద్రబాబునాయుడిదే. సీబీఐ సిట్ ఛార్జిషీట్ తమకు అనుకూలంగా లేదనే ఆవేదనతో ఏకసభ్య కమిషన్ ఏర్పాటు చేస్తున్నారు. తమకు అనుకూలంగా ఏకపక్షంగా నివేదిక ఇప్పించుకోవడం కోసమే చంద్రబాబు ఇలాంటి కుట్రలకు పాల్పడుతున్నారని మండలి విపక్షనేత బొత్స సత్యనారాయణ ఆక్షేపించారు.

# వీటిపై జీరో టారిఫ్‌లు



ఈ నేపథ్యంలో సున్నా శాతం పన్నులు విధించే అవకాశం ఉన్న ఉత్పత్తుల జాబితాను భారత వాణిజ్య పన్నులు, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ శనివారం వెల్లడించారు.

కాగా, ఈ వాణిజ్య ఒప్పందం వల్ల రైతులకు ఎలాంటి ఇబ్బంది ఉండదన్నారు. రైతులకు నష్టం కలగకుండా కొన్ని ఉత్పత్తుల్ని ఒప్పందానికి దూరంగా ఉంచినట్లు చెప్పారు.

భారత్ నుంచి ఎగుమతి అయ్యే సోయాబీన్ ఆయిల్‌పై పరిమిత కోటా వరకు జీరో టారిఫ్‌లు ఉంటాయి. అలాగే అమెరికా నుంచి దిగుమతి చేసుకునే యాపిల్స్‌పై కూడా సున్నా సుంకాలుంటాయి. సుంకాలు లేకుండా కనీసం 80 రూపాయలకు కేజీ యాపిల్స్ దిగుమతి చేసుకునే అవకాశం ఉంది. అలాగే వైన్స్, ఆల్కహాల్ డ్రింక్స్, పప్పు ధాన్యాలు, క్యాన్సర్ డ్రగ్స్, కెమికల్స్, మెడికల్ డివైజెస్ వంటివి జీరో టారిఫ్స్ కిందకు వస్తాయి. దీంతో ఇవి భారత మార్కెట్లో చౌకగా లభిస్తాయి. అలాగే ఇండియా నుంచి ఎగుమతి అయ్యే ఫార్మా ఉత్పత్తులు, రత్నాలు, వజ్రాలు వంటి వాటిపై అమెరికా ఎలాంటి టారిఫ్‌లు విధించదు. అలాగే మన దేశం నుంచి భారీగా ఎగుమతి చేసే స్మార్ట్‌ఫోన్లపై కూడా సున్నా సుంకాలే. వ్యవసాయ రంగానికి సంబంధించి మసాలా దినుసులు, టీ, కాఫీ పౌడర్లు, కొబ్బరి ఉత్పత్తులు, వివిధ రకాల నట్స్, పండ్లు, కూరగాయలు కూడా అమెరికాకు జీరో టారిఫ్ కేటగిరిలోనే ఎగుమతి అవుతాయి. వ్యవసాయ ఉత్పత్తులపై టారిఫ్‌లు తగ్గడం వల్ల మన ఉత్పత్తులు అమెరికా మార్కెట్లో ఎక్కువగా అమ్మకాలు సాగుతాయి. ఇది మన రైతులకు మేలు చేస్తుందని పీయుష్ గోయల్ అన్నారు.

## ఉపాధి హామీ పథకం పరిరక్షణ యాత్ర

కాంగ్రెస్ ప్రభుత్వంలో రాజశేఖర్ రెడ్డి తీసుకొచ్చిన అనేక సంక్షేమ పథకాలు భారతదేశంలోని అన్ని రాష్ట్రాలు ఆచరణలో పెట్టాయని తెలిపారు.గ్రామాలలో గుడులు, బడులు లేకపోయినా బెల్ట్ షాపులు మాత్రం అధికంగా ఉన్నాయని,రాష్ట్రంలో రహదారులు అద్వానంగా తయారయ్యాయని,రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ అనారోగ్యంతో ఉందని తెలిపారు.మళ్లీ మన అందరి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అటు దేశం అభివద్ధి పథంలో దూసుకుపోతుందని వైయస్ షర్మిల తెలియజేశారు.పై కార్యక్రమంలో తిరుపతి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలగురువం బాబు,కాంగ్రెస్ పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జ్ మావుదూరు వెంకటాచలపతి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, నియోజకవర్గ ఇన్చార్జీలు, మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మోడీ మలేషియా పర్యటన

కాగా, మలేషియా- భారత్‌ల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడానికి తమ చర్చలు దోహదపడనున్నాయని మోడీ పర్యటనకు ముందు ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. ఆర్థిక, ఆవిష్కరణ, కొత్త రంగాల్లో భాగస్వామ్యాన్ని ఇరు దేశాలు సహకారం మరింత పెంచుకోవడమే లక్ష్యంగా ఉండనున్నట్లు మోడీ పోస్టులో పేర్కొన్నారు.


## జోగి రమేష్‌పై నాన్ బెయిలబుల్ కేసు

ఇబ్రహీంపట్నం పీఎస్‌లో ఎస్ఐ రవి వర్మ ఫిర్యాదు చేశారు. బైక్ ర్యాలీ, జన సమీకరణ, పబ్లిక్ న్యూసెన్స్, పోలీసుల విధులకు ఆటంకం కలిగించారని, రోడ్లు బ్లాక్ చేశారని, సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలిగించారని, సున్నిత ప్రాంతాల్లో రెచ్చగొట్టేలా వ్యవహరించారని, పబ్లిక్ న్యూసెన్స్ క్రియేట్ చేశారని జోగి రమేష్‌పై కేసులు నమోదు చేశారు.




## ఉపాధి పథకం పేరుమార్పుతో నష్టం లేదు

బత్తలపల్లిలో నిర్వహించిన వీబీజీరాంజీపై అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం వల్ల గతంలో రాజకీయ నాయకులు, వారి అనుచరులే లబ్ధి పొందారన్నారు. అందుకే లోపాలను సవరించి గ్రామాలను అభివృద్ధి చేయడానికి పథకం పేరు మార్చినట్లు తెలిపారు. దేశంలో గాంధీవారసులు లేకున్నా ఆయన పేరు పెట్టుకుని కొందరు చెలామణి అవుతున్నారని ఎద్దేవా చేశారు. మహిళల బాధను అర్థం చేసుకున్న ప్రధాని మోదీ దేశంలో 12 కోట్ల వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరు చేశారన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం సీఎం చంద్రబాబు అహర్నిశలు శ్రమిస్తున్నట్లు తెలిపారు. గత పాలకులు చేసిన అక్రమాలు, దౌర్జన్యాలు ప్రజలు మరచిపోలేదన్నారు. కొంత మంది కేటుగాళ్లు అధికారంలో ఉండి కూడా ఏ అభివృద్ధి చేయకుండా, వారు మాత్రమే అభివృద్ధి చెందారని వి మర్శించారు. అంతకు మునుపు ఉమ్మడి జిల్లాలోని సత్యసాయి తాగునీటి పథకం కార్మికులు మంత్రి సత్యకుమార్‌ను కలిసి వారి సమస్యలను విన్నవించారు. స్పందించిన మంత్రి సమస్యను సీఎం, డీసీఎం దృష్టికి తీసుకెళ్తానన్నారు. విద్యార్థులకు బీజేపీ నాయకులు కేతిరెడ్డి దివాకర్‌రెడ్డి క్రికెట్ కిట్లు మంత్రి సత్యకుమార్ చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి సందిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కూటమి నాయకులు వీరనారప్ప, నారాయణరెడ్డి, వెంకటేశ్వరెడ్డి, వెంకటచౌదరి, రమణ, చల్లాశ్రీనివాసులు, నారాయణస్వామి, సురేంద్ర పాల్గొన్నారు.



## భక్తులతో కలిసి అన్నప్రసాదం స్వీకరించిన

# టిటిడి నూతన ఈవో



ప్రజాభూమి ప్రతినిధి,తిరుమల : టిటిడి ఈవో ఎం. రవిచంద్ర, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ తో కలిసి శనివారం మాతృశ్రీ తరిగొండ వేంగమాంబ అన్నప్రసాద భవనాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా భక్తులతో కలిసి అన్నప్రసాదం స్వీకరించిన ఈవో, అనంతరం భక్తులతో నేరుగా మమేకమై అన్నప్రసాదం రుచి, నాణ్యత, పరిమాణం, వడ్డన విధానాలపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈవో వద్ద భక్తులు తమ సంతృప్తిని వ్యక్తం చేశారు.తదుపరి అన్నప్రసాద విభాగంలో పనిచేస్తున్న ఉద్యోగులతో, ప్రత్యేకంగా శ్రీవారి సేవకులతో ఈవో మాట్లాడి వారి సేవలను అభినందించారు.అనంతరం తాగునీరు, ఆహార పరీక్షా ప్రయోగశాలను సందర్శించిన ఈవో, వివిధ ప్రమాణాలపై ఆహార పదార్థాల పరీక్షా ప్రక్రియను ఏవిధంగా నిర్వహిస్తారో సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.అదేవిధంగా ఆక్టోపస్ భవనం నుండి కృష్ణతేజ సర్కిల్ వరకు ఉన్న బయటి క్యూ లైన్లను పరిశీలించిన అనంతరం ఈవో వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ సెంటర్ ను సందర్శించారు. అక్కడ రద్దీ నియంత్రణ, ట్రాఫిక్ నిర్వహణ, హెడ్ కౌంట్ తదితర విశ్లేషణ వ్యవస్థలను పరిశీలించారు. ఈ సందర్భంగా అమెరికాలో ఉన్న దాత వి. జయప్రకాశ్ తో వర్చువల్‌గా మాట్లాడారు.అనంతరం పీఏసీ-5ను సందర్శించిన ఈవో, లాకర్లు, కల్యాణకట్ట, అన్నప్రసాదం, స్మార్ట్ షూ కీపింగ్ సెంటర్ వంటి సౌకర్యాలను పరిశీలించి, భక్తుల సౌకర్యార్థం మరింత సమర్థవంతంగా వినియోగించుకునేందుకు సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో టిటిడి అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి, సీవీఎస్‌వో మురళీకృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ప్రజాభూమి

ఎన్టీఆర్, కృష్ణా

ఆదివారం, ఫిబ్రవరి 08, 2026



# మహనీయుల స్ఫూర్తి పథంలో పయనించండి

- ఇష్టపడి చదువుతూ ఉన్నతస్థానాలకు ఎదగండి
- లక్ష్య సాధనలో అడ్డంకులను ధైర్యంగా అధిగమించండి
- ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకొని ఎందరో గొప్పవారయ్యారు
- కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:

అబ్దుల్ కలాం వంటి మహనీయుల స్ఫూర్తి పథంలో నడుచుకుంటూ విద్యార్థులు ఇష్టపడి చదువుతూ ఉన్నత స్థానాలకు ఎదగాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. లక్ష్య సాధనలో ఎదురయ్యే అడ్డంకులను ధైర్యంగా అధిగమిస్తూ ముందుకు సాగాలని ఆయన విద్యార్థులకు సూచించారు.శనివారం కొండపల్లి జిల్లాపరిషత్ బాలికోన్నత పాఠశాల 36వ వార్షికోత్సవ వేడుకలలో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్‌తో కలిసి పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పాఠశాల మైదానంలో విద్యార్థినుల ప్రత్యేక పరేడ్ కార్యక్రమాన్ని తిలకించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మాట్లాడుతూ రక్షణ వ్యవస్థలో భారత్ ప్రపంచంలో సగర్వంగా నిలిచిందంటే అందుకు అబ్దుల్ కలాం వంటి మహనీయుల కృషే కారణమన్నారు. స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకొని.. ఆ లక్ష్యాన్ని సాధించేందుకు ఎన్ని



అడ్డంకులు వచ్చినా వెనక్కు తగ్గకూడదన్నారు. ఉపాధ్యాయులు చెప్పే మంచి మాటలను సరైన విధంగా అర్థం చేసుకుంటూ ముందడుగు వేయాలన్నారు. విద్యార్థి దశలో ఉపాధ్యాయులు ఇచ్చిన ప్రేరణ కారణంగానే ఈ స్థాయిలో నిలిచానన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 100 రోజుల కార్యాచరణ ప్రణాళికను పటిష్టంగా అమలుచేస్తోందని.. దీన్ని సద్వినియోగం చేసుకొని పదో తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.

### ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకొనే ఎందరో గొప్పవారయ్యారు: శాసనసభ్యులు

వసంత వెంకట కృష్ణప్రసాద్

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకొనే ఎందరో గొప్పవారయ్యారని.. విద్యార్థులు పట్టుదల, క్రమశిక్షణతో చదువుకొని జీవితంలో ఉన్నతస్థానాలకు ఎదగాలని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ అన్నారు. మన జిల్లా కలెక్టర్ కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకొని ఈస్థాయికి చేరుకున్నారన్నారు. ఇలాంటివారిని స్ఫూర్తిగా తీసుకొని కష్టపడి చదివి పబ్లిక్ పరీక్షల్లో మంచి మార్కులు తెచ్చుకోవాలని సూచించారు. కొండపల్లి బాలికల జెడ్పీ హైస్కూల్ అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టిసారిస్తున్నట్లు తెలిపారు. మౌలిక వసతుల కల్పనతో పాటు మైదానం అభివృద్ధికీ చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రతిభావంతులైన విద్యార్థులకు ఉపకారవేతనాలు కూడా అందిస్తామని వెల్లడించారు. చిన్నారులు విద్యతో పాటు నైతిక విలువలు పెంపొందించుకోవాల్సిన అవసరముందని.. ఈ దిశగా విద్యాబోధన జరగాల్సిన అవసరముందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి విద్యను అందించడానికి మంత్రివర్యులు నారా లోకేష్ ప్రత్యేక దృష్టిపెట్టారని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పుస్తకాలు, యూనిఫామ్, నాణ్యమైన మధ్యాహ్న భోజనం, మౌలిక వసతులను సద్వినియోగం చేసుకొని బాగా చదువుకోవాలని ఈ సందర్భంగా శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ చిన్నారులకు సూచించారు. కార్యక్రమం సందర్భంగా విద్యార్థినుల మార్చ్‌ఫాస్ట్, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమం సందర్భంగా గౌరవ ప్రజాప్రతినిధులు, కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. విద్యార్థినులకు శాసనసభ్యులు సమకూర్చిన క్రీడాసామగ్రిని పరిశీలించారు. కార్యక్రమంలో డీఈవో ఎల్.చంద్రకళ, కొండపల్లి మున్సిపాలిటీ ఛైర్మన్ సీహెచ్ చిట్టిబాబు, ఎంపీపీ పి.జ్యోత్స్న, హెచ్ఎం హేమలత, స్థానిక పెద్దలు ఎ.రామమోహనరావు (గాంధీ), స్థానిక ప్రజాప్రతినిధులు, ఎస్ఎంసీ ప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.




# సహకార స్ఫూర్తితో కొండపల్లి బొమ్మకు సరికొత్త శోభ

- కళాకారులు ఐక్యంగా అడుగులు వేసి కళను కాపాడుకుందాం
- ఎక్స్‌పీరియన్స్ సెంటర్ కళా తేజస్సుకు సరైన వేదిక
- గ్రామీణ కళాత్మక ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి కృషి
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

కొండపల్లి బొమ్మల కళాకారుల జీవితాలను ఉన్నతంగా తీర్చిదిద్దడంతో పాటు ఈ కళను తరతరాలకు వారసత్వ సంపదగా అందించేందుకు కృషిచేస్తున్నామని.. ఇదేవిధంగా కళాకారులు కూడా సహకార స్ఫూర్తితో ఐక్యంగా అడుగులు వేసి కళను మరింత విశ్వవ్యాప్తం చేయడంలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు.కలెక్టర్ డా. జి.లక్ష్మీశ శనివారం కొండపల్లి ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌లో హస్తకళాకారుల సహకార సంఘాల ప్రతినిధులతో సమావేశమయ్యారు. శతాబ్దాల చారిత్రక ఔన్నత్యమున్న కొండపల్లి బొమ్మకు మరింత ప్రాచుర్యం తెచ్చేందుకు చేయిచేయి కలపాల్సిన అవసరముందని.. కళాకారులు ఐక్యంగా ముందడుగు వేస్తే కళకు మరింత వైభవం వస్తుందని పేర్కొన్నారు. ఇందుకు కళాకారులు ముందుకొచ్చారు. ప్రభుత్వ కృషిని సద్వినియోగం చేసుకుంటూ కళకు కొత్త జీవం తెస్తామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పర్యాటక రంగానికి అత్యంత ప్రాధాన్యమిస్తోందని, ప్రభుత్వ కృషిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కొండపల్లి బొమ్మలు కేవలం కళాకృతులు మాత్రమే కాదని.. మన ఘన సాంస్కృతిక వారసత్వ సంపదకు ప్రతీకలని, సామూహిక శక్తితో ఆర్థిక స్థిరత్వం తద్వారా కళ వైభవ వ్యాప్తి విస్తృతమవుతుందన్నారు. కొత్త డిజైన్లకు సంబంధించి కూడా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. రాష్ట్రంతో పాటు దేశ, విదేశాలలో ప్రత్యేక గుర్తింపు పొందిన కొండపల్లి బొమ్మల ఔన్నత్యాన్ని నేటి తరానికి చాటిచెప్పేలా, భవిష్యత్తు తరాలకు వారసత్వ సంపదగా అందించేందుకు ఏర్పాటు చేసిన ఎక్స్‌పీరియన్ సెంటర్ అభివృద్ధితో పాటు కొండపల్లిని ఒక మోడల్ గ్రామీణ సృజనాత్మక ఆర్థిక కేంద్రంగా మార్చడానికి చొరవచూపుతున్నామన్నారు. కొత్త ఆవిష్కరణలు, మౌలిక సదుపాయాల కల్పన, బ్రాండింగ్, ఎస్‌హెచ్‌జీ వ్యవస్థాపకత వంటి వాటికి ఉపయోగపడుతుందని, గ్రామీణ కళాత్మక ఆర్థిక వ్యవస్థ బలోపేతమవుతుందని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు.సమావేశంలో జిల్లా పర్యాటక అధికారి ఎ.శిల్ప, కొండపల్లి బొమ్మల కళాకారుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఇంద్రకీలాద్రిపై కళా నీరాజనం

### కూచిపూడి నృత్యంతో మురిసిన కనకదుర్గమ్మ క్షేత్రం

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

ఇంద్రకీలాద్రి పై శనివారం సాయంత్రం ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసింది. ఆలయ కళావేదికపై నృత్యాచార్య ఎస్. శివకుమార్ ఆధ్వర్యంలో వారి శిష్య బృందం ప్రదర్శించిన కూచిపూడి నృత్య రూపకాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.కార్యక్రమం సంప్రదాయబద్ధంగా సాగింది. విద్యార్థులు ఈ క్రింది కీర్తనలకు తమ అభినయాన్ని ప్రదర్శించారు.

గణపతి ప్రార్థన: కార్యక్రమం ప్రారంభంలో విఘ్నేశ్వరుని స్తుతిస్తూ విద్యార్థులు చేసిన నృత్యం భక్తులలో భక్తి భావాన్ని నింపింది.

బ్రహ్మాంజలి: కూచిపూడి సంప్రదాయ రీతిలో గురువులకు, సభకు నమస్కరిస్తూ సాగిన ఈ నృత్యం లయబద్ధంగా సాగింది.

దేవీ స్తుతి - "అయిగిరి నందిని": మహిషాసుర మర్దిని స్తోత్రానికి విద్యార్థులు ప్రదర్శించిన రౌద్ర, వీర రసాలు అమ్మవారి శక్తిని కళ్లకు కట్టినట్లు చూపాయి.

అన్నమాచార్య సంకీర్తనలు: "అదివో అల్లదివో శ్రీహరి వాసము" వంటి కీర్తనలకు విద్యార్థులు చూపిన ముద్రలు, హావభావాలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి.

తరంగం: కృష్ణ లీలలను వివరిస్తూ, ఇత్తడి పళ్లెం అంచుపై నిలబడి చేసిన 'తరంగం' నృత్యం ఈ ప్రదర్శనకే ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. నృత్యాచార్య ఎస్. శివకుమార్ శిక్షణలో విద్యార్థులు ప్రదర్శించిన క్రమశిక్షణ, కళా నైపుణ్యం అభినందనీయమని ఆలయ అధికారులు కొనియాడారు.




అనంతరం కళాకారులను దుశ్శాలువాతో సత్కరించి, అమ్మవారి ప్రసాదాలను అందజేశారు.

# తిరుమల లడ్డూపై చంద్రబాబు పచ్చి అబద్ధాలు

- 2018లో బాబు హయాంలోనే సింథటిక్ ఘీ కొనుగోలు
- లడ్డూలో వాసన కోసం కృత్రిమ నెయ్యి వినియోగం
- 87,750 కేజీల సింథటిక్ ఘీ కొనుగోలు
- ఆలయాల విధ్వంసకుడు చంద్రబాబు
- కృష్ణా పుష్కరాల కోసం 40 ఆలయాలు ధ్వంసం
- 2019 తర్వాత వాటిని పునర్ నిర్మించిన వైయస్.జగన్
- హిందూ ధర్మంపై వైయస్.జగన్ చిత్తశుద్ధికి నిదర్శనమిది
- తక్షణమే చంద్రబాబు తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి
- కోట్లాది మంది హిందు భక్తులకు క్షమాపణ చెప్పాలి: మార్గాని భరత్ డిమాండ్



ప్రజాభూమి ప్రతినిధి,హైదరాబాద్: తిరుమల లడ్డూ ప్రసాదం విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ హిందువుల మనోభావాలను దెబ్బతీస్తూ నీచమైన రాజకీయాలకు పాల్పడుతున్నారని వైయస్సార్సీపీ మాజీ ఎంపీ మార్గాని భరత్ ధ్వజమెత్తారు. హైదరాబాద్ లోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ... గడిచిన ఏడాదిన్నర కాలంగా లడ్డూ ప్రసాదంలో జంతు కొవ్వు కలిసిందంటూ చంద్రబాబు ప్రపంచవ్యాప్తంగా ఉన్న భక్తుల మనోభావాలను దెబ్బతీశారని మండిపడ్డారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు దర్యాప్తు చేసిన సీబీఐ ఆధ్వర్యంలోని సిట్, లడ్డూ ప్రసాదం లో ఎలాంటి జంతు కొవ్వు లేదని తన ఛార్జిషీట్‌లో స్పష్టంగా పేర్కొన్నా.. మరలా ఫ్లెక్సీలతో దుష్ప్రచారం చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. వాస్తవానికి 2018లో సింథటిక్ ఘీ కొనుగోలు చేయడం ద్వారా చంద్రబాబు హయాంలోనే కల్తీకి బీజం పడిందని ఆధారాలతో సహా భరత్ వివరించారు. మరలా జూలై 2024 లో ఏ ఆర్ డెయిరీ నుంచి వచ్చిన 4 ట్యాంకుల నెయ్యిని నాణ్యత లేదని రిజెక్ట్ చేసిన తర్వాత కూడా.. కేవలం రెండు రోజుల్లోనే వైష్ణవి డెయిరీ పేరుతో అదే నెయ్యి తిరిగి వస్తే ప్రసాదంలో ఎందుకు వాడారని నిలదీశారు. నెయ్యి కల్తీ అని తెలిసినా ఆ నెయ్యిని వాడిన అధికారులపై, టీటీడీ బోర్డుపై ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. కోర్టు పరిధిలో ఉన్న అంశంపై, సిట్ నివేదిక వెలువడిన తర్వాత కూడా ఇంకా అబద్ధాలు ప్రచారం చేస్తున్న చంద్రబాబు తక్షణమే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవడంతో పాటు, రాజకీయ ప్రయోజనాల కోసం శ్రీవేంకటేశ్వరస్వామి ప్రతిష్టను మంటగలిపినందుకు హిందూ సమాజానికి, కోట్లాది మంది భక్తులకు చంద్రబాబు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సుప్రీం కోర్టు సిట్ ఏర్పాటు చేసి.. నివేదికను కోర్టుకు సమర్పించిన తర్వాత కూడా చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లు లడ్డూ ప్రసాదంపై దుష్ప్రచారం చేస్తున్నారు. తక్షణమే చంద్రబాబు తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. ఎన్ డీ డీ బీ, ఎన్ డీ ఆర్ ఐ రిపోర్టులు కూడా ఎలాంటి జంతుకొవ్వులు లేవని స్పష్టం చేసినా.. ఇంకా ప్రజలను ఏమార్చే కార్యక్రమం చేస్తున్నారు. ఇంకా ప్రజల్లో విద్వేషాన్ని నింపే కార్యక్రమం చేస్తూ... లడ్డూ ప్రసాదం తయారీకి వాడిని నెయ్యిలో బాత్రూమ్ క్లీనింగ్ కోసం వాడే రసాయనాలను కూడా కలిపారని అత్యంత దుర్మార్గంగా మాట్లాడుతున్నారు. మీదీ నోరా చంద్రబాబూ?

### బాబు హాయంలోనే 2018లో సింథటిక్ ఘీ కొనుగోలు..

28-08-2018న టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు లడ్డూ ప్రసాదంలో నెయ్యి వాసన కోసం సింథటిక్ ఘీ సుమారు 87,750 కేజీలు కొనుగోలు చేశారు. కేజీ రూ.385 కి కొనుగోలు చేశారు. అంటే ఫ్లేవర్ కోసం టీడీపీ ప్రభుత్వ హయాంలో కొన్న ఈ సింథటిక్ ఘీ లో చంద్రబాబు నిన్న చెప్పిన ప్రొపిలీన్, బీటా కెరోటిన్, మాడిఫై ఘీ వంటి కృత్రిమ రసాయనాలన్నీ వాడారు. పరాగ్ మిల్క్ ఫుడ్ లిమిటెడ్ సంస్థ కేజీ రూ.385 లకు ఎల్ -1 కింద కాంట్రాక్టు దక్కించుకున్నారు. కేవలం నెయ్యి ఫ్లేవర్ కోసమే దాదాపు 87 వేల కేజీల సింథటిక్ ఘీ కొనుగోలు చేయడం ద్వారా ఎవరని ఏమార్చాలనుకుంటున్నారు చంద్రబాబు గారూ? ఎవరిపై నేరం మోపే కార్యక్రమం చేస్తున్నారు. మీ హయాంలోనే కల్తీ బయటపడింది. కేవలం రాజకీయ లబ్ది కోసమే శ్రీవేంకటేశ్వరస్వామిని పావుగా వాడుకుంటున్నాడు. హిందూ సమాజం, కోట్లాది మంది భక్తులు ఈ విషయాన్ని గమనించాలని విజ్ఞప్తి చేస్తున్నాం. సిట్ నివేదిక వచ్చే లోపు కోర్టు పరిధిలో ఉన్న అంశంపై మాట్లాడవద్దని కోర్టు స్పష్టం చేసినా చంద్రబాబు నాయుడు కనీసం ఇంగితం లేకుండా వ్యవహరిస్తున్నాడు. తిరుమల లడ్డూలో నెయ్యికి బదులు జంతువుల కొవ్వుతో తయారు చేసిన సింథటిక్ వినియోగించారంటూ రాష్ట్ర వ్యాప్తంగా పోస్టర్లతో దుష్ప్రచారం చేస్తున్నాడు. అంటే చంద్రబాబే తన రాజకీయ ప్రయోజనాల కోసం తప్పుడు ప్రచారం చేస్తూ హిందువుల ప్రతిష్టను మంటగలుపుతున్నాడు. 2018లోనే చంద్రబాబు తన హయాంలో రూ.3.74 కోట్లతో ఆర్టిఫిషియల్ ఘీ ఫ్లేవర్ ఎందుకు కొనుగోలు చేశారు? ఇది మీ ప్రభుత్వంలో జరిగిన తప్పిదం కాదా? మీరే సింథటిక్ ఘీ కొనుగోలు చేసి దాన్ని ప్రసాదాల తయారీలో వాడి ఇప్పుడు తిరిగి మాపై నిందలు వేస్తున్నారా?

### వైయస్సార్సీపీ పై తప్పుడు ప్రచారం..

చివరకు జాతీయ మీడియాతో మాట్లాడుతూ... వైయస్సార్సీపీ నేతలు నెయ్యి కల్తీ జరిగిందని అంగీకరించారని పచ్చి అబద్ధాలు చెబుతున్నారు. మా పార్టీ నేతలు సీబీఐ నివేదికలో పొందుపరిచిన అంశాలనే ప్రస్తావించారు.ప్రసాదంలో జంతుకొవ్వులు లేవు... వెజిటబుల్ ఆయిల్ కలిసిందన్న నివేదికలో అంశాలనే చెప్పారు. వాస్తవానికి టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత మాత్రమే కల్తీ జరిగింది. నాలుగు ట్యాంకుల నెయ్యి నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా లేదని చెప్పి వెనక్కి పంపిస్తే.. తిరిగి అదే నెయ్యిని వేరే ఇన్‌వాయిస్ లతో మరలా తీసుకొస్తే ఆ నెయ్యితో మీ హయాంలోనే లడ్డూలు తయారు చేశారు. ఎవరిది తప్పిదం? మా హయంలో ఎలాంటి తప్పిదాలకు పాల్పడలేదు కాబట్టే... చంద్రబాబు ఆరోపణలు చేయగానే సీబీఐతో విచారణ చేయించాలని టీటీడీ మాజీ ఛైర్మన్ వై వీ సుబ్బారెడ్డి సుప్రీం కోర్టును ఆశ్రయించారు. అది మా నిబద్ధత. సుప్రీం కోర్టు ఏర్పాటు చేసిన సిట్ లో సీబీఐతో పాటు ఏపీ అధికారులు కూడా ఉన్నారు. సీబీఐ సిట్ తన నివేదికలో జంతుకొవ్వులు లేవని చెప్పింది. సిట్ కలెక్ట్ చేసిన శాంపిల్స్ టీడీపీ ప్రభుత్వ హయాంలోనే సేకరించారు. కూటమి ప్రభుత్వం నియమించిన ఈవో, టీటీడీ బోర్డు సభ్యులు అధికారంలో ఉండగానే.. తప్పు జరిగితే ఎందుకు చర్యలు తీసుకోలేదు. ఒకే మెసేజ్ ని వివిధ రకాల పేర్లతో ఉద్దేశపూర్వకంగా దుష్ప్రచారం చేస్తున్నారు.

### వైయస్సార్సీపీ పాలనలో స్వామి వారికి విశేష సేవలు...

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి శ్రీ వేంకటేశ్వరస్వామిపై అపారమైన భక్తిశ్రద్ధలున్నాయి. అందుకే వైయస్.జగన్ హయాంలో శ్రీవాణి ట్రస్టు ఏర్పాటు చేసి... దాని ద్వారా ప్రపంచ వ్యాప్తంగా 2500 పైగా ఆలయాలు నిర్మించారు. అది హిందూ ధర్మం పై మా పార్టీకి ఉన్న నమ్మకం. నాలుగు దఫాలుగా సీఎంగా ఉన్న చంద్రబాబు తన హాయంలో టీటీడీ నుంచి ఎన్ని దేవాలయాలు నిర్మించారో చెప్పగలరా? మా కులదైవం అని చెప్పుకునే చంద్రబాబు మీరు మా హాయంలో నిర్మించిన దేవాలయాల్లో 10 శాతం కూడా నిర్మించలేదు. పైగా కృష్ణా పుష్కరాల్లో 40కు పైగా హిందూ దేవాలయాలను కూలగొట్టిన ఘనత చంద్రబాబుకే దక్కుతుంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత వైయస్.జగన్ హయాంలో వాటిని పునర్ నిర్మించారు. ఎవరికి నమ్మకం ఉంది? తెలుగుదేశం పార్టీ హయాంలోనే కల్తీ జరిగింది. గతంలో టీటీడీ ఛైర్మన్ గా వై వీ సుబ్బారెడ్డి ఉన్నప్పుడు కల్తీ పై ఆరోపణలు వస్తే దాన్ని మైసూరు ఎఫ్ టీ ఆర్ ఐ ల్యాబ్ కు పంపించారు. ఇది మా పార్టీకున్న నిబద్ధత. కానీ టీడీపీ తమ హయాంలోనే తప్పు జరిగినా దాన్ని మా పై రుద్దడంతో పాటు తిరుమలను రాజకీయ క్షేత్రంగా మార్చడం అత్యంత దుర్మార్గం. 2018లో మీ హాయంలో సింథటిక్ ఘీ ఎందుకు కొనాల్సి వచ్చిందో చంద్రబాబు సమాధానం చెప్పాలి. స్వామి వారి ప్రసాదంలో జంతువుల కొవ్వు కలవలేదని సిట్ నివేదికలో స్పష్టమైన నేపథ్యంలో.. ఇప్పటికైనా చంద్రబాబు తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవడంతో పాటు, క్షమాపణ చెప్పాలని మార్గాని భరత్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేశారు.

# జగన్‌గారి పర్యటనకు ఆంక్షల విధింపు అభ్యంతరకరం



జడ్ ప్లస్ భద్రత ఉన్న నేతను ఎక్కడో తిప్పడం దారుణం: మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్

ప్రజాభూమి ప్రతినిధి, తాడేపల్లి:

మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి భద్రత విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని పార్టీ అధికార ప్రతినిధి, మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ ధ్వజమెత్తారు. జడ్‌ప్లస్ కేటగిరీ భద్రత కలిగిన జగన్‌గారిని ఇరుకు రోడ్లలో, పల్లెటూళ్ల మీదుగా తీసుకురావడం దారుణమని పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన మాజీ ఎంపీ ఆక్షేపించారు.ప్రెస్‌మీట్‌లో మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ ఏం మాట్లాడారంటే"ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నంలో జగన్ పర్యటనకు సంబంధించి, రెండు రోజుల ముందుగానే రూట్ మ్యాప్ తో సహా సమాచారం ఇవ్వడం జరిగింది. దానిపై చాలా నింపాదిగా ముందు రోజు రాత్రి స్పందించిన పోలీసులు, విజయవాడ నగరంలో ట్రాఫిక్ సమస్యను సాకుగా చూపి, రూట్ మార్చుకోవాలంటూ నోటీస్ ఇచ్చారు. దానికి అంగీకరించిన జగన్ ముందు అనుకున్నట్లు వారధి, కనకదుర్గమ్మ ఫ్లైవర్ మీదుగా కాకుండా, మంగళగిరి బైపాస్, ఖాజా వెస్ట్ బైపాస్, నల్లగుంట, గుంటుపల్లి మీదుగా దాదాపు 50 కి.మీ ప్రయాణించి ఇబ్రహీంపట్నం చేరుకు న్నారు. ఆ ప్రయాణంలోనూ తాడేపల్లి మొదలు, ప్రతి చోటా అడ్డంకులు సృష్టించారు. కార్య కర్తలు, అభిమానులు ఆయన వెంట రాకుండా, కుట్ర చేశారు. అయినా వేలాదిగా తరలి రావ డంతో.. దాదాపు 50 కి.మీ దూరానికి 5 గం.కు పైగా పట్టింది.జడ్ ప్లస్ కేటగిరీ భద్రత ఉన్న జగన్‌గారు ఇబ్రహీంపట్నం నుంచి తిరిగి వచ్చేటప్పుడు కూడా పోలీసులు ఇష్టానుసారం వ్యవహరించారు. చివరకు ఎక్కడి నుంచి తీసుకువెళ్తున్నారో కూడా చెప్పలేదు. రాత్రి వేళ ఇబ్రహీంపట్నం నుంచి నేరుగా వచ్చే అవకాశం ఉన్నా, చెప్పా పెట్టకుండా రూట్ మార్చేశారు. కనీసం జగన్‌గారి వ్యక్తిగత సిబ్బందికి కూడా రూట్ గురించి సమాచారం ఇవ్వలేదు. రాజధాని ప్రాంతంలోని ఊళ్లలో నుంచి ఇరుకు రోడ్ల మీదుగా తీసుకొచ్చారు. భద్రతకు ఏ మాత్రం అనువుగా లేని ప్రాంతాల మీదుగా, రాత్రి వేళల్లో ఒక మాజీ సీఎం, అత్యంత ప్రజాదరణ ఉన్న పార్టీ నేత.. అది కూడా జడ్ ప్లస్ కేటగిరీ ఉన్న నేతను అలా తీసుకురావడం నిబంధనలకు పూర్తిగా విరుద్ధం. అలా ఏకపక్షంగా జగన్‌గారి కాన్వాయ్‌ని మళ్లించడం ప్రభుత్వ కుట్రగా భావిస్తున్నామని, ఇకనైనా ప్రభుత్వం తన వైఖరి మార్చుకోవాలని మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ స్పష్టం చేశారు.

# ఆకస్మికంగా మృతి చెందిన వైసిపి కార్యకర్త రాంబాబు అంతిమయాత్రలో పాల్గొన్న తన్నీరు నాగేశ్వరరావు

### రాంబాబు భౌతికాయాన్ని సందర్శించి నివాళులర్పించిన కృష్ణా జిల్లా పార్టీ అధ్యక్షులు పేర్ని నాని



జగ్గయ్యపేట, ప్రజాభూమి ప్రతినిధి

ఇబ్రహీంపట్నంలో జగన్మోహన్ రెడ్డి పర్యటన సందర్భంగా చూసేందుకు వెళ్లి గుండెపోటుతో మృతి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత దొంగల రాంబాబు అంతిమయాత్రలో జగ్గయ్యపేట నియోజకవర్గ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు పాల్గొని స్వయంగా పాడే మోసారు. కృష్ణాజిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీమంత్రి పేర్ని నాని, నందిగామ మాజీ శాసనసభ్యులు మొండితోక జగన్మోహన్ రావులు రాంబాబు భౌతికాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. శుక్రవారం ఇబ్రహీంపట్నంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి పర్యటన సందర్భంగా జగ్గయ్యపేట మండలం చిల్లకల్లు నుంచి జగన్మోహన్ రెడ్డిని చూసేందుకు వెళ్లిన దొంగల రాంబాబు గుండెపోటుతో మృతి చెందిన విషయం విధితమే. శనివారం రాంబాబు అంత్యక్రియల సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొని రాంబాబు భౌతికకాయం వద్ద ఘన నివాళులర్పించారు. రాంబాబు అంతిమయాత్ర సందర్భంగా నియోజకవర్గ అధ్యక్షులు తన్నీరు నాగేశ్వరరావు స్వయంగా పాడే మోస్తూ అంతిమయాత్రలో పాల్గొన్నారు. రాంబాబు ఆకస్మిక మృతి తీవ్రంగా కలిసివేసిందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చురుకైన కార్యకర్తను కోల్పోయిందని, రాంబాబు మృతి పార్టీకి తీరని లోటని నివాళులర్పించారు. వారి కుటుంబానికి పార్టీ పరంగా వ్యక్తిగతంగా తానుఅండగా ఉంటామని ఈ సందర్భంగా తన్నీరు నాగేశ్వరరావు అన్నారు. రాంబాబు భౌతికాయాన్ని సందర్శించి నివాళులర్పించిన కృష్ణా జిల్లా అధ్యక్షులు పేర్ని నాని శుక్రవారం ఆకస్మికంగా మృతి చెందిన దొంగల రాంబాబు భౌతికాయాన్ని కృష్ణాజిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ మంత్రి పేర్ని నాని, నందిగామ మాజీ శాసనసభ్యులు మొండితోక జగన్మోహన్రావులు సందర్శించి నివాళులర్పించారు.ఈ సందర్భంగా పేర్ని నాని మాట్లాడుతూ రాంబాబు ఆకస్మికమృతి పార్టీకి తీరని లోటని అన్నారు. రాంబాబు పార్టీలో చురుకైన కార్యకర్త అని అలాంటి వ్యక్తి గుండెపోటుతో మృతి చెందటం బాధాకరమని అన్నారు. రాంబాబు మరణాన్ని కూడా రాజకీయ లబ్ధి కోసం వాడుకునేందుకు చూస్తున్నారని పోలీసులు రాంబాబు కుటుంబ సభ్యులను వేధించటం దుర్మా ర్గ మని పేర్ని నాని అన్నారు. రాంబాబు గుండెపోటుతో మరణించారని కుటుంబ సభ్యుల విన్నవించుకున్న పోలీసులు అనుమానాస్పద మృతి అని చెప్పి హైడ్రామా చేసి అర్ధరాత్రి పోస్టుమార్టం చేయించారని ఆరోపించారు. ఇది రాజకీయ కక్ష సాధింపు కాదా అని ప్రశ్నించారు. రాంబాబు కుటుంబ సభ్యులను వేధించిన జిల్లా పోలీసు వ్యవస్థ ఏం సాధించారని ప్రశ్నించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి రాంబాబు కుటుంబ సభ్యులను ఫోను ద్వారా పరామర్శించారని రాంబాబు కుటుంబ సభ్యులకు పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. రాంబాబు యాత్రలో పెద్ద సంఖ్యలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.





ప్రజాభూమి



## ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్, ఎమ్మెల్యే బడేటి చంటి



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు

స్థానిక అశోక్ నగర్,కె పి డి టి ప్రాంగణం నందు శివగోపాల్ లూనాని ఆడిటోరియంలో ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్, ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఏలూరు నియోజకవర్గ శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) గారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాలల కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు , క్లస్టర్ ఇంచార్జ్ నాయుడు సోము,నగర ప్రధాన కార్యదర్శి రెడ్డి నాగరాజు, శనివారం పేట సొసైటీ బ్యాంకు చైర్మన్ కోనేరు వంశీ,తెలుగుదేశం పార్టీ నాయకులు పూజారి నిరంజన్, జూట్ మిల్ శ్రీను, మారం హనుమంతరావు,ఆర్ ఎన్ ఆర్ నాగేశ్వరరావు మరియు వివిధ హోదాలలో ఉన్న కూటమి పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు పాఠశాల విద్య నుండే ఉన్నతంగా చదివి మంచి భవిష్యత్తును ఏర్పరచుకోవాలి



ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం.

విద్యార్థులు భవిష్యత్ మార్గ నిర్దేశకులు అని, పాఠశాల విద్య నుండే ఉన్నతంగా చదివి మంచి భవిష్యత్తును ఏర్పరచుకోవాలని, చింతూరు ఐటిడిఏ ఏపీఓ అన్నారు. శనివారం విఆర్ పురం మండల పరిధిలో ఉన్న గిరిజన ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలను అకస్మాత్తుగా తనిఖీ చేసిన చింతూరు ఐటిడిఏ ఏపీవో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు దగ్గర పడుతున్న సమయంలో ఎలా చదువుతున్నారు అని విద్యార్థులతో మాట్లాడి వాళ్లకి ఆత్మస్థైర్యాన్ని నింపి, పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు అనేది మీ జీవితంలో చాలా ముఖ్యమని విద్యార్థులకు తెలియ జేశారు. మీ జీవితాలను మార్చే ఏకైక ఆయుధం చదువు ఒకటేనని అలాంటి చదువును మీరు నిర్లక్ష్యం చేస్తే మీకు అభివృద్ధి ఉండదనీ, చదువుతోనే మిమ్మల్ని ఈ సమాజాన్ని మార్చవచ్చని, చదువు యొక్క గొప్పతనాన్ని విద్యార్థులకు తెలియపరిచారు. అలాగే మెనూ ప్రకారంగా భోజనం ఇస్తున్నారా లేదా, విద్యార్థుల యొక్కఆరోగ్య పరిస్థితుల గురించి ఇన్చార్జిగా ఉన్న ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ఎం వెంకటరెడ్డిని అడిగి తెలుసుకున్నారు.

## రాబోవు పంచాయతీ ఎన్నికలపై తెల్లవారిగూడెంలో వైసీపీ ముఖ్య కార్యకర్తల సమావేశం



ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం

మండలంలోని కుందులూరు పంచాయతీ తెల్లంవారి గూడెం గ్రామంలో సర్పంచ్ బంధం జయ ఆధ్వర్యంలో రాబోవు పంచాయతీ ఎన్నికల పై శుక్రవారం వైసీపీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈసమావేశంలో రాబోయే పంచాయతీ ఎన్నికలు ఎలా ఏదోర్కోవాలి అని, పంచాయతీ కీ చెందిన ముఖ్య కార్యకర్తలుతో చర్చించారు. ఈకార్యక్రమంలో వైస్సార్సీపీ కార్యకర్తలు తెల్లం వారి గూడెం నుంచి బంధం రాజు, తెల్లం తమ్మయ్య, కుంజా దుల్లయ్య, కారం వీరయ్య, తెల్లం సీతారామయ్య, తెల్లం వేంకటరామయ్య, కారం గూడెం నుంచి కారం బాబు, మడకం శంకర్, గుళ్లేటివాడ నుంచి సున్నం సింగయ్య, వంజం రాము, కన్నయ్య, చిన్న మూతయ్య, టేకులూరు నుంచి సాధల నాగార్జున రెడ్డి, కదల గణేష్ రెడ్డి, కదల ప్రసాద్ రెడ్డి, కొండ్ల బుచ్చిరెడ్డి, కొక్కెర గూడెం నుంచి మడివి లక్ష్మయ్య, కొక్కెర నారాయణ, మడకం సింగయ్య, కొక్కెర వెంకటేష్, దుల్లయ్య, కుందులూరు నుంచి సాధల నరేంద్ర రెడ్డి, కారం నరేష్, గొంది మల్లయ్య, గొంది సురేష్, పులి దేశయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీలేఖకు పీహెచ్‌డీ ప్రధానం




ప్రజా భూమి ప్రతినిధి - ఆగిరిపల్లి

ఏలూరు జిల్లా ఆగిరిపల్లి గ్రామ సమీపంలోని ఎన్ఆర్ఐ ఇంజనీరింగ్ కళాశాల సంఖ్యాక శాస్త్ర విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న నల్లమోతు శ్రీలేఖ కు చెన్నై అన్నామలై యూనివర్సిటీ పీహెచ్‌డీ డిగ్రీ ప్రదానం చేసింది. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ ఆర్. వెంకట్రావు, సీఈవో ఏం. తేజ్ సాయి, ప్రిన్సిపాల్ సి. నాగ భాస్కర్, అకాడమిక్ డైరెక్టర్ జి. సాంబశివరావు, మాథమెటిక్స్ విభాగాధిపతి బాబు ప్రసాద్, జి. అమర్ తదితర అధ్యాపకులు ఆమెను అభినందించారు.అన్నామలై యూనివర్సిటీ సంఖ్యాక శాస్త్ర విభాగాధిపతి ఆచార్యులు డాక్టర్ పి.ఆర్. ముగమ్ పర్యవేక్షణలో "బంగారం ధరల అంచనాకు కాల శ్రేణి నమూనాలు" అంశంపై శ్రీలేఖ పరిశోధన నిర్వహించారు. పరిశోధన కాలంలో రెండు స్కోపస్, ఒక వెబ్ ఆఫ్ సైన్స్ జర్నల్స్‌లో వ్యాసాలు ప్రచురించారు.

### యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే (కుటుంబ సమగ్ర సర్వే)

## స్వర్ణ గ్రామ స్వర్ణ వార్డు ఉద్యోగులకు తలనొప్పి

- సర్వర్లు మొరాయించినా... మెమోల బెదిరింపులు
- సొంత ఖర్చులతో మొబైల్ రీఛార్జీలు
- మానసిక ఒత్తిడిలో స్వర్ణ గ్రామ - స్వర్ణ వార్డు ఉద్యోగులు

ప్రజాభూమి ప్రతినిధి ఏలూరు జిల్లా

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే (కుటుంబ సమగ్ర విచారణ) సచివాలయ ఉద్యోగులకు తీవ్ర తలనొప్పిగా మారిందని సమాచారం. ఈ సర్వేను నిర్దిష్ట గడువులో పూర్తిచేయాలంటూ జిల్లా ఉన్నతాధికారులు ఉద్యోగులకు కఠిన ఆదేశాలు జారీ చేయడంతో పరిస్థితి మరింత సంక్లిష్టంగా మారింది.సర్వే చేయాలని ఆదేశాలు ఇవ్వడం వరకూ బాగానే ఉన్నప్పటికీ, సర్వే సర్వర్లు తరచూ మొరాయించడంతో పని ముందుకు సాగకపోతున్నా, దానికి బాధ్యత ఉద్యోగులదేనన్నట్లుగా వ్యవహరించడం అన్యాయమని స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సాంకేతిక లోపాల కారణంగా సర్వే నిలిచిపోయిన సందర్భాల్లో కూడా మెమోలు జారీ చేస్తామని బెదిరింపులకు దిగడం వల్ల ఉద్యోగులు మానసిక ఒత్తిడికి లోనవుతున్నారని తెలుస్తోంది. మరో వైపు, సర్వే నిర్వహణకు అవసరమైన ఇంటర్నెట్ సదుపాయాల కోసం తమ సొంత జేబుల నుంచే మొబైల్ ఫోన్లకు రీఛార్జీలు చేయించుకుని పని చేయాల్సిన పరిస్థితి నెలకొని ఉందని ఉద్యోగులు వాపోతున్నారు. చాలీచాలని జీతాలు, ఉద్యోగ భద్రత లేని పరిస్థితుల్లో అదనపు భారం మోపుతున్నారని వారు ఆరోపిస్తున్నారు. ఈ సమస్యలపై ఉన్నతాధికారులను ప్రశ్నించే నాధుడే లేకపోవడం తమను మరింత అయోమయ స్థితికి నెట్టేస్తోందని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సాంకేతిక సమస్యలను పరిష్కరించి, ఉద్యోగులపై ఒత్తిడి తగ్గించాలని వారు కోరుతున్నారు.

## వ్యాపార సంస్థల రక్షణకు కొరకు సి.సి కెమెరాలు అత్యవసరం

### పెదపాడు ఎస్సైఆర్.శ్రీను



ప్రజా భూమి ప్రతినిధి-పెదపాడు

నేర నియంత్రణ, వ్యాపార సంస్థల భద్రతే లక్ష్యంగా ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, ఆదేశాల మేరకు జిల్లావ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా నూజివీడు డీఎస్పీ కె.వి.వి. ఎన్.వి. ప్రసాద్, సూచనలతో పెదవేగి ఇన్స్పెక్టర్ సిహెచ్. రాజశేఖర్ ఆధ్వర్యము లో పెదపాడు ఎస్సై ఆర్. శ్రీను పెదపాడు స్థానిక వర్తక సంఘం యజమానులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఎస్సై ఆర్.శ్రీను మాట్లాడుతూ నేర నివారణలో సి.సి పాత్ర దుకాణాలు, వ్యాపార సము దాయాల వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల దొంగతనాలు, అసాంఘిక కార్యకలాపాలను అరికట్టవచ్చని తెలిపారు.ఇవి కేవలం నిఘా కోసమే కాకుండా, ఏదైనా నేరం జరిగినప్పుడు నిందితులను పట్టుకోవడంలో పోలీసులకు 'మూడవ కన్ను'లా పనిచేస్తాయని వివరించారు.వర్తకులు తమ షాపు ల లోపల మరియు వెలుపల రహదారి కనిపించేలా నాణ్యమైన కెమెరా లను అమర్చు కోవాలని, వాటి రికార్డింగ్ నిరంతరం ఉండేలా చూసుకోవాలని సూచించారు.వ్యాపారస్తులు భయాందోళనలు చెందకుండా తమ వ్యాపారాలను నిర్వహించుకోవడానికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకుని పోలీసులకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, పెదపాడు గ్రామ వర్తక సంఘం అధ్యక్షులు, సభ్యులు, స్థానిక వ్యాపారస్తులు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మహాశివరాత్రి ఏర్పాట్లను పరిశీలించిన చింతూరు తహసీల్దార్, ఎస్ ఐ



ప్రజా భూమి ప్రతినిధి-చింతూరు.

గాదే రామలింగేశ్వర స్వామి ఆలయంలో జరగబోయే మహా శివరాత్రి సందర్భంగా ఆలయాన్ని శుక్రవారం చింతూరు తాసిల్దార్ ఎస్సై. సందర్శించారు.చింతూరు మండలం చట్టిలో గాదె రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం జరగబోయే మహా శివరాత్రి పండుగను అత్యంత వైభవంగా నిర్వహించాలని ఆలయ కమిటీకి చింతూరు అధికారులు తెలియజేశారు. గాదె రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని చింతూరు తాసిల్దార్ చింతూరు ఎస్సై సందర్శించి శివ రాత్రి మహోత్సవంలో ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని,వాలంటీర్ లను, కమిటీలను ఏర్పాటు చేసి, కమిటీ ద్వారా శివరాత్రి మహోత్సవానికి కావలసిన ఏర్పాట్లను చేయాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమానికి మన ప్రాంత ప్రజలే కాకుండా చత్తీస్గడ్ ఒడిస్సా ప్రాంతాల నుంచి కూడా వచ్చి స్వామివారిని దర్శించుకుంటారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ. విగ్నేష్ వీఆర్వోలు రామ్ చందర్ సింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ ఎంపీ నిధులతో గవర్నమెంట్ హాస్పిటల్ కు అంబులెన్స్ అందజేత

### ముఖ్య అతిథిగా హాజరై అంబులెన్స్‌ను అందజేసిన ఏలూరు జిల్లా ఇంచార్జీ మంత్రి, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్..

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు

రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి మరియు ఏలూరు జిల్లా ఇన్చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ శనివారం నాడు ఏలూరు జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి కీ చేరుకొని, ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ యాదవ్ ఎంపీ నిధులు, కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధులతో ఏలూరు జిల్లా ఆసుపత్రికి కేటాయించిన అంబులెన్స్‌ను ఆయన ప్రారంభించి, ఆసుపత్రి అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉంగుటూరు ఎమ్మెల్యే పట్సమట్ల ధర్మరాజు,జిల్లా టిడిపి అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి), దెందులూరు ఎమ్మెల్య చింతమనేని ప్రభాకర్, ఏలూరు జిల్లా కలెక్టర్ కె. వెట్రి సెల్వి, జెసీ అభిషేక్ గౌడ్, ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు కొటికలపూడి గోవిందరావు (చినబాబు), ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు, జిల్లా జెడ్పీ చైర్ పర్సన్ ఘంట పద్మశ్రీ ప్రసాద్, డిసిఎంఎస్ చైర్మన్ చాగంటి మురళి కృష్ణ , రాష్ట్ర వడ్డీల సంక్షేమ అభివృద్ధి చైర్ పర్సన్ ఘంటసాల వెంకటలక్ష్మి, ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ జుత్తుగ నాగరాజు పలువురు ఉన్నతాధికారులు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.




## పది పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

### తాహసిల్దార్ కృష్ణ జ్యోతి



ప్రజాభూమి ప్రతినిధి-పెదపాడు

జరగనున్న టెన్త్ క్లాస్ పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు ఇష్టపడి చదివి మంచి మార్కులు పొంది ఉత్తమ ఫలితాలు సాధించాలని పెదపాడు తహసిల్దార్ ఏ. కృష్ణ జ్యోతి అన్నారు. పెదపాడు పి ఎం శ్రీ జడ్పీ హైస్కూల్లో శనివారం టెన్త్ క్లాస్ విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశాన్ని నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తహసిల్దార్ కృష్ణ జ్యోతి మాట్లాడుతూ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థుల సమిష్టి కృషితో సత్ఫలితాలు సాధించవచ్చునని అన్నారు.విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించాలంటే తల్లిదండ్రుల సహకారం ఎంతైనా అవసరమని అన్నారు. విద్యార్థులు ఆత్మస్థైర్యం, క్రమశిక్షణ కలిగి ఉండి కాలాన్ని సద్వినియోగం చేసుకుంటే ఉజ్వలమైన భవిష్యత్తు ఉంటుందని అన్నారు.గ్రామ పెద్ద బొప్పిడి .కాశి బాబు మాట్లాడుతూ పిల్లల చదువు పట్ల తల్లిదండ్రులు శ్రద్ధ చూపించాలని అన్నారు. పదో తరగతి పాస్ అయిన విద్యార్థులకు ప్రభుత్వం ఎన్నో రకాలైన ఉపాధి అవకాశాలను కల్పిస్తోందని అన్నారు.హెచ్ఎం పి.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పిల్లలను తల్లిదండ్రులు క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించాలని కోరారు. పాఠశాల అనంతరం కూడా పిల్లలు ఇంటి దగ్గర చదువుకునే విధంగా సౌకర్యాలు కల్పించాలని అన్నారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ఎస్ శ్రీనివాసరావు, ఫస్ట్ అసిస్టెంట్ జి విజయ, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

## త్రాగునీటి సమస్యను పరిష్కరించిన వడ్డిగూడెం సర్పంచ్



ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం

వడ్డిగూడెం పంచాయితీ పరిధిలోని విఆర్ పురం గ్రామం లోని దుర్గమ్మ వీధిలో గత కొద్ది రోజులుగా త్రాగునీటి సమస్య నెలకొని ఉండగా, ఈ సమస్య గురించి ప్రజలు సర్పంచ్ దుష్టికి తీసుకురావడం జరిగింది. వెంటనే స్పందించిన సర్పంచ్ 3 హెచ్ పి కొత్త మోటార్ ను తెప్పించి దానిని బిగించి నీటి ఎద్దడి సమస్యను పరిష్కరించారు. అసలే ఎండలు మండుతున్నాయి దీనిలో నీటి ఎద్దడి సమస్య విషయం తెలిసిన వెంటనే పరిష్కరించిన సర్పంచ్ సోడే నరసమ్మకి పంచాయతీ కార్యదర్శికి ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేశారు.

## ట్రాక్టర్ బోల్తా... రైతు మృతి

ప్రజా భూమి ప్రతినిధి - ఆగిరిపల్లి

ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండల పరిధిలోని మల్లిబోయినపల్లి బస్టాండ్ సమీపంలో శనివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆగిరిపల్లికి చెందిన రైతు బెజవాడ రామారావు (65) మృతి చెందినట్లు ఎస్ఐ శుభ శేఖర్ తెలిపారు.

వెనుక నుంచి అతివేగంగా వచ్చిన బొలెరో వాహనం ట్రాక్టర్‌ను ఢీకొట్టడంతో ట్రాక్టర్ బోల్తా పడగా, ట్రాక్టర్‌పై ఉన్న రామారావు కింద పడిపోయి తీవ్ర గాయాల పాలై అక్కడికక్కడే మృతి చెందారని చెప్పారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు బొలెరో డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.



## అక్రమ చికెన్ వ్యర్థాలు తరలిస్తున్న రెండు వాహనాలు స్వాధీనం

- 11 మందిపై కేసు నమోదు.
- చికెన్ వ్యర్థాలు ధ్వంసం.

ప్రజా భూమి ప్రతినిధి-పెదపాడు

అటు పర్యావరణానికి ప్రజారోగ్యాని కి విఘాతం కలిగిస్తూ, నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా చికెన్ వ్యర్థాలను తరలిస్తున్న ముఠాలపై పెదపాడు పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. గత రెండు రోజులుగా నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో భాగంగా రెండు వాహనాలను పట్టుకొని, ఈ అక్రమ రవాణాకు పాల్పడుతున్న 11 మందిని అదుపులోకి తీసుకున్నారు.ఏలూరు జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్, నూజివీడు డిఎస్పీ కె వి వి ఎన్ వి ప్రసాద్ ఆదేశాల మేరకు పెదవేగి ఇన్స్పెక్టర్ సిహెచ్ రాజశేఖర్, యొక్క ఆధ్వర్యంలో పెదపాడు



పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు.ప్రతిరోజు జరుగుతున్న వాహ తనిఖీల్లో భాగంగా చికెన్ వ్యర్థాలతో నిండిన రెండు వాహనాలు పట్టు బడ్డాయి. నిందితులపై సంబంధిత సెక్షన్ల కింద చట్టపరమైన కేసులు నమోదు చేయడం జరిగినట్లు పెదపాడు ఎస్సై ఆర్.శ్రీను తెలిపారు.ఈ సందర్భంగా ఎస్సై ఆర్. శ్రీను మాట్లాడుతూ.. చికెన్ వ్యర్థాలను బహిరంగంగా, అక్రమ మార్గాల్లో తరలించడం వల్ల పరిసర ప్రాంతాల్లో తీవ్రమైన దుర్వాసన రావడమే కాకుండా, ప్రమాదకరమైన బ్యాక్టీరియా వ్యాప్తి చెంది ప్రజారోగ్యం దెబ్బతినే అవకాశం ఉందని హెచ్చరించారు. అంతేకాకుండా, ఇది పర్యావరణ కాలుష్యానికి ప్రధాన కారణమవుతుందని పేర్కొన్నారు.అప్రమత్తంగా ఉండండి: మీ పరిసరాల్లో ఎవరైనా ఇలాంటి అక్రమ వ్యర్థాల రవాణా లేదా నిల్వకు పాల్పడుతున్నట్లు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలియజేశారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతూ, పర్యావరణాన్ని కలుషితం చేసే వారిపై ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని, కఠినమైన శిక్షలు తప్పవని హెచ్చరించారు.సహాయం కోసం సంప్రదించండి:ఏదైనా సమాచారం ఉన్నట్లయితే వెంటనే మీ సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 112 కు ఫిర్యాదు చేయవలసిందిగా తెలియపరిచారు.

ప్రజాభూమి

కాకినాడ, తూర్పుగోదావరి

ఆదివారం 8, ఫిబ్రవరి 2026



### ప్లాస్మా టెక్నాలజీ ప్లాంట్

# నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్ అర్. మహేష్ కుమార్



ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

నల్ల వంతెన దిగువున డంపింగ్ యార్డ్ నందు చెత్తా చెదారాల ప్రాసెసింగ్ కొరకు చేపట్టిన ప్లాస్మా టెక్నాలజీ ప్లాంట్ నిర్మాణం సంతృప్తి కరమైన వేగంతో ముందుకు సాగుతుందని జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ వెల్లడించారు. శనివారం స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ కార్యక్రమాలలో భాగంగా స్థానిక డంప్ యార్డ్ నందు నిర్మిస్తున్న ప్లాస్మా టెక్నాలజీ ప్లాంట్ నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ప్రాజెక్ట్ పూర్తయిన తరువాత చెత్త నిర్వహణలో ఆధునిక, పర్యావరణహిత పరిష్కారం అందుబాటులోకి వస్తుందన్నారు. తదుపరి పట్టణ శుభ్రత, కాలుష్య నియంత్రణ అవకాశాలు మెరుగుపడతాయన్నారు. ప్లాస్మా టెక్నాలజీ ఆధారిత సాలిడ్ వేస్ట్ డిస్పోజల్ ప్లాంట్ రూ 5 కోట్ల అంచనా వ్యయంతో నిర్మితమవు తుందని రోజు వారిగా పది టన్నుల చెత్తను డిస్పోజల్ చేస్తుందని తెలిపారు. స్థానిక పట్టణ పరిసర ప్రాంతాలలోని గ్రామ పంచాయతీల చెత్తాచెదారాలను స్థానికంగా సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంటుకు తరలించేందుకు వీలుగా కార్యాచరణ చేపట్టినట్లు తెలిపారు. ప్లాస్మా టెక్నాలజీ ఆధారిత చెత్త డిస్పోజల్ ప్లాంట్ నిర్మాణం ద్వారా పట్టణ సాలిడ్ వేస్ట్‌ను పర్యావరణహితంగా శుద్ధి చేసి, హానికర వ్యర్థాలను తగ్గించడంలో కీలకంగా మారనుంద న్నారు. ప్లాస్మా టెక్నాలజీ ప్రక్రియ ద్వారా చెత్తను అధిక ఉష్ణో గ్రతల ప్లాస్మా ఆర్క్ ద్వారా విచ్ఛిన్నం చేయడం జరుగుతుందన్నారు. ఈ విధానం ద్వారా వచ్చిన చెత్తను వచ్చినట్లుగా సాలిడ్ వేస్ట్‌గా మార్చడంతో డంపింగ్ యార్డ్ స్థల అవసరాలు గణనీయంగా తగ్గుతాయన్నారు. ప్లాస్మా టెక్నాలజీ సాలిడ్ వేస్ట్ ప్లాంట్ సాలిడ్ వ్యర్థాలను అధిక ఉష్ణోగ్రత వద్ద విచ్ఛిన్నం చేసే అధునాతన వ్యవస్థ అన్నారు. మున్సిపల్ సాలిడ్ వేస్ట్, పరిశ్రమ వ్యర్థాలను ప్రాసెస్ చేయనున్నదన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ కొత్త మాధవి మున్సిపల్ కమిషనర్ వి. నిర్మల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వల్లూరి వెంకటరత్నం కుటుంబాన్ని పరామర్శించిన మురళిరాజు

ప్రజా భూమి ప్రతినిధి-ప్రత్తిపాడు



ప్రత్తిపాడు మండలం ఒమ్మంగి గ్రామంలో పాస్టర్ వల్లూరి వెంకటరత్నం తల్లి ఇటీవల కాలంలో మరణించారు. ఆ కుటుంబాన్ని పరామర్శించి వెంకటరత్నం కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి వారి పవిత్ర ఆత్మ శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థించిన ఆ కుటుంబానికి 5 వేల రూపాయలు ఆర్థిక సాయం అందచేసారు. ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయ కుడు ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజ కి ఈ సందర్భంగా ఆమె కుటుంబం కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వల్లూరి కొండయ్య ,వల్లూరి బపయ్య ,వల్లూరి సత్తిబాబు ,వల్లూరి ప్రకాష్ ఒమ్మంగి వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు గంట గంగ బాబు ,తోలేటి శేఖర్ గంట లచ్చబాబు (బుజ్జి) ,దారా నూకరాజు ,నార్లంక వెంకన్నబాబు ,సుం కర తమ్మారావు ,శైలు నాగేశ్వరరావు గంట చిట్టిబాబు ,గంట అబ్బ,కోలా తాతబాబు దాడి పుత్రయ్య ముఖ్యనాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పుమిల్లి- దుగ్గుదుర్రు సిసి రోడ్డు ప్రారంభం

ప్రజాభూమి ప్రతినిధి-కాజులూరు

కోటి రూపాయల అంచనాతో ఉప్పుమిల్లి - దుగ్గుదూరు గ్రామాల మధ్య నిర్మించిన సిసి రోడ్డుని మంత్రి సుభాష్ సత్యం , లైఫియస్ ఫార్మా లిమిటెడ్ డైరెక్టర్ మెడిశెట్టి రామకృష్ణలు ప్రారంభించారు. కిలోమీటరు మేర సిఎస్ఆర్ నిధులతో నిర్మించిన ఈ సీసీ రోడ్డుని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సూచన మేరకు అరబిందో ఫార్మ లిమిటెడ్ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కె. నిత్యానంద రెడ్డి, డైరెక్టర్ అరబిందో ఫార్మా ఫౌండేషన్ ఆదేశాల మేరకు, అరబిందో ఫార్మా లిమిటెడ్ సంస్థ యొక్క కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటి ద్వారా నిర్మించారు. ఈ రహదారి ద్వారా పరిసర ప్రాంతాల్లోని సుమారు 10 గ్రామాలకు రవాణా సౌకర్యాలు మెరుగుపడి, దాదాపు 50 వేల మందికి పైగా ప్రజలకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూరనుంది. ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి మౌలిక సదుపాయాలు అత్యంత కీలకమన్నారు. ముఖ్యంగా రహదారుల నిర్మాణం ద్వారా విద్య, వైద్యం, వ్యవసాయం, ఉపాధి రంగాలకు విశేషమైన మేలు జరుగుతుందన్నారు. ప్రభుత్వంతో పాటు అరబిందో ఫార్మా ఫౌండేషన్ వంటి కార్పొరేట్ సంస్థలు సామాజిక బాధ్యతతో ముందుకు రావడం అభినందనీయమన్నారు. రామకృష్ణ మాట్లాడుతూ, అరబిందో ఫార్మా ఫౌండేషన్ ద్వారా చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు సమాజానికి ఉపయోగకరంగా ఉండటం తమకు సంతృప్తినిస్తోందని తెలిపారు. గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధికి కార్పొరేట్ సంస్థలు మరింతగా ముందుకు రావాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అరబిందో ఫార్మా ఫౌండేషన్ ప్రతినిధులు,



సంబంధిత ప్రభుత్వ అధికారులు, గ్రామ పెద్దలు, స్థానిక గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### రూ. 7 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

కాజులూరు మండలంలో ఉప్పు మిల్లి-కుయ్యేరు మధ్య ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ. 7 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్డుకు మంత్రి సుభాష్ సత్యం అధికారులు, కూటమి నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు. చవ్వాకుల నారాయణమూర్తి,కాజులూరు మండల జనసేన పార్టీ అధ్యక్షులు బొండా వెంకన్న, కోలంక సొసైటీ అధ్యక్షులు బొండా వెంకట నరసింహ నాయుడు, ఉప్పిమిల్లి ఎంపీటీసీ యాళ్ల కృష్ణ మూర్తి, దుగ్గుదురు సొసైటీ ప్రెసిడెంట్ యాళ్ల తని బాబు, క్లస్టర్ ఇంచార్జ్ కంచుమర్తి బాబురావు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులుని పరామర్శించిన జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి.

ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం



వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు అన్నయ్య తోట సత్యనారాయణ ఇటీవల మృతి చెందారు . ఈమేరకు శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి తోట త్రిమూర్తులు స్వగ్రామం వెంకటాయపాలెంలో ఆయ న నివాసానికి వెళ్లి పరామర్శించారు. అనంతరం సత్యనారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సత్యనారాయణ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు దేవుడు మనోధైర్యం ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ, రామచంద్రపురం నియోజకవర్గ కో ఆర్డినేటర్ పిల్లి సూర్య ప్రకాష్, పి గన్నవరం కోఆర్డినేటర్ గన్నవరపు శ్రీనివాసరావు, రాజోలు నియోజకవర్గ పరిశీలకులు కర్రి పాపారాయుడు తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## కొత్తపేట నియోజకవర్గంలో అభివృద్ధి పనుల జాతర

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట



కొత్తపేట నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలుగుదేశం పార్టీ జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి, మాసా బత్తుల ఆనందరావు మాట్లాడుతూ, కొత్తపేట శాసన సభ్యులు బండారు సత్యానందరావు నిరంతర కృషి ఫలితంగా నియోజకవర్గ వ్యాప్తంగా అభివృద్ధి కార్యక్రమాలు ఊపందుకున్నాయన్నారు. గత నాలుగు రోజులుగా నూతన అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయడంలో నిరంతరం శ్రమించిన ఎమ్మెల్యే, ఫిబ్రవరి 7, 8, 9, 10 తేదీల్లో నాలుగు మండలాల్లో ఇప్పటికే మంజూరైన పనులకు శంకుస్థాపనలు, పూర్తయిన పనులకు ప్రారంభోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఇక గ్రామాల్లో దీర్ఘకాలికంగా అభివృద్ధికి నోచు కోని అనేక పనులు కూడా ఎమ్మెల్యే సత్యానందరావు చొరవతో కార్యరూపం దాల్చుతుండటంతో గ్రామాల్లో పండగ వాతావరణం నెలకొంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ-విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఎమ్మెల్యే ప్రతిపాదనలకు ఆమోదం తెలిపి భారీగా నిధులు మంజూరు చేయడం పట్ల ప్రజల్లో సర్వత్ర హర్షం వ్యక్తమ వుతోంది. గత ఐదేళ్లుగా సర్పంచులు ఉత్సవ విగ్రహాల్లా మిగిలిపోయామని ఆవేదన వ్యక్తం చేసిన పరిస్థితుల్లో, మరో నెలలో సర్పంచుల పదవీకాలం ముగియనున్న తరుణంలో గత 18 నెలలుగా కూటమి ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధిని చూసి వారు కూడా ఆనందం వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీరాజ్ శాఖ మంత్రి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పంచాయతీ బోర్డు సభ్యులకు ప్రోటోకాల్ వర్తింపజేసి, శిలాఫలకాలపై వారి పేర్లు ఉండాలని ఆదేశించడం పట్ల పంచాయతీ బోర్డు సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నిరంతరం కొత్తపేట నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న శాసనసభ్యులు బండారు సత్యానందరావు పై ప్రజలు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.

## ఎమ్మెల్సీ తోటకు మంత్రి సుభాష్ తండ్రి సత్యం పరామర్శ

ప్రజాభూమి ప్రతినిధి- రామచంద్రపురం

శాసనమండలి సభ్యులు తోట త్రిమూర్తులు సోదరుడు తోట సత్యనారాయణ మృతి పట్ల సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ అధినేత వాసంశెట్టి సత్యం దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శనివారం రామచంద్రపురం రూరల్ వెంకటాయపాలెంలో ఎమ్మెల్సీ త్రిమూర్తులు కుటుంబాన్ని కలిసి పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. సత్యనారాయణ మృతి తీరంలోటని, ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు కంచుమర్తి బాబురావు, నారపరెడ్డి బలరాం, కవల నానాజీ, సలాది నాయుడు మాస్టారు, ముప్పనపల్లి గణేష్, బాలాంతరం బుజ్జి, ఊడుమూడి బుజ్జి, గుబ్బల వెంకటరమణ, ఏలూరు ఏసుదాసు, రెడ్డి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పాలనలో గిరిజన ప్రాంతాల అభివృద్ధి

### పాంగి రాజారావు ఎస్టీమోచ రాష్ట్ర అధ్యక్షులు

ప్రజా భూమి ప్రతినిధి-చింతూరు

ప్రధాని నరేంద్ర మోడీ పాలనలో ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధి ద్వారా గిరిజన గ్రామాల అభివృద్ధి దూసుకుపోతుందని దేశంలో ప్రధమ పౌరురాలిగా రాష్ట్ర పతి శ్రీ మతి ద్రౌపతి ముర్ముని నియమించటం ఒరిస్సా ఛత్తీస్గడ్ రాష్ట్రాలకు ఎస్టీలను ముఖ్యమంత్రిగా నియమించటం ద్వారా గిరిజన ప్రజలకు బిజెపి చేరువు అవుతుందని బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర ఏపీ అధ్యక్షులు పాంగి రాజారావు ఈరోజు చింతూరులో జరిగిన బిజెపి నాలుగు మండలాల కార్యకర్తల సమావేశంలో పేర్కొన్నారు గతంలో ఎన్నడు లేని విధంగా గిరిజన ప్రాంతాల్లో విద్య వైద్యం రోడ్లు సమాచార ఆరోగ్య రంగాలను కేంద్ర బిజెపి ప్రభుత్వం కృషిని గ్రామాలలో ప్రజలకు వివరించాలని కార్యకర్తల కు పిలుపునిచ్చారు. ఈ సదస్సుకి ఉమ్మడి పాడేరు జిల్లా అధ్యక్షురాలు మటం .శాంతకుమారి మాట్లాడుతూ పార్టీ నిర్మాణం ద్వారా ప్రతీ కార్యకర్త బిజెపి జండా పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు కొంత మంది ఉపాధి హామీ పథకం పై కేంద్ర బడ్జెట్ పై అపోహలు సృష్టిస్తున్నారని అపోహలు కలిగించే వారి కుట్రలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.



రాబోయే కాలంలో టిడిపి జనసేన తో పాటు బిజెపి కూటమి ద్వారా స్థానిక సంస్థల్లో అభ్యర్థుల గెలుపు కోసం బిజెపి కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. ఈ సమావేశమునకు ఎక్స్ ఎమ్మెల్యే బీజేపీ ఎస్టీ మోర్చా జాతీయ ఉపాధ్యక్షులు కెవివి .సత్య నారాయణ రెడ్డి రాష్ట్ర పార్టీ కార్యదర్శి .స్వప్న కుమారి ఎస్టి మోర్చా రాష్ట్ర కమిటీ సభ్యులు .ప్రదీప్ .మహిళ మోర్చా జిల్లా అధ్యక్షురాలు .జి జి య రాణి. పార్టీ సీనియర్ నాయకులు ఊయిక .బుల్లి కొండలుదొర. బిజెపి ఎస్టి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు .పాయం. వెంకయ్య పార్టీ సీనియర్ నాయకులు .కారం. ధారయ .డివిఎస్ .రమణారెడ్డి (చిట్టిబాబు). బోళ్ళ. ప్రసాద్ నాలుగు మండలాల .అధ్యక్షులు కరక .పవన్ కుమార్ .బట్ట .లక్ష్మయ్య రాజు. ముత్యాల .రాంబాబు .మోడం. సతీష్ కుమార్ నాయక్. ఊయిక.రత్తయ్య కట్టం.మత్తయ్య.. సోంది .నాగేశ్వరావు తుర్ర వెంకటనారాయణ .ఊయిక శంకరయ్య. తురం అశోక్. గొంది కృష్ణ తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# ప్రధాన రహదారిపై గుంతలు పూడ్చిన ఎం బి సి సంఘం అధ్యక్షులు యాట్ల.

- అధికారులు నిర్లక్ష్యానికి కనువిప్పు.
- రహదారి చోదకులు అభినందనలు.

ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం

రామచంద్రపురం ఆర్టోస్ ఫ్యాక్టరీ వద్ద రామచంద్రపురం - ద్రాక్షారామం ప్రధాన రహదారిపై గుంత పడింది. దాదాపు సంవత్సరం కాలం నుండి చిన్న గుంత నుండి కాలక్రమేణా పెద్ద గుంతగా ఏర్పడింది. ప్రతీ రోజూ వేలాదిమంది వాహనదారులు ప్రయాణం చేస్తారు. కాని నేటి వరకూ ఆగుంత కారణంగా రహదారి సోదకులకు ఎంత ప్రమాదకరమో అని తెలిసినప్పటికీ కూడా సంబంధిత ఆర్.అండ్.బి శాఖ అధికారులు సైతం స్పందించలేదు.



దీంతో ఆగుంత కారణంగా చాలా ప్రమాదం పొంచి ఉందని, చీకటి పడితే ఆగుంత కనపడక పోవడం వలన కూడా ఆగుంత లో పడితే కాలు, చేతులు విరగడమే కాకుండా ప్రాణాలు పోయే అవకాశం ఉన్నందున పలుసార్లు ఈరహదారిలో ప్రయాణం చేసే ద్రాక్షారామం గ్రామానికి చెందిన రామచంద్రపురం నియోజకవర్గం ఎం.బీ.సి సంఘం అధ్యక్షుడు యాట్ల నాగేశ్వరరావు స్పందించిచారు. దీంతో ఒక ఆలోచన వచ్చి ఈపని నేనే ఎందుకు చేయకూడదు అన్న ఆలోచనతో స్పందించి తన స్వయంకృషితో ఆప్రదేశంలో సిమెంట్, కంకర, ఇసుక కలిపిన మెటీరియల్ వేసి ఆ గుంతను నాగేశ్వరరావు కొన్ని నిమిషాలు పాటు తాపిమేస్త్రి అవతారం ఎత్తాడు. దీంతో తానే స్వయంగా పూడ్చి పెట్టి తాపీతో చదును చేసి చూపరులను ఔరా అనేలా తన శ్రమదానంతో అదికారులకు సైతం కనువిప్పు కలిగించేలా నాగేశ్వరరావు చేసిన ఈ పనికి . దారిలో రోడ్డు మీద వెళ్ళే వాహనదారులు ఆయనను ఈసంధర్భంగా అభినందించారు. గతంలో ద్రాక్షారామ నుండి రామచంద్రపురం రోడ్డు పూర్తిగా పాడై పోయినపుడు వెంటనే గుంతలు పూడ్చండి, ప్రజలు ప్రాణాలు కాపాడండి అనే నినాదంతో ప్రభుత్వానికి తెలిసేవిధంగా చాలా సార్లు నిరసనలు చేసి రోడ్డు వేసే వరకు అప్పట్లో తన ప్రయత్నం సాగిస్తూ సాధించారు. ఈ కార్యక్రమంలో బొమ్మిడి రామ తారకం, పందిరి అజయ్ బాబు లు నాగేశ్వరరావు చేసిన ఈ పనికి చేయూతగా శ్రమదానం చేశారు.

# గ్రామ స్వరాజ్యమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

- మంత్రి కందుల దుర్గేష్
- మద్దూరును ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని హామీ
- రూ. 1.30 కోట్లతో కొవ్వూరు నియోజకవర్గం మద్దూరులో గ్రామ సచివాలయ భవనం ప్రారంభం; రైతు సేవా కేంద్రం, సీసీ రోడ్లకు శంకుస్థాపన చేసిన మంత్రి దుర్గేష్
- సంక్షేమం, అభివృద్ధిలో ఏపీ పరుగులు - డబుల్ ఇంజిన్ సర్కార్‌తోనే సాధ్యమన్న మంత్రి దుర్గేష్
- గోదావరి పుష్కరాల నాటికి ఘాట్లన్నీ అభివృద్ధి చేసి గోష్పాద క్షేత్రాన్ని సుందరంగా తీర్చిదిద్దుతామని స్పష్టం

ప్రజా భూమి ప్రతినిధి-కొవ్వూరు

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం గ్రామ స్వరాజ్యానికి పెద్దపీట వేస్తోందని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు మండలం మద్దూరు గ్రామంలో శనివారం రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ విస్తృతంగా పర్యటించారు. స్థానిక ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు తో కలిసి సుమారు రూ. 1.30 కోట్లకు పైగా విలువైన పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు మరియు శంకుస్థాపనలు నిర్వహించారు. మొదటగా, ఉపాధి హామీ పథకం కింద రూ. 43.60 లక్షలతో నిర్మించిన నూతన గ్రామ సచివాలయ భవనాన్ని మంత్రి ప్రారంభించారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత చేరువయ్యేలా ఈ భవనాన్ని అత్యాధునిక వసతులతో నిర్మించినట్లు ఆయన తెలిపారు. అనంతరం, రూ. 23.94 లక్షలతో నిర్మించనున్న రైతు సేవా కేంద్రానికి మరియు గ్రామంలో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంలో భాగంగా రూ. 62.35 లక్షలతో వివిధ ప్రాంతాల్లో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్లు, డ్రైన్ల పనులకు మంత్రి దుర్గేష్ భూమి పూజ చేశారు. రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు మరియు సాంకేతిక సలహాలు ఒకే చోట అందించే లక్ష్యంతో రైతు సేవా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. కూటమి నాయకులు మంత్రి దుర్గేష్ కి ఘనస్వాగతం పలకగా, శాస్త్రోక్తంగా కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ.. “2019-24 మధ్య గత ప్రభుత్వం రాష్ట్రాన్ని పూర్తిగా దోచుకుని ఖాళీ ఖజానాను అప్పజెప్పిందన్నారు. ఐదేళ్ల పాటు ఏ అభివృద్ధికి నోచుకోని ఏపీని, నేడు అనుభవజ్ఞుడైన సీఎం చంద్రబాబు నాయుడు తన పరిపాలనతో తిరిగి పట్టాలెక్కించారని తెలిపారు. పీఎం నరేంద్ర మోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో కేంద్ర సహకారంతో రాష్ట్రంలో అభివృద్ధి ‘డబుల్ ఇంజిన్ సర్కార్’ లా పరుగులు పెడుతోందని పేర్కొన్నారు.

2027 గోదావరి పుష్కరాల నాటికి అన్ని ఘాట్లను అభివృద్ధి చేస్తామని, ముఖ్యంగా కొవ్వూరులోని గోష్పాద క్షేత్రాన్ని అంతర్జాతీయ స్థాయికి తీర్చిదిద్దుతామని మంత్రి దుర్గేష్ హామీ ఇచ్చారు. కొవ్వూరు నియోజకవర్గ



అభివృద్ధికి ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు చేస్తున్న కృషిని అభినందిస్తూ, తన వంతు సంపూర్ణ సహకారం అందిస్తానన్నారు. మద్దూరు సర్పంచ్ బాబ్జి ప్రజాసేవలో చూపిస్తున్న చొరవను మంత్రి దుర్గేష్ ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా నిధులు కేటాయిస్తున్నామన్నారు. మద్దూరు గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. అభివృద్ధి పనులు నిర్ణీత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తాం” అని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తు న్న సూపర్ సిక్స్ పథకాలను మంత్రి దుర్గేష్ ఈ సందర్భంగా వివరించారు.

ధాన్యం సేకరించిన 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నామన్నారు. గతంలో ఆరేడు నెలలు అయినా డబ్బు జమ కాకపోవడం వల్ల రైతులకు జరిగిన ఇబ్బందిని వివరించారు. ‘అన్నదాత సుఖీభవ’ ద్వారా రైతులకు అండగా నిలుస్తున్నామన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను రూ. 3 వేల నుండి రూ. 4 వేలకు పెంచామని, దివ్యాంగులకు రూ. 6 వేలు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు రూ. 15 వేలు అందిస్తున్నామన్నారు. మహిళా సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ, ఉచిత బస్సు సౌకర్యంతో మహిళల ముఖాల్లో చిరునవ్వు చూస్తున్నామన్నారు. కుటుంబంలో ఎంత మంది చదువుకుంటే అంతమందికి ‘తల్లికి వందనం’ ద్వారా ఒక్కొక్కరికి రూ. 15 వేలు అందించామన్నారు. మెగా డీఎస్సీ ద్వారా 16వేల పైచిలుకు ఉద్యోగాల భర్తీ చేపట్టామని వివరించారు. పేదవాడి కంట కన్నీరు తుడవడమే లక్ష్యంగా రాజకీయాల్లోకి వచ్చిన పవన్ కళ్యాణ్ తన శాఖల ద్వారా ప్రజలకు విస్తృత ప్రయోజనం చేకూరుస్తున్నారన్నారు. ఆర్థిక ఇబ్బందులున్నప్పటికీ నిధులు సమీకరించి అభివృద్ధిని చేస్తున్నామన్నారు. పోలవరం, అమరావతి అభివృద్ధికి, ఇతర కార్యక్రమాలకు ఇతోధికంగా నిధులు సమకూరుస్తున్న కేంద్ర ప్రభుత్వానికి మంత్రి దుర్గేష్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి అధికారులు, కూటమి పార్టీల ముఖ్య నాయకులు మరియు భారీ సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణదేవరాయలు విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే

ప్రజా భూమి, ఎన్ పి కుంట





శ్రీకృష్ణదేవరాయలు విగ్రహాన్ని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆవిష్కరించారు. శనివారం ఎన్ పి కుంట మండలం లో ప్రపంచ ప్రసిద్ధిగాంచిన తిమ్మమ్మ మర్రిమాను వద్ద ఏర్పాటు చేస్తున్న విగ్రహావిష్కరణకు ముఖ్యఅతిథిగా పాల్గొని శ్రీకృష్ణదేవరాయలు విగ్రహాన్ని ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీకృష్ణదేవరాయలు విజయనగర సామ్రాజ్యాన్ని పాలించిన అత్యంత ప్రసిద్ధ చక్రవర్తి, ఆయన పాలన తెలుగు సాహిత్యానికి 'స్వర్ణయుగం'. కళలు, సాహిత్యం, మరియు సాంస్కృతిక అభివృద్ధికి అపారమైన మద్దతు ఇచ్చారు, ఈయన కాలంలో దేవాలయాలు, చెరువులు ఏర్పాటు చేశారు అని తెలిపారు అదేవిధంగా తిమ్మమ్మ మర్రిమాను ప్రాంతానికి అధికంగా పర్యాటకులు వచ్చేలా మరిన్ని పర్యాటక ప్రదేశాలను ఏర్పాటు చేసి మర్రిమానుకు వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పింప చేస్తామని తెలిపారు ఈ సంవత్సరం శివరాత్రి ఉత్సవాలను తిమ్మమ్మ మర్రిమాను వద్ద మునుపెన్నడు జరగని విధంగా జరిపించి పర్యాటకులు ఎక్కువమంది వచ్చేలా తిమ్మమ్మ మర్రిమానును అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో కైవారం ట్రస్ట్ చైర్మన్ ఎం ఎస్ జయరాం గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు

## గుంతకల్ పరిధిలో బార్ లైసెన్సుకు లాటరీ ప్రక్రియ

ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురము



గుంతకల్ మున్సిపాలిటీ పరిధిలో బార్ లైసెన్సుకు సంబంధించి లాటరీ ప్రక్రియ శనివారం అనంతపురము జిల్లా జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ ఆధ్వర్యంలో జిల్లా ప్రోహిబిషన్ ఎక్సైజ్ అధికారి అనంతపురము వారి కార్యాలయం నందు నిర్వహించడం జరిగింది. ఈ లాటరీ ప్రక్రియలో ఇూ/11 గెజిట్ నెంబర్ గల బార్ ను అనంతపురము నగరానికి చెందిన శ్రీకాంత్ వారికి కేటాయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అనంతపురము డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ ఎక్సైజ్ నాగమద్దయ్య, అనంతపురము జిల్లా ప్రోహిబిషన్ , ఎక్సైజ్ అధికారి, అనంతపురము రామమోహన్ రెడ్డి, ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

## సిఐటియు ఆధ్వర్యంలో భగత్ సింగ్ ఆటో స్టాండ్ ఏర్పాటు

ప్రజా భూమి, ధర్మవరం



ధర్మవరం పట్టణంలోని శాంతినగర్ రైల్వే అండర్ బ్రిడ్జి ఎదురుగా శనివారం నూతనంగా భగత్ సింగ్ ఆటోస్టాండ్ ఏర్పాటు చేశామని సిఐటియు జిల్లా నాయకులు అయూబ్ ఖాన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా అయూబ్ ఖాన్ మాట్లాడుతూ... కార్మికుల హక్కులను కాలరాసే విధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలన్నారు. ఈనెల 12వ తేదీ జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సమ్మె కరపత్రాలను విడుదల చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు అయూబ్ ఖాన్, ట్రాన్స్పోర్ట్ రంగం నాయకులు ఎస్.రఫీ, రవి, షేక్ రఫీ, నాగేంద్ర, రాజు, హైదర్ వలీ, ఆంజనేయులు, ఆటో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## యువకుడి దారుణ హత్య

### -హతమార్చి మృతదేహం కాల్చివేత

ప్రజాభూమి, హిందూపురం టౌన్



మద్యం మత్తులో ఇద్దరు యువకుల మధ్య జరిగిన ఘర్షణ హత్యకు దారి తీసింది. హత్య చేసిన అనంతరం మృతదేహాన్ని పాడుబడిన బావిలో పడవేసి పెట్రోల్ పోసి నిప్పంటించారు. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. హిందూపురం పట్టణం టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నింకంపల్లి సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి దారుణ హత్యకు గురైనట్టు పోలీసులకు సమాచారం అందింది. పాడుబడిన బావిలో పూర్తిగా కాలిన మృతదేహాన్ని గుర్తించారు. పోలీసుల ప్రాథమిక సమాచారం ప్రకారం ఇద్దరు వ్యక్తుల మధ్య జరిగిన గొడవ హత్యకు దారితీసినట్లు అనుమానిస్తున్నారు. గంజాయి మత్తులో ఉన్న యువకుల మధ్య తలెత్తిన వాగ్వివాదం ఘర్షణగా మారి, ఒకరిని హత్య చేసి, ఆపై పెట్రోలు పోసి మృతదేహాన్ని కాల్చి, ఆనవాళ్లు లేకుండా చేయాలనే ఉద్దేశంతో పాడుబావిలో పడేసినట్లు పోలీసులు భావిస్తున్నారు. స్థానికుల సమాచారం మేరకు సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, పూర్తిగా కాలిన మృతదేహాన్ని వెలికితీసి పోస్టుమార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. హతుడు పట్టణంలోని హస్నాబాద్‌కు చెందిన సుహేబ్ గా పోలీసులు అనుమానిస్తున్నారు. అయితే అధికారిక గుర్తింపు ఇంకా ధృవీకరించాల్సి ఉంది. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన టూ టౌన్ పోలీసులు అనుమానితుడిని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ఘటన స్థలాన్ని పరిశీలించిన పోలీసులు ఫోరెన్సిక్ సిబ్బందిని పిలిపించి ఆధారాలు సేకరించారు. హత్యకు గల అసలు కారణాలు, ఇందులో మరెవరైనా పాత్ర ఉందా అన్న కోణాల్లో దర్యాప్తు కొనసాగుతోంది.

## సీఐ, కానిస్టేబుల్ పరామర్శించిన ప్రజా సంఘాలు

### -త్వరగా కోలుకోవాలని క్రైస్తవుల ప్రార్థనలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



గ్యాంగ్ రేప్ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న కావడి నాగేంద్ర ను అదుపులోకి తీసుకొని నేపథ్యంలో జరిగిన సంఘటనలో తీవ్ర గాయాలకు గురైన సీఐ ఆంజనేయులు, కానిస్టేబుల్ రవిలను అటు రాజకీయ నాయకులు ఇటు ప్రజాసంఘాల ప్రతినిధులు పరామర్శించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సీఐ ఆంజనేయులుకు శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ఫోన్ చేసి పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా డాక్టర్ బి.వి సాయిప్రసాద్ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ నవీన్ నిశ్చల్ సైతం ఆంజనేయులు, కానిస్టేబుల్ పరామర్శించారు. దీనికి తోడు వివిధ సంఘాల నాయకులు దాడిని తీవ్రంగా ఖండించి సిఐను పరామర్శించారు. ఎన్నో సంచలనాత్మకమైన, వివాదాస్పదమైన కేసులను ఛేదించిన సీఐపై ఇలా దాడి చేయడం బాధాకరమని విచారం వ్యక్తం చేశారు. నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఓపిడిఆర్ శ్రీనివాసులు, కార్మిక నాయకులు రవికుమార్, బీఎస్పీ నాయకులు శ్రీరాములు, అంగడి రామాంజి, ఏఐటియుసి నాయకులు ముత్యాలప్ప, అంజనప్ప తదితరులు పాల్గొన్నారు. అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మినారాయణ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న సీఐ ఆంజనేయులును పరామర్శించారు. దీనికి తోడు క్రైస్తవ మత పెద్దలు సిఐ ఆంజనేయులును పరామర్శించి త్వరగా కోలుకోవాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

# రావులచెరువులో 'ఘనంగా మీ భూమి -- మీ హక్కు' కార్యక్రమం

- క్యూఆర్ కోడ్‌తో భూమి వివరాల పారదర్శకత
- రైతుల భూములకు రాజముద్రతో రక్షణ
- వైఎస్సార్సీపీ పాలనలో భూ సర్వేల్లో భారీ అవకతవకలు
- రాష్ట్రానికి 'వైరస్'లా మారిన జగన్మోహన్ రెడ్డి పాలన
- జగన్ ఫోటోలతో రైతుల ఆస్తులపై హక్కు చెలాయించే ప్రయత్నం---- మంత్రి సత్య కుమార్ యాదవ్
- ఎవరబ్బ సొమ్మని.. పాసు పుస్తకాలపై మీ ఫోటోలు వేసుకున్నారు
- ఇది రాజముద్ర లాంటి కచ్చితమైన ప్రభుత్వం.. ----పరిటాల శ్రీరామ్
- మీ భూమి -- మీ హక్కు రైతులకు నిజమైన న్యాయం
- భూ సర్వేను రాజకీయ లాభాలకు వాడుకున్న వైఎస్సార్సీపీ
- రైతుల ఆస్తులపై అనిశ్చితిని సృష్టించిన గత పాలన ----చిలకం మధుసూదన రెడ్డి

ప్రజా భూమి, ధర్మవరం



ధర్మవరం రూరల్ మండలం, రావులచెరువు గ్రామంలో 'మీ భూమి -- మీ హక్కు' కార్యక్రమం కింద ప్రభుత్వ రాజముద్రతో పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ పంపిణీ కార్యక్రమంలో ధర్మవరం టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన రెడ్డి తో కలిసి రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ రైతులకు రాజముద్రతో కూడిన పాసుపుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ... భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపుతూ రైతులకు పూర్తి న్యాయం చేకూర్చడమే 'మీ భూమి -- మీ హక్కు' కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. మంచి ఉద్దేశంతో ప్రారంభమైన భూ సంస్కరణ కార్యక్రమాలను దేశంలోని ఇతర రాష్ట్రాలు సమర్థవంతంగా అమలు చేస్తుంటే, దురదృష్టవశాత్తు ఆంధ్రప్రదేశ్‌లో గత వైఎస్సార్సీపీ పాలనలో అవకతవకలకు పాల్పడ్డారని విమర్శించారు. 2019లో కరోనా మహమ్మారి దేశాన్ని వణికించిన సమయంలో, రాష్ట్రంలో మరో "వైరస్"లా వైఎస్సార్సీపీ పాలన ప్రజలను ఇబ్బందులకు గురి చేసిందని వ్యాఖ్యానించారు. రైతులు, యువత, మహిళలు, వ్యవసాయ కార్మికులు ఇలా అన్ని వర్గాలను వేధించిన ఆ పాలనను ప్రజలు ఐక్యంగా ఎన్డీఏ కూటమి నాయకత్వంలో రాష్ట్రం నుంచి పారదోలారని అన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం గత పాలనలో జరిగిన భూ అవకతవకలను సరిదిద్దే దిశగా ముందుకు సాగుతోందన్నారు. రీసర్వే టెక్నాలజీ, డ్రోన్లు, శాటిలైట్ వ్యవస్థలను వినియోగించి భూముల రీసర్వే నిర్వహిస్తూ, డిజిటలైజేషన్ ఆఫ్ ల్యాండ్ రికార్డ్స్ ద్వారా అర్హులైన ప్రతి వ్యక్తికి హక్కు పత్రాలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో భూ సర్వేల్లో తీవ్ర అవకతవకలకు పాల్పడిందని ఆరోపించారు. వారి పార్టీకి చెందినవారికి ఉన్న అర ఎకరాలను ఐదు ఎకరాలుగా చూపించి, పార్టీకి చెందని రైతుల పది ఎకరాలను ఒక ఎకరాగా చూపించిన సంఘటనలు గ్రామాలన్నింటిలో చూశామని పేర్కొన్నారు. ఇలాంటి అన్యాయాలను సరిచేసి, భూమిపై ఆధారపడి జీవించే ప్రతి రైతుకు న్యాయం చేయడమే ప్రస్తుత ఎన్డీఏ కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 62 లక్షల పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటికే దాదాపు 35 లక్షల పాసుపుస్తకాలు అందించామని, ఈ నెలలోనే మరో లక్ష 65 వేల పాసుపుస్తకాలు పంపిణీ చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు. భవిష్యత్తులో ఎవరి భూమి హక్కులు కోల్పోకుండా ఉండేందుకు, ఎవ్వరూ భూ రికార్డులను టాంపరింగ్ చేయకుండా ఉండేందుకు ప్రభుత్వ రాజముద్రతో పాటు క్యూఆర్ కోడ్‌తో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలను అందిస్తున్నామని చెప్పారు. క్యూఆర్ కోడ్ ద్వారా రైతులు తమ భూమి వివరాలను స్వయంగా పరిశీలించుకునే అవకాశం కలుగుతుందన్నారు. తాతముత్తాతల నుంచి వచ్చిన వారసత్వ భూములు అయినా, స్వయంకృషితో సంపాదించుకున్న ఆస్తులైనా రైతులకే హక్కు ఉంటుందని స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో రైతుల భూములకు సంబంధించిన పట్టాదారు పాసుపుస్తకాలపై అప్పటి ముఖ్యమంత్రి ఫోటోలు ముద్రించడం దుర్మార్గమని విమర్శించారు. అలాంటి పాలన కొనసాగి ఉంటే భవిష్యత్తులో భూములపై హక్కులే కోల్పోయే ప్రమాదం ఉండేదని హెచ్చరించారు. ప్రస్తుతం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రైతుల భూములకు పూర్తి భద్రత కల్పిస్తూ, భూ హక్కులను శాశ్వతంగా పరిరక్షించే దిశగా చర్యలు తీసుకుంటోందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల భూమి హక్కులను పూర్తిగా భద్రపరచడమే లక్ష్యంగా పనిచేస్తోందని మంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు. రావులచెరువు గ్రామంలో 7424.90 ఎకరాల విస్తీర్ణంలో 1848 మంది పట్టాదారులు ఉండగా, రీ--సర్వే అనంతరం గ్రామాన్ని 3712 ఖాతాలుగా సర్వే చేశామని చెప్పారు. ఈ ప్రక్రియలో 854 పట్టాదారు పాసుపుస్తకాలు సిద్ధమయ్యి, అందులో 851 ఎలాంటి లోపాలు లేకుండా జారీ అయ్యాయని తెలిపారు. మిగిలిన 3 పాసుపుస్తకాల్లో స్వల్ప సాంకేతిక లోపాలు ఉండగా, వాటిని త్వరలో సరిదిద్దుతామని, ఇంకా జారీ చేయాల్సిన 997 పాసుపుస్తకాలను 2026 మార్చిలో పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వ రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాల ద్వారా భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని, రైతులు బ్యాంకు రుణాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు సులభంగా పొందగలుగుతారని మంత్రి పేర్కొన్నారు. రైతుల ఆర్థిక స్థిరత్వం పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ.. గతంలో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో ప్రజల భూములకే ఎసరు పెట్టారన్నారు. రీసర్వే పేరుతో లేని సమస్యలు సృష్టించి.. ప్రజల్ని ఇబ్బంది పెట్టారన్నారు. మన భూములపై మనకే హక్కులు ఉండాలి కానీ.. గత ప్రభుత్వంలో వారి తాతలు సంపాదించిన ఆస్తుల్లాగా.. ప్రజల పాసుపుస్తకాలపై వారి ఫోటోలు వేసుకున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కచ్చితమైన రీసర్వే చేసి.. చాలా ఏళ్లుగా ఉన్న సమస్యలకు పరిష్కారం చూపించారన్నారు. భవిష్యత్ లో కూడా ఎలాంటి ఇబ్బందులు రాకుండా రీసర్వే చేసిన సమయంలో అన్ని అంశాలు పొందుపరిచారన్నారు. ప్రజల ఆస్తులపై ఎవరికి హక్కుల ఉండవని స్పష్టంగా రాజముద్ర వేసి పాసుపుస్తకాలు అందజేస్తున్నారన్నారు. ఇంకా గ్రామాల్లో ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే అధికారులకు తెలియజేసి పరిష్కరించుకోవాలన్నారు. చిన్న చిన్న వాటికి కోర్టులకు వెళ్లి సమస్యలను పరిష్కారం కాకుండా చేసుకోవద్దని సూచించారు. మరోవైపు రాయలచెరువుకు ఇప్పటికే నీరందించేలా చేశామని.. ఇప్పుడు ఎర్రగుంటపల్లి, సంగాల చెరువులకు కూడా నీరు అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ విషయంలో మంత్రి సత్యకుమార్ చొరవ తీసుకుని చెరువులకు నీరు వచ్చేలా చూడాలని శ్రీరామ్ విజ్ఞప్తి చేశారు. దీనిపై మంత్రి సత్యకుమార్ కూడా కచ్చితంగా నీరు వచ్చేలా చూస్తామని హామీ ఇచ్చారు. జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన రెడ్డి మాట్లాడుతూ.. మీ భూమి -- మీ హక్కు కార్యక్రమం రైతులకు నిజమైన న్యాయం చేకూర్చేలా, అత్యంత పారదర్శకంగా అమలు చేయాలనే లక్ష్యంతో మన ప్రభుత్వం ముందుకు సాగుతోందని అన్నారు. రైతుల భూముల హక్కులను కాపాడడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని రూపకల్పన చేసి అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో చేపట్టిన రీ-సర్వే కార్యక్రమం రైతులకు తీవ్ర అన్యాయం చేసిందని విమర్శించారు. రీ-సర్వే పేరుతో రైతుల భూములను కబ్జా చేయాలనే ఉద్దేశంతో అప్పటి ప్రభుత్వం వ్యవహరించిందని ఆరోపించారు. అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఏర్పాటు చేసిన రీ-సర్వేలో రైతుల భూముల్లో నాటే రాళ్లపై, రైతులకు ఇచ్చే పాసుపుస్తకాలపై కూడా తన ఫోటో వేయించుకొని వ్యక్తిగత ప్రచారానికి పాల్పడ్డారని మండిపడ్డారు. ఇది రైతుల పట్ల చూపిన నిర్లక్ష్యం, పైశాచిక ఆనందానికి నిదర్శనమని వ్యాఖ్యానించారు. అయితే ప్రస్తుత ఎన్డీఏ ప్రభుత్వం అలాంటి స్వార్థ రాజకీయాలకు తావివ్వకుండా, రైతుల హక్కులను కాపాడే దిశగా మీ భూమి -- మీ హక్కు కార్యక్రమాన్ని తీసుకువచ్చిందన్నారు. ప్రతి పొలాన్ని సర్వే చేసి, స్పష్టమైన హద్దులు నిర్ణయించి, రైతులకు హద్దులు చూపించి, ప్రభుత్వ రాజముద్రతో పట్టాదారు పాసుపుస్తకాలను అందించడం ద్వారా భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ మహేష్, ఎమ్మార్వో సురేష్, రెవెన్యూ అధికారులు, సచివాలయం సిబ్బంది, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎవరబ్బ సొమ్మని.. పాసు పుస్తకాలపై మీ ఫోటోలు వేసుకున్నారు

- ఇది రాజముద్ర లాంటి కచ్చితమైన ప్రభుత్వం.. పరిటాల శ్రీరామ్
- రావులచెరువులో మీ భూమి-మీ హక్కు కార్యక్రమం
- కార్యక్రమంలో పాల్గొన్న పరిటాల శ్రీరామ్, మంత్రి సత్యకుమార్, మధుసూదన్ రెడ్డి
- పలు గ్రామాల చెరువులకు నీరు ఇవ్వాలని శ్రీరామ్ విజ్ఞప్తి





ప్రజా భూమి, ధర్మవరం

ఎవరబ్బ సొమ్మని ప్రజల ఆస్తులకు సంబంధించిన పత్రాలపై మీ ఫోటోలు వేసుకున్నారని ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ వైసీపీపై విమర్శలు చేశారు. ధర్మవరం మండలం రావులచెరువు గ్రామంలో జరిగిన మీ భూమి-మీ హక్కు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి సత్యకుమార్, జనసేన రాష్ట్ర నేత మధుసూదన్ రెడ్డితో పాటు కూటమి పార్టీల నాయకులు, ఆర్డీఓ మహేష్, అధికారులు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మంత్రి సత్యకుమార్ తో కలిసి శ్రీరామ్ రైతులకు రాజముద్రతో కూడిన పాసుపుస్తకాలను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో ప్రజల భూములకే ఎసరు పెట్టారన్నారు. రీసర్వే పేరుతో లేని సమస్యలు సృష్టించి.. ప్రజల్ని ఇబ్బంది పెట్టారన్నారు. మన భూములపై మనకే హక్కులు ఉండాలి కానీ.. గత ప్రభుత్వంలో వారి తాతలు సంపాదించిన ఆస్తుల్లాగా.. ప్రజల పాసుపుస్తకాలపై వారి ఫోటోలు వేసుకున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కచ్చితమైన రీసర్వే చేసి.. చాలా ఏళ్లుగా ఉన్న సమస్యలకు పరిష్కారం చూపించారన్నారు. భవిష్యత్ లో కూడా ఎలాంటి ఇబ్బందులు రాకుండా రీసర్వే చేసిన సమయంలో అన్ని అంశాలు పొందుపరిచారన్నారు. ప్రజల ఆస్తులపై ఎవరికి హక్కులు ఉండవని స్పష్టంగా రాజముద్ర వేసి పాసుపుస్తకాలు అందజేస్తున్నారన్నారు. ఇంకా గ్రామాల్లో ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే అధికారులకు తెలియజేసి పరిష్కరించుకోవాలన్నారు. చిన్న చిన్న వాటికి కోర్టులకు వెళ్లి సమస్యలను పరిష్కారం కాకుండా చేసుకోవద్దని సూచించారు. మరోవైపు రావులచెరువు సాగునీటి చెరువుకు ఇప్పటికే నీరందించేలా చేశామని.. ఇప్పుడు ఎర్రగుంటపల్లి, సంగాల చెరువులకు కూడా నీరు అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ విషయంలో మంత్రి సత్యకుమార్ చొరవ తీసుకుని చెరువులకు నీరు వచ్చేలా చూడాలని శ్రీరామ్ విజ్ఞప్తి చేశారు. దీనిపై మంత్రి సత్యకుమార్ కూడా కచ్చితంగా నీరు వచ్చేలా చూస్తామని హామీ ఇచ్చారు....

## సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ

### -80 మందికి రూ.45 లక్షలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



పట్టణంలోని ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కార్యాలయంలో శనివారం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. హిందుపురం 9 వార్డులోని కేపి కృష్ణ మూర్తికి రూ.35 వేలు, చౌక ధాన్యపు డీలర్ రవి కుమార్ కుటుంబానికి రూ.1,03,500 అందజేశారు. మొత్తం 80 మంది బాధితులకు రూ. 45 లక్షల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య, బాలాజీ మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్య దృష్ట్యా ఎమ్మెల్యే బాలకృష్ణ ప్రత్యేక చొరవ తీసుకొని ముఖ్యమంత్రి సహాయ నిధి కింద ఆర్థిక సహాయం మంజూరు చేయించడం జరిగిందన్నారు. ఆయా కుటుంబాలు సంబంధిత ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆరోగ్యమే మహాభాగ్యమని, ఆరోగ్యవంతమైన వ్యక్తులతోనే ఆనందమాయ సమాజం ఏర్పాటవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ అశ్వర్థరెడ్డి , మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జేపీకె రాము, పట్టణ, రూరల్, చిలమత్తూరు, లేపాక్షి మండలాల టిడిపి అధ్యక్షులు వెంకటేష్, హెచ్ఎన్. రాము, శ్రీనివాసులు, అభిరామ్, కౌన్సిలర్ దుర్గా మంజుల, నాయకులు నవీన్, దుర్గ నాని, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీదేవి, అమర్నాథ్, మారుతి ప్రసాద్, సర్పంచ్ మంజు, తెలుగు యువత అధ్యక్షులు భార్గవ్, అమీన్, అనిల్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## సంపూర్ణ అక్షరాస్యతకు అందరూ సహకరించాలి

### -మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున

ప్రజాభూమి, హిందూపురం టౌన్



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు సంపూర్ణ అక్షరాస్యత సాధించేందుకు అందరూ సహకరించాలని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున కోరారు. శుక్రవారం రాత్రి మున్సిపల్ పరిధిలోని ఒకటవ వార్డులో అక్షరాంధ్ర కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా వయోజనులతో వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఈ ఏడాది ప్రభుత్వాల ఆదేశాల మేరకు హిందూపురం మున్సిపల్ పరిధిలో 9,000 మంది వయోజనులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇందుకోసం మెప్మా ఆధ్వర్యంలో వాలంటీర్లను ఏర్పాటు చేసి విద్యా బోధన సాగించడం జరుగుతుందని తెలిపారు. దేశంలో సంవత్సరానికి కోటి మంది వంతున ఐదేళ్లలో ఐదు కోట్ల మందిని అక్షరాస్యులుగా మార్చేందుకు ప్రణాళిక రూపొందించినట్టు చెప్పారు. వయోజనుల విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలి సూచించారు. ఈ కార్యక్రమంలో మెప్మా అధికారి గంగులయ్య, అక్షరాంధ్ర కోఆర్డినేటర్ వరప్రసాద్, కమ్యూనిటీ ఆర్గనైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆదాయ వనరుగా 'చెత్త' - స్వచ్ఛాంధ్రే కూటమి ప్రభుత్వ లక్ష్యం

- ఇళ్ల ముంగిటకే స్వచ్ఛ రథాలు
- పొడి చెత్తకు విలువ కట్టి 20 రకాల నిత్యావసర వస్తువులు ఇస్తున్నాం
- తడి చెత్తతో సేంద్రీయ ఎరువుల తయారీ
- చెత్త కేంద్రాలతో పంచాయతీలకు ఆదాయం
- చెత్తపై పన్ను వేసిన ఘనుడు జగన్
- చెత్తతో సంపద సృష్టించిన ఘనత సీఎం చంద్రబాబుదే : మంత్రి సవిత
- స్వచ్ఛ రథాన్ని జెండా ప్రారంభించిన జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత



ప్రజాభూమి ప్రతినిధి,కడప/చెన్నూరు: చెత్తపై జగన్ పన్ను వేసి వేధిస్తే, తమ ప్రభుత్వం చెత్త ద్వారా సంపద సృష్టించి ప్రజలకు ఆదాయం మార్గం చూపించామని జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. చెన్నూరు మండల కేంద్రంలో స్వచ్ఛ రథాన్ని ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డితో కలిసి మంత్రి సవిత శనివారం ప్రారంభించారు. అనంతరం చెన్నూరులోని చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ, స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర లక్ష్యంతో ఏపీని పరిశుభ్రంగా ఉంచాలన్నది సీఎం చంద్రబాబు లక్ష్యమన్నారు. దేశంలోనే ఏపీని అత్యంత పరిశుభ్ర రాష్ట్రంగా తీర్చిదిద్దాలనేది ఆయన సంకల్పమన్నారు. 2014-19లోనే ఏపీలో ప్రతి గ్రామంలోనూ చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలను సీఎం చంద్రబాబు ఏర్పాటు చేశారన్నారు. తరవాత వచ్చిన జగన్ ఆ కేంద్రాలను మూలన పడేశారన్నారు. చెత్తపై పన్ను వేసిన ఘనత జగన్ దేనన్నారు. చెత్త పన్ను పేరుతో ప్రజల నుంచి ముక్కు పిండి వసూలు చేశారన్నారు. 2019లో అధికారంలోకి వచ్చిన సీఎం చంద్రబాబు చెత్త నుంచి సంపద సృష్టించేలా చర్యలు తీసుకున్నారన్నారు. మూలనపడిన చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలను వినియోగంలోకి తీసుకొచ్చారన్నారు. గ్రీన్ అంబాసిడర్ల చేత ఇంటింటి నుంచి తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరిస్తున్నారు. తడి చెత్తతో సేంద్రీయ ఎరువులు సేకరించి, రైతులకు విక్రయిస్తూ పంచాయతీలకు ఆదాయం మార్గం చూపారు. పొడి చెత్తను సైతం రీ సైక్లింగ్ చేస్తూ ఆదాయ వనరుగా మార్చారు.

**పొడి చెత్తకు నిత్యావసర వస్తువులు :** గ్రామాల్లో ఇంటింటి నుంచి ప్లాస్టిక్ బాటిళ్లు, కవర్లు, ప్యాకెట్లు, గాజు సీసాలు, పాత పేపర్లు, పుస్తకాలు, అట్టపెట్టెలు, నూనె డబ్బాలు, ఎలక్ట్రానిక్ వ్యర్థాలు, ఇనుము, స్టీల్, అల్యూమినియం వంటి పొడి చెత్త సేకరణకు స్వచ్ఛ రథాలను కూటమి ప్రభుత్వం ప్రారంభించిందని ఇన్చార్జి మంత్రి సవిత వెల్లడించారు. ఈ రథాల ద్వారా పొడి చెత్తను కేజీల రూపంలో తీసుకుని, వాటికి విలువ కట్టి, 20 రకాల నిత్యావసర వస్తువులను ప్రజలకు అందజేస్తున్నామన్నారు. కేజీ ప్లాస్టిక్ విలువను రూ.20లుగా నిర్ణయించామన్నారు. ఇళ్లలో పనికిరాని పొడి చెత్తకు విలువకట్టి నిత్యావసర వస్తువులు అందజేస్తున్నామన్నారు. చెత్తకు కూడా విలువ కట్టి, ఆదాయ వనరుగా మార్చిన ఘనత సీఎం చంద్రబాబుదేనన్నారు. అంతకుముందు స్వచ్ఛ రథాన్ని ఎమ్మెల్యే పుత్తా కృష్ణా చైతన్యరెడ్డి నడపగా, మంత్రి సవిత పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. సేకరించిన చెత్తకు మంత్రి సవిత నిత్యావసర వస్తువులు అందజేశారు. అనంతరం చెన్నూరు చెత్త నుంచి సంపద తయారీ కేంద్రంలో కలియ తిరిగారు. అక్కడ సేంద్రీయ ఎరువు తయారీ విధానాన్ని నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. కేంద్రం ఆవరణలో ఎమ్మెల్యే పుత్తా కృష్ణా చైతన్య రెడ్డితో కలిసి మొక్క నాటారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో స్థానికులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలు ఇవ్వని కూటమి ప్రభుత్వం

### -ప్రతినెల ఏదో ఒక కొత్త అంశంతో ప్రజలను పక్క ద్రోవ పట్టిస్తున్న కూటమి ప్రభుత్వం -వైకాపా నాయకులు



ప్రజాభూమి,పులివెందుల

రాష్ట్రంలో తిరుమల లడ్డు ప్రసాదం సమస్య తప్ప ఇక ఏ సమస్యలు లేనట్లు ఈ కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తోంది అని. లడ్డు కల్తీ జరగలేదన్న విషయమై దర్యాప్తు సంస్థలు నివేదికను కూడా సమర్పించడం జరిగిందని, రాష్ట్ర ప్రజలందరూ చూడడం జరిగింది అని వైకాపా బీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొట్లూరు సుదర్శన్, మున్సిపల్ కోఆప్షన్ నెంబర్ దాసరి చంద్రమౌళి, వైసిపి జిల్లా యువజన విభాగ కార్యదర్శి లక్ష్మిరెడ్డి, వైకాపా జిల్లా ప్రధాన కార్యదర్శి దేవర శ్రీనివాసలరెడ్డి లు అన్నారు. శనివారం వారు జగన్ క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రజలకు సంక్షేమ పథకాలు ఇవ్వకుండా ప్రతినెలా ఏదో ఒక కొత్త అంశంతో ముందుకు సాగుతోంది ఈ కూటమి ప్రభుత్వం అన్నారు.రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ మొండి చేయి చూపించింది దాని గురించి మాట్లాడే ధైర్యం కూటమి నాయకులకు ప్రభుత్వానికి లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వాటా ఎంత అనే విషయం కూడ కూటమి మాట్లాడే ధైర్యం లేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి19 నెలలవుతున్న ఇచ్చిన హామీలు నెరవే ర్చడంలో విఫలమైందన్నారు. నిరుద్యోగ భృతి ఇస్తామని ఇవ్వలేదు ఇంతవరకు ఇవ్వలేదు అన్నారు. నిరుద్యోగులు నిరుద్యోగ భృతి కోసం ఎదురుచూస్తున్నారు అన్నారు. ఆడబిడ్డ నిధి ప్రతినెలా 1500 ఇస్తామన్నారు ఇంతవరకు ఇవ్వలేదు అన్నారు. బీసీలకు సబ్ ప్లాన్ అన్నారు దాని ఊసే లేదు అన్నారు.బీసీలకు 50 సంవత్సరా లకే పెన్షన్ ఇస్తామన్నారు అది ఇవ్వలేదు అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి కొత్త పెన్షన్లు అటకెక్కాయి అన్నారు. ప్రతినెల ఏదో ఒక సమస్యను సృష్టించి ప్రజలను తప్పు దోవ పట్టించడమే కూటమి ఒక బ్రహ్మాస్త్రంగా పెట్టుకుంది ముందుకు సాగుతుందన్నారు.కూటమి అధికారం లోకి రావడానికి మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీలను త్వరగా పూర్తి చేయాలని,రాష్ట్ర ప్రజల సమస్య లను తీర్చాలని ప్రజల తరపున మా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాం అన్నారు. 19 నెలల నుండి నిలిచిపోయి న అభివృద్ధి పనులు అలాగే ఉన్నాయని వాటిని త్వరగా పూర్తి చేయాలన్నారు.

# కలియుగ దైవంతో పెట్టుకుంటే వైసీపి కి పుట్టగతులుండవ్



ప్రజాభూమి, రాజంపేట:

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యిని వినియోగించడం కోట్లాది మంది హిందువుల మనోభావాలను దెబ్బతీయడమేనని రాజంపేట జనసేన పార్టీ పార్లమెంటు సమన్వయకర్త అతికారి క్రిష్ణ మండిపడ్డారు. శనివారం రాజంపేటలోని మన్నూరు జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ తిరుమల లడ్డూ తయారీకి ఉపయోగించిన నెయ్యిలో వివిధ రకాల వెజిటబుల్ ఆయిల్ మరియు రసాయనాలు కలిపిన సింథటిక్ నెయ్యిని వాడారని సీబీఐ నేతృత్వంలోని ప్రత్యేక దర్యాప్తు బృందం (సాఐట) నివేదిక స్పష్టం చేసిందని ఆయన పేర్కొన్నారు. కల్తీ జరిగినట్లు స్పష్టమైన ఆధారాలు ఉన్నప్పటికీ, వైసీపీ నాయకులు బుకాయిస్తూ దుష్ప్రచారం చేయడం సిగ్గుచేటని ఆయన విమర్శించారు. అప్పటి టీటీడీ బోర్డు నిబంధనలను సడలించి తక్కువ ధరకే నెయ్యిని కొనుగోలు చేయడం వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని ఆరోపించారు. ఇప్పటికైనా వైసీపీ శ్రేణులు బుద్ధి తెచ్చుకుని హిందూ సాంప్రదాయాలను గౌరవిస్తూ చేసిన తప్పును ఒప్పుకుని వేంకటేశ్వరస్వామి భక్తులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కలియుగ దైవమైన వేంకటేశ్వరస్వామితో పెట్టుకుంటే పుట్టగతులుండవని హెచ్చరించారు. సనాతన ధర్మ పరిరక్షణ కోసం ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేపట్టిన పోరాటం ధర్మబద్ధమైనదని, భక్తుల నమ్మకాన్ని కాపాడటమే జనసేన లక్ష్యమని అతికారి క్రిష్ణ తెలిపారు. పవిత్రమైన తిరుమల ప్రసాదాన్ని కల్తీ చేసి పాపానికి ఒడిగట్టిన దోషులను కూటమి ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టదని, దోషులు ఎంతటి వారైనా చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో రాజంపేట నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా రోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

### పలుచోట్ల ఆశ్రమాల్లో అంధులకు, వృద్దులకు అన్నదానం



ప్రజాభూమి,పులివెందుల టౌన్

వైఎస్ఆర్సిపి యువనేత రాష్ట్ర వైఎస్ఆర్సిపి ప్రధాన కార్యదర్శి ఎస్ వి సతీష్ కుమార్ రెడ్డి కుమారుడు రోహన్ నాగిరెడ్డి జన్మదిన వేడుకలను పులివెందుల పట్టణంలో ఘనంగా నిర్వహించారు వైఎస్ఆర్సిపి 20వ వార్డ్ యూత్ నాయకుడు పెనుగొండ తరుణ్ చిన్న ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు పట్టణంలోని శ్రీనివాస హాల్ సమీపంలో ఉన్న వీరనారాయణ స్వామి అంధుల ఆశ్రమంలో. కేక్ కట్ చేసి అంధు లకు వృద్ధులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అలాగే పలు ప్రాంతాల్లో ఉన్న వృద్ధుల ఆశ్రమాలలో అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోహన్ నాగిరెడ్డి ఇలాంటి పుట్టినరోజులు మరిన్ని జరుపుకోవాలని దేవుని ప్రార్థిస్తున్నామన్నారు. రాబోవు కాలంలో వైఎస్ఆర్సిపి కూడా యువతకు పదవులు ఇవ్వడం జరుగుతుందన్నారు. వైఎస్ ఆర్సిపి బలోపేతం కావడానికి యువత ఎంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి కార్యకర్తలు పాల్గొన్నారు

# దళితులపై దాడికి పాల్పడినవారిపై కఠిన చర్యలు తీసుకువాలి



ప్రజాభూమి, సిద్దవటం:

సిద్ధవటం మండలం, పెద్దపల్లి రెవెన్యూ గ్రామం సర్వే నంబర్ 937 లోని భూమిలో ఏళ్ల తరబడి మేము సాగు చేసుకుంటు న్నామని. గ్రీన్ హైవే పేరుతో మా భూములు కొంత మంది కబ్జా కోరులు కబ్జా చేయటం మొదలు పెట్టారని. వారు ఫోర్జరీ సంతకాలతో పట్టాలు పుట్టించుకుని కరోనా సమయంలో కోర్ట్ నుండి ఎక్సపార్టీ డిగ్రీలు తెచ్చుకున్నారని. దళితులు ఆవేదన వ్యక్తం చేశారు. వారికి ఫీల్డ్ పైకి పోయే ధైర్యం లేక రాజకీయ నాయకులతో చేతులు కలిపి దౌర్జన్యానికి దిగుతున్నారని అన్నారు. కబ్జా దారులను ఆపడానికి మేము హై కోర్ట్ నుండి స్టేటస్ కో ఆర్డర్ కూడా తెచ్చుకున్నాము. అయినా కూడా వారు జేసీబీ, హిట్టాచ్చి యంత్రాలు పెట్టి పనులు చేస్తుంటే ఆపమని చెప్పినందుకు దళిత మహిళలు అని చూడకుండా మా పైన వాసు దేవరెడ్డి మరియు వాళ్ళ వర్కర్స్ దాడికి పాల్పడి, దూషణలు చేశారు. కావున దయచేసి మాకు న్యాయం చేయాలనీ, కోర్ట్ ఆర్డర్ ఉన్న భూమిలోకి ప్రవేశించిన వారి వాహనాలు సీజ్ చేసి, వారి పైన కఠిన చర్యలు తీసుకోవాలని దళితులు పోలీసు వారిని అభ్యర్థించారు.

# వైభవంగా శ్రీ రంగనాథుని బ్రహ్మారథోత్సవం

### శ్రీ రంగనాథ స్వామి. గోవిందా..గోవిందా..


### రథోత్సవంలో భారీగా పాల్గొన్న భక్తులు



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పట్టణంలోని పూలంగళ్ల సర్కిల్ వద్ద ఒకటవ తేదీ నుంచి 9వ తేదీ వరకు జరుగుతున్న శ్రీరంగనాథ స్వామి బ్రహ్మోత్సవా లలో భాగంగా శనివారం బ్రహ్మర థోత్సవం వైభవంగా నిర్వహించా రు. రంగనాథ స్వామి ఆలయ అర్చకులు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీరంగనాథస్వామి ఉత్సవ విగ్రహా లకు ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహిం చారు అనంతరం ఉత్సవ విగ్రహాలను రథంపై ఏర్పాటు చేశారు. ముందుగా మేదం వంశీయులు, చల్లా వంశీయులు ఆనవాయితీ ప్రకారం శ్రీదేవి భూదేవి సమేత రంగనాథ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ రంగనాథ స్వామి గోవిందా గోవిందా అంటూ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. అనం తరం బ్రహ్మరథోత్సవం పులివెందుల పురవీధుల గుండా సాగింది. శ్రీ రంగనాథుని బ్రహ్మరథోత్సవాన్ని లాగేందుకు భక్తులు పోటీపడ్డారు.భక్తులు రథాన్ని లాగడం ద్వారా తమ మొక్కులు తీరుతాయని ప్రజల నమ్మకం. రథం చక్రాల కింద గుమ్మడికాయ లను ఉంచి కొందరు భక్తులు మొక్కులు తీర్చుకు న్నారు. ఈ బ్రహ్మరథోత్సవంలో నిర్వహించిన కోలాటాలు పలువురుని ఆకట్టుకున్నాయి. పులివెందుల తేరు తిరుణాల అంటే ప్రసిద్ధి ఈ పేరు తిరునాళ్లకు చుట్టుపక్కల గ్రామాలతో పాటు జిల్లాలు, ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారు. సాయంత్రం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ రంగనాథ స్వామి ముత్యాల పందిరి వాహనంలో భక్తులకు దర్శనమిచ్చారు.

## శ్రీరంగనాథ స్వామి దర్శించుకున్న ప్రముఖులు



పులివెందుల పట్టణంలోని పూలంగళ్ల సర్కిల్ వద్ద బ్రహ్మోత్సవాలలో భాగంగా నిర్వహించిన బ్రహ్మ రథోత్సవానికి పులివెందుల మెజిస్ట్రేట్ చంద్రశేఖర్ రెడ్డి, మున్సిపాల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి,మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, శాసనమండలి సభ్యు లు రాంగోపాల్ రెడ్డి సతీమణి ఉమాదేవి, పట్టణ వైకాపా కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి, కౌన్సిలర్ కోడి రమణ, కిషోర్, కోఆప్షన్ మెంబర్ చంద్రమౌళి, అంకాలమ్మ తల్లి ఆలయ చైర్మన్ ప్రసాద్,అర్బన్ సీఐ సీతారామిరెడ్డి లు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఈవో రమణ, ఆలయ కమిటీ మెంబర్ మాధవాచారి లు వారిని దుశ్శాలవాతో ఘనంగా సత్కరించారు.

# ఆజ్ యాత్రికులకు ఉచిత వైద్య పరీక్షలు

### - ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కే నాగరాజు



ప్రజా భూమి,కడప సిటీ :

కడప జిల్లా వైద్యాధికారి కార్య లయము నుండి శనివారం వి డుదల చేసిన ప్రత్యేక ప్రకటన ద్వారా జిల్లా నుండి హాజయాత్రాకు వెళ్ళు యాత్రికులకు ఈ నెల 11 12 13 వ తారీకుల లో రిమ్స్ ప్రభుత్వ హాస్పటల్ నందు ప్రత్యేక వైద్య విభాగా న్ని ఏర్పాటు చేసి నారు. ఈ విభాగంలో ప్రత్యేక వైద్యులు చేత యాత్రికులకు గుండె ఊ పిరితిత్తులకు,కంటి సంబంధిం చిన వైద్య పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన టీకా లు ఉచితముగా అందిస్తారు అని అన్నారు. ఈ నెల 14వ తారీఖున పాత రిమ్స్ హాస్ప టల్ ఆవరణలో గల యు పి హెచ్ సిలో కూడా హాజ్ యా త్రికులకు ఉచిత వ్యాక్సిన్లు ఇవ్వబడును అన్నారు. ఈ అవకాశాన్ని హజ్ యాత్రికుల శీఅందరూ సద్వినియోగంచే సుకోవాలని డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ కే నాగరాజు తెలిపారు.

# గురుకుల భోజన నాణ్యతపై ఫుడ్ కమిషనర్ తనిఖీ



ప్రజా భూమి తొండూరు:

తొండూరు మండల కేంద్రంలో అంబేద్కర్ గురుకుల పాఠశాలను రాష్ట్ర ఫుడ్ కమిషనర్ విజయ ప్రతాప్ రెడ్డి శనివారం ఉదయం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం, అల్పాహారం, తాగునీరు, వంటగది నిర్వహణ తదితర అంశాలను ఆయన సమగ్రంగా పరిశీలించారు. గురుకులంలో విద్యార్థులకు అందిస్తున్న భోజన నాణ్యత, మెనూ పాటింపు, వంట సామగ్రి నిల్వ, శుభ్రత వంటి అంశాలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. అలాగే విద్యార్థులతో మాట్లాడి భోజనం నాణ్య తపై వారి అభిప్రాయాలను తెలు సుకున్నారు. వంటగది, స్టోర్ రూమ్, డైనింగ్ హాల్‌ను పరిశీ లించిన విజయ ప్రతాప్ రెడ్డి, పోషకాహారం అందించడం అత్యంత కీలక మని అన్నారు. విద్యార్థులకు ఆరోగ్యకరమైన ఆహారం అందేలా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గురుకుల ప్రిన్సిపాల్, వంట సిబ్బంది, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.




# ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న టిప్పర్

### ఒకరికి తీవ్ర గాయాలు, ఆస్పత్రికి తరలింపు




ప్రజాభూమి,పులివెందుల

పట్టణంలోని పార్నపల్లి రింగ్ రోడ్ లో ద్విచక్ర వాహనాన్ని టిప్పర్ ఢీకొనడంతో ఒక వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన పులివెందుల పట్టణంలో చోటుచేసుకుంది. పులివెందుల పట్టణానికి చెందిన రవికుమార్ స్థానిక కోతి సమాధి సమీపంలో ఉన్న రాయల్ ఫంక్షన్ హాల్ లో పనిచేసేవాడు. ఆయన విధులకు వెళుతున్న సమయంలో బ్రాహ్మణ పల్లె వైపు నుంచి వస్తున్న టిప్పర్ ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టి కొంచెం దూరం ఈర్చుకొని వెళ్ళింది. ఈ ఘటనలో రవికుమార్ కు తీవ్ర గాయాలయ్యాయి. టిప్పర్ కింద పడిన ద్విచక్ర వాహనం నుజ్జునుజ్జ యింది. ఈ విషయం తెలుసుకున్న స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు.దీంతో సీఐ హాజీవలి సంఘటనా స్థలానికి చేరుకొని గాయపడి న రవికుమార్ ను ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో రవికుమార్ ప్రథమ చికిత్స నిర్వహిం చి మెరుగైన వైద్యం కోసం వేలూరు ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు.ఈ సంఘట నపై బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనున్నట్లు సీఐ హాజివల్లి తెలిపారు.

# భద్రావతి భావనారాయణ సమేత సీతారాముల స్వాములకు విశేష పూజలు



ప్రజాభూమి, సిద్దవటం: మండలంలోని మాధవరం-1 గ్రామంలో వెలసిన శ్రీ భద్రావతి భావనారాయణ సమేత సీతారాముల దేవస్థానంలో శనివారం ఘనంగా స్వామివారికి అత్యంత భక్తిశ్రద్ధలతో పంచామృత అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమంలో పాల్గొని కాయ కర్పూరం సమర్పించారు. ఈ విశేష అభిషేక కార్యక్రమానికి ఉభయదాతలుగా మేరువ ఆళ్ళయ్యగారి కోదండ రామయ్య వారి కుమారులు పెద్ద సుబ్బనరసింహులు మరియు చిన్న సుబ్బనరసింహులు వ్యవహరించారు. ప్రతి శనివారం నిర్వహించే ఈ అభిషేక కార్యక్రమాలకు నిరంతరం ఆర్థికంగా, భౌతికంగా సహకరిస్తున్న మేరువ కుటుంబ సభ్యులకు ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని భక్తుయ్ మరియు కమిటీ సభ్యులు బోగా కుమార్, పుత్తా శ్రీనివాసులు, మేరువ ఆదినారాయణ, మేరువ కుమార్ , వర్ది రాము తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం



ప్రజాభూమి, సిద్దవటం: శ్రీశైల దక్షిణ ముఖద్వారంగా పేరుగాంచిన మండలంలోని జ్యోతి సిద్దేశ్వర ఆలయ ప్రాంగణంలో శుక్రవారం రాత్రి శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామివారి ఉత్సవమూర్తుల విగ్రహాలకు కళ్యాణ మహోత్సవం సందర్భంగా గణపతి పూజ, పుణ్యాహవాచనం, జిలకర బెల్లం, మాంగళ్యధారణ, ముత్యాల తలంబ్రాలు, బ్రహ్మ ముళ్ళు వంటి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్వామి వారి కళ్యాణంలో అన్నమయ్య జిల్లా బిజెపి అధ్యక్షులు సాయి లోకేష్ పాల్గొని తీర్థ ప్రసాదాల స్వీకరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీశైల దక్షిణముఖద్వారంగా పేరుగాంచిన జ్యోతి సిద్దేశ్వర ఆలయ అభివృద్ధి కొరకై త్వరలో పనులు మొదలు పెడతామని, రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ పథకాలు రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వానికే సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పలువురు భక్తులు, శ్రీశైల దేవస్థాన ఆలయ సూపర్డెంట్ నాగేశ్వరరావు, బిజెపి నేతలు పాల్గొన్నారు.

# ప్రైవేటు స్కూళ్లలో ఉచిత ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల



ప్రజాభూమి,పులివెందుల టౌన్

విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రైవేటు స్కూళ్లలో పేద, వెనుకబడిన వర్గాల పిల్లలకు ఒకటో తరగతిలో 25 శాతం సీట్లు ఫ్రీగా కేటాయించేందుకు నోటిఫికేషన్ విడుదలైనట్లు ఎంఈఓ 2 రామానా యుడు తెలియజేశారు. 2026 -27 సంవత్సరానికి సంబంధించి ఒకటవ తరగతిలో ప్రవేశానికి షెడ్యూల్ విడుదలైందని,అర్హులైనవారు ఫిబ్రవరి 20 నుంచి మార్చి 10 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు న్నారు. మార్చి 25న లాటరీ విధానంలో విద్యార్థు లకు సీట్లు కేటాయిస్తారని,అనాథలు, దివ్యాంగు లు, హెచ్ఐవి బాధితులు, ఎస్టి,ఎస్సి, బిసి లకు రిజర్వేషన్ల ప్రకారం సీట్లు కేటాయించడం జరుగు తుందన్నారు.కావున ఈ అవకాశాన్ని పేద విద్యార్థు ల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

ప్రజాభూమి
తిరుపతి,చిత్తూరు 8
ఆదివారం 08 ఫిబ్రవరి 2025

# 15న టిటిడి ఆధ్వర్యంలో మహాశివరాత్రి ఆధ్యాత్మిక వైభవమ్


ప్రజాభూమి ప్రతినిధి,తిరుమల:
టిటిడి ఆధ్వర్యంలో ఫిబ్రవరి 15వ తేదీన మహాశివరాత్రి సందర్భంగా తిరుపతిలోని మహతి కళాక్షేత్రం, కపిలతీర్థం, అన్నమాచార్య కళామందిరం, రామచంద్ర పుష్కరిణిలలో మహాశివరాత్రి ఆధ్యాత్మిక వైభవమ్ ను సాయంత్రం 06 గం.ల నుండి అర్ధరాత్రి 12 గం.ల వరకు నిర్వహించనుంది. ఆధ్యాత్మిక, సాంస్కృతిక, ధార్మిక కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నారు. ఈ సందర్భంగా హెచ్ డి పి పి, ఎస్వీ సంగీత నృత్య కళాశాల ఆధ్వర్యంలో పలు ఆధ్యాత్మిక, సాంస్కృతిక, ధార్మిక కార్యక్రమాలు జరుగనున్నాయి. పూర్వ కాలంలో మహాశివరాత్రి సందర్భంగా సనాతన హిందూ ధర్మ సంప్రదాయంలో భాగంగా భక్తులు ఆలయాలకు చేరుకుని రాత్రంతా భజనలు, హరికథలు తదితర భక్తి కార్యక్రమాలతో జాగరణ చేసేవారు. ప్రస్తుతం అదే పంథాలో భక్తులను సంప్రదాయ పద్ధతిలో భక్తి మార్గం వైపు నడిపించేందుకు తిరుపతిలోని సదరు కేంద్రాలలో భక్తి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. భక్తులందరూ విచ్చేసి పరమ శివుని అనుగ్రహం పొందాలని కోరడమైనది. లింగోద్భవ సమయానంతరం భక్తాదులకందరికి ప్రసాద వితరణ చేయనున్నారు. తిరుపతి మహతి క్షేత్రంలో ఎం. సరళ బృందంచే శివస్తోత్ర పారాయణం, జి. ప్రభాకర్ శర్మచే పురాణ ప్రవచనం, సి. హరనాథ్ నేతృత్వంలో మోహినీ భస్మాసుర నృత్య రూపకం, జయంతి సావిత్రి ఆధ్వర్యంలో భక్త శిరియాళ హరికథ, సంప్రదాయ పాఠశాల విద్యార్థినులు ఆధ్వర్యంలో శివ భజనామృతం చేపడుతారు. కపిలతీర్థంలో వి. ప్రసన్న లక్ష్మీ బృందంచే శివస్తోత్ర పారాయణం, ఆముదాల మురళి ఆధ్వర్యంలో పురాణ ప్రవచనం, సి. హెచ్. జగదీష్ ఆధ్వర్యంలో లింగోద్భవ వైభవం నృత్య రూపకం, వై. వేంకటేశ్వర్లుచే సతీ తులసి హరికథ, సంప్రదాయ పాఠశాల విద్యార్థినులు ఆధ్వర్యంలో శివ భజనామృతం చేపట్టనున్నారు. అన్నమాచార్య కళామందిరంలో జి. ఇందిరారాణి బృందంచే శివస్తోత్ర పారాయణం, వి. నిర్మలా బాయ్ చే పురాణ ప్రవచనం, సి.హెచ్. అజయ్ కుమార్ బృందంచే పార్వతి పరిణయం నృత్య రూపకం, జె. కృష్ణ కుమారి చే పార్వతి పరిణయం హరికథ, సంప్రదాయ పాఠశాల విద్యార్థినులుచే శివ భజనామృతం కార్యక్రమాలను చేపడుతారు. రామచంద్ర పుష్కరిణిలో జె. రాజకుమారి బృందంచే శివస్తోత్ర పారాయణం, కె. నారాయణ రావు చే పురాణ ప్రవచనం, సి. సాయి కిషోర్ బోస్ ఆధ్వర్యంలో శివ లీలలు నృత్య రూపకం, ఎం. రాముడు ఆధ్వర్యంలో భక్త కన్నప్ప హరికథ, సంప్రదాయ పాఠశాల విద్యార్థినులుచే శివ భజనామృతం నిర్వహిస్తారు.

## చంద్రగిరి కైలాస ధామంకుకస్తూరమ్మ 1 లక్ష రూపాయలు విరాళం ..!



ప్రజా భూమి ప్రతినిధి ,చంద్రగిరి:
చంద్రగిరిలో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కైలాస ధామం నిర్మాణానికి దాతలు విరాళాలు అందిస్తున్నారు. ఇందులో భాగంగా చంద్రగిరి మండలం మల్లయ్యపల్లి గ్రామానికి చెందిన కీ.శే. శంకరయ్య భార్య కస్తూరమ్మ చంద్రగిరి పట్టణంలో నిర్మిస్తున్న కైలాస ధామంకు 1 లక్ష రూపాయలు విరాళం ప్రకటించారు. విరాళం డబ్బులను ఎమ్మెల్యే పులివర్తి నాని కి అందజేశారు. అందజేసిన దాత కస్తూరమ్మకు ఎమ్మెల్యే మరియు కైలాస ధామం కమిటీ సభ్యులు ధన్యవాదాలుతెలిపినత్తరించారు.

## సీఎం సహాయనిధి 2 లక్షలు చెక్కును గంగపల్లి దేవకి కి అందజేసిన ఎమ్మెల్యే పులివర్తి నాని..!



ప్రజాభూమి ప్రతినిధి చంద్రగిరి:
చంద్రగిరి పట్టణం, కావమ్మ గుడి వీధికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు కీ శే. గంగపల్లి భాస్కర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వం ద్వారా సీఎం రిలీఫ్ ఫండ్ 2 లక్షల రూపాయలు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. ఆ చెక్కును గంగపల్లి దేవకి కి ఎమ్మెల్యే పులివర్తి నాని అందజేశారు. ఈ సందర్భంగా గంగపల్లి దేవకి మాట్లాడుతూ కష్టకాలంలో మా కుటుంబాన్ని ఆదుకొన్నందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి , ఎమ్మెల్యే పులివర్తి నానిప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

### జనవాణి కార్యక్రమానికి 53 వినతులు..!



ప్రజా భూమి ప్రతినిధి,చంద్రగిరి:
ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు శనివారం తన కార్యాలయంలో నిర్వహించిన జనవాణి కార్యక్రమానికి 53 వినతులు అందాయి. ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. నాదార్ కులాన్ని బిసిల్లో చేర్చాలని ఆ సంఘం ప్రతినిధులు ఎమ్మెల్యేకి విన్నవించారు. అలాగే అంగప్రదక్షిణ టోకెన్లను స్థానికులకు కనీసం 250 కేటాయించాలని అంగప్రదక్షిణ భక్త బృందం కోరారు. కాగా వివిధ శాఖలకు సంబంధించి వచ్చిన వినతుల్లో కార్పొరేషన్ ఇంజినీరింగ్ విభాగానికి సంబంధించి పదిహేను వినతులు వచ్చాయి. రెవెన్యూ కు సంబంధించి ఎనిమిది, పెన్షన్ లకు సంబంధించి పదముడు, కార్పొరేషన్ కమిషనర్ కు నాలుగు, కలెక్టర్ కు రెండు, కార్పొరేషన్ ప్రణాళిక విభాగం కు సంబంధించి రెండు, టీటీడీకి సంబంధించి ఒకటి, చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ కు ఒకటి, బిసి సంక్షేమ శాఖకు సంబంధించి ఒకటి, పోలీసు శాఖకు సంబంధించి నాలుగు, స్కిల్ డెవలప్మెంట్ కు సంబంధించి ఒక వినతి అందాయి. ప్రజల సమస్యల పరిష్కారం కోసం జనవాణి కార్యక్రమాన్ని జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నిర్వహిస్తున్నారని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. ప్రజలు జనవాణిలో తమ సమస్యలను విన్నవించుకోవాలని ఆయన కోరారు. వివిధ శాఖల అధికారులు, జనసేన నాయకులు పాల్గొన్నారు.

# శ్రీమాన్ వేటూరి ప్రభాకర్ శాస్త్రి ప్రజ్ఞా ప్రభాకరుడు -డా. ధూళిపాళ ప్రభాకర కృష్ణమూర్తి

## ఘనంగా శ్రీమాన్ వేటూరి ప్రభాకరశాస్త్రి 138వ జయంతి



ప్రజాభూమి ప్రతినిధి,తిరుమల:
శ్రీమాన్ వేటూరి ప్రభాకర్ శాస్త్రి ప్రజ్ఞా ప్రభాకరుడని, యోగ మార్గాన్ని అనుసరించారని టిటిడి పురాణేతిహాస ప్రాజెక్ట్ ప్రత్యేకాధికారి డా. ధూళిపాళ ప్రభాకర కృష్ణమూర్తి అన్నారు. వేటూరి వారికి యోగబలం, సంకల్ప బలం మూలంగా ఇన్ని రచనలు చేయగలిగారని, ఎన్నో పరిశోధనా గ్రంథాలను పరిష్కరించారని ప్రశంసించారు. శ్రీమాన్ వేటూరి ప్రభాకర్ శాస్త్రి 138వ జయంతి సందర్భంగా శనివారం ఉదయం తిరుపతి అన్నమాచార్య కళామందిరంలో సాహితీ సదస్సు నిర్వహించారు. అనంతరం బహుముఖ ప్రజ్ఞాశాలి బ్రహ్మశ్రీ వేటూరి ప్రభాకర శాస్త్రి అనే అంశంపై హైదరాబాద్ విశ్వవిద్యాలయం విశ్రాంతాచార్యులు ఆచార్య రేమళ్ళ వేంకటరామకృష్ణ శాస్త్రి మాట్లాడారు. వేటూరి వారు శాసన పరిశోధకులుగా, సాహిత్య పరిశోధకులుగా, భాషావేత్తగా, యోగి సత్యమునిగా, కవిగా, పండితునిగా తన బహుముఖ ప్రజ్ఞను చాటారని తెలియజేశారు. అటు తర్వాత, తాళ్ళపాక కవుల సాహిత్య ఉద్ధరణలో వేటూరి వారి కృషి అనే అంశంపై శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయం ప్రాచ్య పరిశోధనా సంస్థ ప్రతినిధి డా. టి. రాజశేఖర్ మాట్లాడారు. వేటూరి వారి కరస్పర్శ తగలనిదే అన్నమాచార్యుల సంకీర్తనలు వెలుగులోకి రాలేదని, తొలి తెలుగు కవయిత్రి తాళ్ళపాక తిమ్మక్క కూడా వేటూరి వారి ద్వారానే వెలుగులోకి వచ్చారన్నారు. తాళ్ళపాక వాఙ్మయాన్ని సంపూర్ణంగా వెలుగులోకి తీసుకురావాలని సంకల్ప బలంతో పనిచేశారని కొనియాడారు. వేటూరి వారు టీటీడీకి అందించిన సేవలు, శ్రీ తాళ్ళ పాక అన్నమాచార్యులు శ్రీ వేంకటేశ్వర స్వామి పై రచించిన కీర్తనలు వెలుగులోకి తేవడానికి చేసిన పరిశోధనల గురించి వక్తలు గుర్తు చేసుకున్నారు. ముందుగా అన్నమాచార్య కళామందిరంలో శ్రీమాన్ వేటూరి ప్రభాకర శాస్త్రి చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించి సాహితీ సదస్సును ప్రారంభించారు. అంతకుముందు, శ్రీమాన్ వేటూరి ప్రభాకరశాస్త్రి 138వ జయంతి సందర్భంగా శనివారం శ్వేత భవనం ఎదురుగా, టీటీడీ ప్రాచ్య కళాశాలలో ఉన్న వేటూరి విగ్రహాలకు అన్నమాచార్య ప్రాజెక్ట్ స్పెషల్ ఆఫీసర్ డా. మేడసాని మోహన్, ఎస్వీ ఓరియంటల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డా. సీతారామారావు, అన్నమాచార్య ప్రాజెక్ట్ డైరెక్టర్ డా. సి. లత, అధ్యాపకులు పుష్పమాలలు సమర్పించారు.

# స్ఫూర్తిగా పనిచేయాలి -జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

### 24 గంటల వ్యవధిలో 5555-ఈ- సైకిల్ పంపిణీ కార్యక్రమం నందు డిఆర్డిఏ సిబ్బంది మంచి ప్రతిభ కనబరచినందులకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఈరోజు సిబ్బందికి ప్రశంస పత్రాలు పంపిణీ



ప్రజాభూమి ప్రతినిధి, చిత్తూరు:
కుప్పం పట్టణాన్ని గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డులు ఎక్కించేలా 24 గంటలు వ్యవధిలో5555 ఈ- సైకిల్ పంపిణీ సిబ్బంది ఇదే స్ఫూర్తితో మరిన్ని పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. శనివారం జిల్లా సచివాలయంలోని ఐఆజా ప్రత్యేక సమావేశ మందిరములో డి ఆర్ డి ఏ సిబ్బందికి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రాలు పంపిణీ కార్యక్రమంలో పి డి శ్రీదేవి, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శాఖ సిబ్బంది జిల్లాలో సాంఘిక సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఈమోటా రాడ్స్ పరిశ్రమ ఒప్పందం మేరకు కుప్పం ప్రాంతంలో ఈ సైకిల్ ను ప్రవేశ పెట్టడం జరిగిందని, ఈ-సైకిళ్లను పంపిణీ చేసి గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించడం గర్వకారణంగా నిలిచామని, ప్రజలకు పర్యావరణహిత రవాణా సాధనాలను అందించడమే లక్ష్యంగా చేపట్టిన ఈ కార్యక్రమం విజయవంతంగా పూర్తి కావడం ద్వారా జిల్లా స్థాయిలో ఒక చారిత్రాత్మక ఘనత సాధించబడిందని, ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది సమన్వయంతో అహర్నిశలు కృషి చేయడం వల్లే ఈ అరుదైన రికార్డు సాధ్యమైంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంతోషం వ్యక్తపరచడం జరిగింది. మీ అందరి సహకారంతో జిల్లా అంతట అర్హత కలిగిన పర్యావరణహితముగా రాయితీపై 5555 ఈ సైకిళ్లు, ప్రత్యేక కౌంటర్ల ద్వారా, అన్ని శాఖల సహకారంతో కార్యక్రమాలను దిగ్విజయంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఇదే స్ఫూర్తితో, స్వచ్ఛంద కార్యక్రమాలు, ముస్తాబు కార్యక్రమం, మహిళల జీవన ప్రమాణాలు పెంచే విధంగా, ఎస్సీ ఎస్టీ వర్గాలను ఆర్థికంగా అభివృద్ధి చేయడానికి, మహిళా సంఘాలను బలోపేతం చేయడానికి మీరందరూ కలికట్టుగా కృషి చేయాలని తెలిపారు. సంఘ సభ్యులకు స్థిరమైన జీవనోపాధిని కల్పించడం, వ్యవసాయ, వ్యవసాయేతర రంగాలకు సంబంధించి మహిళా రైతులను ప్రోత్సహించడంలో మీరు కృషి చేయాలని తెలిపారు. సైకిల్ పంపిణీ సమయంలో అన్ని కౌంటర్లు ఎలాంటి పొరపాట్లు జరగకుండా ప్రతి ఒక్కరూ చక్కగా పనిచేశారని సిబ్బందిని ప్రశంసించారు. అనంతరం జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా వివిధ మండలాలకు సంబంధించిన ఆయా విజయ లకుప్రశంసా పత్రాలు అందజేశారు.

## స్వర్గీయ ముద్దు కృష్ణమకు నివాళులు



ప్రజాభూమిప్రతినిధి - నగరి
స్వర్గీయ ముద్దు కృష్ణమకు నివాళులు దివంగత ఎమ్మెల్సీ, మాజీ మంత్రి గాలి ముద్దుకృష్ణమ నాయుడు 8వ వర్ధంతి సందర్భంగా శనివారం నగరి బస్టాండ్ సర్కిల్ వద్ద ముద్దుకృష్ణమనాయుడు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నగరి ఎమ్మెల్యే గాలి భానుప్ర



కాశ్ మాట్లాడుతూ తన తండ్రి ముద్దు కృష్ణమ్మ ఆశయాలే తన ఆదుగుజాద లని పేర్కొన్నారు ఆయన చూపిన మార్గంలో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుంటూ ప్రజలకు అందుబా టులో ఉంటూ ముందుకు సాగుతా నని అన్నారు నగరి ప్రజల గుండెల్లో పదిలమైన స్థానాన్ని ఆయన క్రైవం చేసుకున్నారన్నారు ఆ ఆశీస్సులే నేడు ఎమ్మెల్యేగా మీకు సేవలందించే అవకాశాన్ని కల్పించిందన్నారు. అనంతరం అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు బాలాజీ. రాష్ట్ర తెలుగు మహిళ అధికార ప్రతినిధి మీరా. నగరి టిడిపి పట్టణ అధ్యక్షులు గుణశేఖర్. కార్యదర్శి శ్రీనివాసన్.నగరి నియోజకవర్గ జాతీయ కాపు సంఘం అధ్యక్షులు ఎన్ వి బాబు.టిడిపి సీనియర్ నాయకులు. కృష్ణారెడ్డి. సురేష్ నాయుడు. నారాయణస్వామి నాయుడు. రూరల్ పార్టీ అధ్యక్షులు జవహర్ రెడ్డి. సోమ సుందరం.శేఖర్.వాసునాయుడు. వెంకటరత్నం. శ్రీనివాసులు. గుణ.చిట్టి.శ్రీధర్.నవీం.సుశీల్ . ఆకుల అశోక్ .కోమల. సైదలి.దావీద్ రాజా.మనీ. ఏ అశోక్.గణేష్.వెంకీ.అరుల్. నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ముద్దు కృష్ణమ నాయుడు వర్ధంతి వేడుకలు



ప్రజాభూమిప్రతినిధి - నగరి
నిండ్ర మాజీ మంత్రి దివంగత నేత గాలి ముద్దుకృష్ణమనాయుడు ఎనిమిదవ వర్ధంతి వేడుకలు శనివారం మండల కేంద్రమైన నిండ్రలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు ఎమ్మెల్యేగా మంత్రిగా ప్రజలకు ఆయన చేసిన సేవలను కొనియాడారు అనంతరం పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో శ్రీశైలం ట్రస్ట్ బోర్డ్ మాజీ చైర్మన్ చక్రపాణి రెడ్డి .ఎంపీపీ భాస్కర్ రెడ్డి. నిండ్ర పిఎసిఎస్ చైర్మన్ మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వరరావు .నాయకులు రవి నాయుడు .వెంకటేష్ నాయుడు .విజయ్ కుమార్. వెంకటేష్ రెడ్డి .నాగభూషణం రాజు .నెట్టేరి మురళి బాబు యాదవ్. చిట్టి బాబు . మనోహర్ నాయుడు .భాస్కర్ . విజయ్ కుమార్ నాయుడు దొర స్వామి నాయుడు. జగన్ .గాలి రమేష్ నాయుడు. రమేష్, ప్రకాష్, రఘురాం .రవికుమార్. తదితరులు పాల్గొన్నారు

## శనివారం నో బ్యాగ్ డే

### బొమ్మతో అనుకరణ-వినూత్న బోధన



ప్రజా భూమి ప్రతినిధి: తొట్టంబేడు
మండలం లో శనివారం నో బ్యాగ్ డే సందర్భంగా దిగువ సాంబయ్య పాళెం ఫౌండేషన్ స్కూల్ లో ప్రధానోపా ధ్యాయులు కయ్యూరు బాలసుబ్ర మణ్యం మాట్లాడే బొమ్మతో వివిధ రకాల జంతువులు, పక్షులు,వాహ నాలు ధ్వనులను ,గేయాలను అనుకరిస్తూ విద్యార్థులకు వినూత్న రీతిలో బోధన చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంట్రిలాక్విజం అనేది విభిన్నమైన కళ అని దాని ద్వారా విద్యార్థులకు ప్రత్యక్షంగా ప్రదర్శన చేయడం వలన వారిలో సృజనాత్మ కత అభివృద్ధి చెందుతుందని అన్నారు.అనంతరం పిల్లలు బంక మట్టితో వివిధ ఆకృతులలో బొమ్మలు తయారు చేసారు.రోజంతా ఉల్లాసంగా గడిపారు

## తిరుపతిలో గంజాయి కలకలం

### ఒడిశా రాష్ట్రానికి చెందిన వ్యక్తి అరెస్ట్

### 3.5 కేజీల గంజాయి, మోటార్ సైకిల్ స్వాధీనం




ప్రజాభూమి ప్రతినిధి నేర విభాగం తిరుపతి
ఒడిసా రాష్ట్రానికి చెందిన తిరుపతి నివాసి ఎం ఆర్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఉప్పరపల్లి పాత వాటర్ ట్యాంక్ సమీపంలో గంజాయి విక్రయం జరుగుతున్నట్లు పోలీసులకు ఖచ్చితమైన సమాచారం అందడంతో అప్రమత్తమైన పోలీసులు రైడ్ చేయగా ఒడిశా రాష్ట్రానికి చెందిన వ్యక్తిని అరెస్ట్ చేసిన పోలీసులు.తిరుపతి రూరల్ ఎంఆర్ పల్లి పోలీస్ స్టేషన్ సిఐ టి చిన్న గోవిందు తెలిపిన వివరాల మేరకు,7వ తారీకున ఉదయం 11:30 గంటల సమయంలో తిరుపతి రూరల్ మండలం, ఉప్పరపల్లి పాత వాటర్ ట్యాంక్ సమీపంలో రైడ్ చేయగా, ఒడిశా రాష్ట్రానికి చెందిన దుర్యోధన్ రెడ్డి (43) అనుమానాస్పదంగా కనిపించడంతో అతడిని అదుపులోకి తీసుకుని తనిఖీ చేయగా, అతని వద్ద ఉన్న బ్యాగులో మొత్తం సుమారు 3 కిలోల గంజాయి ఉన్నట్లు గుర్తించిన పోలీసులు వెంటనే అతన్ని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. సుమారు మూడు 30 వేల రూపాయల విలువ గల గంజాయిగా తెలిపారు, అతని వద్ద నుంచి హీరో హోండా మోటార్ సైకిల్ కూడా స్వాధీనం చేసుకున్నట్లు సిఐ తెలిపారు. ప్రాథమిక విచారణలో ఒడిశా రాష్ట్రం గంజాం జిల్లాకు చెందినవాడని, సుమారు 4 సంవత్సరాల క్రితం తిరుపతికి వచ్చి వాచ్‌మన్‌గా పనిచేస్తూ, ఒడిశాలో గంజాయి పండించే వారి వద్ద నుండి గంజాయి తెచ్చి తిరుపతి ప్రాంతంలో విక్రయిస్తున్నట్లు ఒప్పుకున్నాడు.తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బారాయుడు ఆదేశాల మేరకు గంజాయి నీ సమూలంగా నియంత్రణ చేయాలని పలుమార్లు సూచించారని, ఎస్పీ ఆదేశాల మేరకు పలు సెక్షన్ల కింద కేసు నమోదు, రిమాండ్ కు తరలించినట్లు మీడియా వారికి సిఐ టి చిన్న గోవిందు తెలిపారు.

## సౌత్ జోన్ షూటింగ్ బాల్ ఛాంపియన్‌షిప్‌ను ప్రారంభించిన శాప్ చైర్మన్ రవి నాయుడు..!




ప్రజా భూమి ప్రతినిధి ,చంద్రగిరి:
తిరుపతి ఎస్.వి. ఆర్ట్స్ కళాశాలలో శనివారం నిర్వహించిన 5వ సౌత్ జోన్ షూటింగ్ బాల్ ఛాంపియన్‌షిప్‌ తిరుపతి శాసన సభ్యులు ఆరణి శ్రీనివాసులుతో కలిసి శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా రవి నాయుడు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహించాలనే దృఢ సంకల్పంతో ఇలాంటి క్రీడా కార్యక్రమాలను నిర్వహించడం గర్వకారణమని తెలిపారు. గ్రామీణ స్థాయి నుంచి జాతీయ, అంతర్జాతీయ స్థాయి వరకు క్రీడాకారులు ఎదగాలనే లక్ష్యంతో ప్రభుత్వం అనేక ప్రోత్సాహక చర్యలను అమలు చేస్తోందని చెప్పారు. భవిష్యత్తులో కూడా షూటింగ్ బాల్ క్రీడాకారులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, న్యాయమైన శిక్షణ, ప్రోత్సాహకాలు అందిస్తూ వారి అభివృద్ధికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు.ఈ ఛాంపియన్‌షిప్‌లో ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, తెలంగాణ, కర్ణాటక, పుదుచ్చేరి మరియు కేరళ రాష్ట్రాల నుంచి మొత్తం 350 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో తిరుపతి గంగమ్మ తల్లి దేవస్థానం చైర్మన్ మహేష్ యాదవ్ , కాపు కార్పొరేషన్ డైరెక్టర్ తోట వాసు, తిరుపతి జిల్లా క్రీడాభివృద్ధి అధికారి శశిధర్, అలాగే షూటింగ్ బాల్ ఫెడరేషన్ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# కోటపోలూరులో రచ్చబండ కార్యక్రమం

## - పాల్గొన్న ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల



ప్రజాభూమి ప్రతినిధి,సూళ్లూరుపేట:

కోటపోలూరులో మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పరిరక్షణ యాత్రలో భాగంగా తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మండలం కోటపోలూరు పంచాయతీలో ఏఐసిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిలా రెడ్డి రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. పేద బడుగు బలహీన వర్గాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుని వచ్చిన మహాత్మా గాంధీ జాతి ఉపాధి హామీ పథకం చట్టాన్ని బిజెపి ప్రభుత్వం నీరుగారుస్తుందని, పేదల కడుపు కొట్టేందుకే పథకం పేరు మార్చి 125 రోజులు పెంచుతున్నట్లు బూటకపు మాటలు చెబుతున్నారని తెలిపారు. 8 గంటల ఉన్న పనిని 12 గంటలు చేశారని, పూర్తిగా కేంద్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం, కేంద్ర ప్రభుత్వం 60 శాతం నిధులు ఇస్తామని చెప్పడం పేద ప్రజలకు ద్రోహం చేసినట్లు కాదా అని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రాజశేఖర్ రెడ్డి తీసుకొచ్చిన అనేక సంక్షేమ పథకాలు భారతదేశంలోని అన్ని రాష్ట్రాలు ఆచరణలో పెట్టాయని తెలిపారు. గ్రామాలలో గుడులు, బడులు లేకపోయినా బెల్ట్ షాపులు మాత్రం అధికంగా ఉన్నాయని, రాష్ట్రంలో రహదారులు అద్వానంగా తయారయ్యాయని, రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ అనారోగ్యంతో ఉందని తెలిపారు. మళ్లీ మన అందరి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అటు దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని వైయస్ షర్మిల తెలియజేశారు. పై కార్యక్రమంలో తిరుపతి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలగురువం బాబు, కాంగ్రెస్ పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జ్ మావుడూరు వెంకటాచలపతి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, నియోజకవర్గ ఇన్చార్జీలు, మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేద ప్రజల గుండెచప్పుడు.... ప్రజా నాయకుడు గాలి ముద్దు అన్న.

- ప్రజల గుండెల్లో తిరుగులేని మహా నేత ముద్దన్న • ముద్దన్న..... ప్రజలు నిన్ను మరోవరన్నా....
- వెంకట్రామాపురంలో ఘనంగా గాలి ముద్దుకృష్ణమ నాయుడు 8 వర్ధంతి వేడుకలు

ప్రజాభూమి ప్రతినిధి, రామచంద్రపురం.





పేద ప్రజల గుండెచప్పుడు.... ప్రజా నాయకుడు ప్రజల గుండెల్లో తిరుగులేని స్థానం పొందిన మహానేత...మాజీ మంత్రి స్వర్గీయ గాలి ముద్దుకృష్ణమనాయుడని తనయుడు, నగిరి శాసనసభ్యులు గాలి భాను ప్రకాష్ అన్నారు. శనివారం మండలంలోని వెంకట్రామాపురం గ్రామంలో ముద్దు కృష్ణమ స్మారక ఘాటు వద్ద 8 వ వర్ధంతి వేడుకలు టిడిపి నాయకులు, ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఉదయం 8 గంటలకు ముద్దు కృష్ణమ ఘాట్ ను పుష్పాలతో విశేషంగా అలంకరించారు. అనంతరం నగిరి శాసనసభ్యులు గాలి భాను ప్రకాష్, ఎమ్ ఎస్ ఎం ఈ రాష్ట్ర డైరెక్టర్ ఎన్ చిన్నబాబు, మాజీ జెడ్పిటిసి అబ్బూరి దేవానందనాయుడులు మాజీ మంత్రి స్వర్గీయ గాలి ముద్దుకృష్ణమనాయుడు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ మాట్లాడుతూ గాలి ముద్దుకృష్ణమ నాయుడు ప్రజాసేవలో ఆదర్శప్రాయుడని, పుత్తూరు నగిరి నియోజకవర్గాల అభివృద్ధికి ఆయన చేసిన సేవలు చిరుస్మరణీయమని కొనియాడారు. రాష్ట్ర ఎంఎస్ఎంఈ డైరెక్టర్ ఎన్ చినబాబు మాట్లాడుతూ రాష్ట్ర మంత్రిగా, ఎమ్మెల్యేగా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజాసేవ తన జీవిత లక్ష్యంగా పనిచేసి ప్రజల గుండెల్లో తిరుగులేని మహానేతగా ముద్దుకృష్ణమనాయుడని పేర్కొన్నారు. మాజీ జడ్పిటిసి అబ్బూరి దేవానందనాయుడు మాట్లాడుతూ ఉమ్మడి చిత్తూరు జిల్లాలో అటవీ, విద్యాశాఖ మంత్రిగా పేద ప్రజల అభ్యున్నతికి ముద్దన్న చేసిన సేవలు మరువలేనివన్నారు. ముద్దన్న.... పేద ప్రజలు నిన్ను మరువరన్నా అంటూ శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కరుణాకర్, వెంకటేశు సంజీవి, వెంకటప్ప నాయుడు, తుంగా భాస్కర్ నాయుడు, వసంత కుమార్ నాయుడు స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బర్డ్ ఆసుపత్రికి వైద్య దంపతుల భారీ విరాళం: రూ11.11 లక్షల ఆర్థిక సాయం అందజేత..!

ప్రజా భూమి ప్రతినిధి ,చంద్రగిరి:



వృత్తిపరమైన నిబద్ధత మరియు సేవా దృక్పథంతో కర్ణాటకలోని ఉడిపి జిల్లా, కుందాపురకు చెందిన ప్రముఖ రేడియాలజిస్ట్ డాక్టర్ ఆదిత్య రాజేంద్ర, తన సతీమణితో కలిసి తిరుపతిలోని బర్డ్ ట్రస్ట్ ఆసుపత్రికి రూ.11,11,111 (పదకొండు లక్షల పదకొండు వేల నూట పదకొండు రూపాయలు) విరాళంగా అందజేశారు. వైద్య దంపతులు బర్డ్ ఆసుపత్రిని సందర్శించి, ఆసుపత్రి డైరెక్టర్ డాక్టర్ గుడారు జగదీష్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు ఆసుపత్రిలోని వివిధ విభాగాలు, వార్డులను సందర్శించి, రోగులతో మాట్లాడారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలను వారు స్వయంగా పరిశీలించారు. పేద ప్రజలకు అందుతున్న ఉచిత వైద్య సేవల నాణ్యత పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. సెరిబ్రల్ పాల్సీ మరియు ఇతర శారీరక వైకల్యాలతో బాధపడుతున్న పిల్లల చికిత్స కోసం వారు ఈ విరాళాన్ని అందిస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా డాక్టర్ ఆదిత్య రాజేంద్ర మాట్లాడుతూ, బర్డ్ ఆసుపత్రి సిబ్బంది అంకితభావం మరియు ఇక్కడ జరుగుతున్న శస్త్రచికిత్సలు రోగుల జీవితాల్లో తెస్తున్న మార్పును చూడటం తనకు ఎంతో స్ఫూర్తినిచ్చిందని తెలిపారు. ఆసుపత్రిలోని అత్యాధునిక మౌలిక సదుపాయాలు మరియు పేద రోగుల పట్ల చూపుతున్న మానవీయ సంరక్షణ పట్ల ఆ వైద్య దంపతులు హర్షం వ్యక్తం చేశారు.తిరుమల తిరుపతి దేవస్థానం ద్వారా స్థాపించబడిన బర్డ్ ఆసుపత్రి, ఆర్థోపెడిక్ రంగంలో దేశంలోనే అగ్రగామిగా ఉంది. పోలియో బాధితులకు, పుట్టుకతో వచ్చే వంకర కాళ్లు, సెరిబ్రల్ పాల్సీ వంటి సమస్యలతో బాధపడే పిల్లలకు చికిత్స అందించడంలో ఇది ఆసియాలోనే అతిపెద్ద కేంద్రాలలో ఒకటిగా నిలుస్తోంది. అత్యాధునిక ఆపరేషన్ థియేటర్లు, అడ్వాన్స్‌డ్ ఫిజియో థెరపీ సెంటర్లు మరియు సొంతంగా కృత్రిమ అవయవాలను తయారుచేసే విభాగం ఇక్కడ ఉన్నాయి. 'మానవ సేవయే మాధవ సేవ' అనే నినాదంతో, ఈ సంస్థ పేదలకు అత్యంత ఖరీదైన వైద్యాన్ని ఉచితంగా అందిస్తోంది. ఈ సంధర్భంగా వైద్య దంపతుల ఉదారతపై బర్డ్ ఆసుపత్రి డైరెక్టర్ డాక్టర్ గుడారు జగదీష్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. వైద్య వృత్తిలో ఉన్నవారే ఆసుపత్రి సేవలను గుర్తించి మద్దతుగా నిలవడం తమ సిబ్బందిలో గొప్ప నైతిక బలాన్ని నింపుతుందని ఆయన పేర్కొన్నారు. డాక్టర్ ఆదిత్య రాజేంద్ర దంపతుల సందర్శన మరియు వారి విరాళం తమకు గర్వకారణమని, ఆర్థికంగా వెనుకబడిన పిల్లలకు మెరుగైన శస్త్రచికిత్సలు మరియు వైద్యం అందించడంలో ఈ విరాళం కీలక పాత్ర పోషిస్తుందని ఆయన తెలిపారు.

# విద్యార్థులకు చట్టాలు, మత్తు పదార్థాల వంటి వాటిపై విస్తృత స్థాయిలో అవగాహన కల్పించిన: పోలీసులు..!




ప్రజాభూమి ప్రతినిధి, చిత్తూర్:




జిల్లా ఎస్పీ తుషార్ దూడి గారి ఆదేశాల మేరకు జిల్లా నందు విద్యార్థిని విద్యార్థులకు పోలీసులచే విస్తృత స్థాయిలో పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్న క్రమంలో శనివారం చిత్తూరు 2 టౌన్ ఇన్స్పెక్టర్ నెట్టికంటయ్య పట్టణములోని శ్రీ చైతన్య జూనియర్ కాలేజీ నందు సుమారు 300 మంది బాలికలు మరియు బాలురు విద్యార్థులతో విడివిడిగా పరస్పర చర్చ జరిపి, సమాజానికి అత్యంత ప్రాధాన్యత కలిగిన పలు అంశాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా 2 టౌన్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులకు మత్తు పదార్థాల దుష్ప్రభావాలు గురించి వివరించారు. మత్తు పదార్థాలు యువత జీవితాన్ని ఎలా నాశనం చేస్తాయో, చదువు, కుటుంబ జీవితం, భవిష్యత్తుపై ఎలా ప్రతికూల ప్రభావం చూపుతాయో ఉదాహరణలతో వివరించారు. ఒక్కసారి మత్తుకు అలవాటు పడితే దానినుంచి బయటపడటం ఎంత కష్టమో, చివరికి అది నేరాల వైపు దారి తీస్తుందన్న విషయాన్ని స్పష్టంగా తెలియజేస్తూ, లి"మత్తు పదార్థాలకు నో చెప్పండి -- ఆరోగ్యకరమైన జీవితానికి యస్ చెప్పండి" అని విద్యార్థులకు పిలుపునిచ్చారు.అలాగే మహిళలు, బాలికలు, పిల్లలపై నేరాలు చేసే వారిపై చట్టం అత్యంత కఠినంగా వ్యవహరిస్తుందని, అలాంటి నేరాలకు తీవ్రమైన శిక్షలు ఉంటాయన్న విషయాన్ని వివరించారు. మంచి ప్రవర్తన, పరస్పర గౌరవం, నైతిక విలువలు పాటించాల్సిన అవసరాన్ని తెలియజేస్తూ, చిన్న తప్పు కూడా జీవితాన్ని నాశనం చేసే స్థాయికి తీసుకెళ్లవచ్చని హెచ్చరించారు. అనంతరం సైబర్ భద్రత అంశంపై మాట్లాడి, ఆన్‌లైన్ మోసాలు, ఫేక్ లింకులు, ఓటీపీ మోసాలు, సోషల్ మీడియా అకౌంట్ హ్యాకింగ్ వంటి ప్రమాదాలపై అవగాహన కల్పించారు. వ్యక్తిగత వివరాలను ఎవరితోనూ పంచుకోకూడదని సూచించారు.చివరిగా రోడ్డు భద్రత పై మాట్లాడుతూ, ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు నివారించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో సుమారు 300 మంది విద్యార్థులు మరియు కాలేజీ యాజమాన్యం మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ధైర్య స్పర్శ-భయానికి ముగింపు- భద్రతకు ఆరంభం" కార్యక్రమంలో డిఎస్పి డేగల ప్రభాకర్..!



ప్రజా భూమి ప్రతినిధి, పలమనేరు:




ధైర్య స్పర్శ -- భయానికి ముగింపు -- భద్రతకు ఆరంభం" కార్యక్రమం ద్వారా పలమనేరు పట్టణంలోని క్రైమ్ హాట్‌స్పాట్ ప్రాంతాన్ని సురక్షితంగా మార్చిన పలమనేరు పోలీసులు.చిత్తూరు జిల్లా ప్రజల భద్రతను మరింత బలోపేతం చేయడంతో పాటు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయాలనే లక్ష్యంతో జిల్లా ఎస్పీతుషార్ దూడి ప్రారంభించిన "ధైర్య స్పర్శ -- భయానికి ముగింపు -- భద్రతకు ఆరంభం" కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా సమర్థవంతంగా అమలు చేస్తున్న జిల్లా పోలీసు శాఖ. "ధైర్య స్పర్శ" కార్యక్రమంలో భాగంగా పలమనేరులో ని గోరి తోట ను క్రైమ్ హాట్‌స్పాట్‌గా గుర్తించిన పలమనేరు ఇన్స్పెక్టర్ మోహన్ రెడ్డి, ప్రజలలో ఉన్న భయాన్ని తొలగించి భద్రతాభావాన్ని పెంపొందించేందుకు పలు చర్యలు చేపట్టారు. పలమనేరుఎస్ డి పి ఓ డేగల ప్రభాకర్ ఆధ్వర్యంలో, గోరితోట ప్రాంతంలో ఉన్న పరిస్థితిని సమగ్రంగా పరిశీలించి, అక్కడ దుర్ఘటనలకు/నేరాలకు అవకాశం ఉన్న అంశాలను తొలగిస్తూ కింది చర్యలు తీసుకున్నారు.ప్రాంతంలో ఉన్న పెద్ద పెద్ద పొదలు, చెట్ల ముసుగు తొలగింపు,అక్కడ పేరుకుపోయిన మద్యం వ్యర్థాలు, చెత్త తొలగింపు, ప్రజల భద్రత కోసం సీసీ కెమెరాల ఏర్పాటు,రాత్రి వేళల్లో భద్రత పెంచేలా సరిపడా లైటింగ్ ఏర్పాటు,అనుమానాస్పద కార్యకలాపాలు అరికట్టేందుకు నిత్యం పోలీస్ పర్యవేక్షణ / పెట్రోలింగ్ పెంపుచేశారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి డేగల ప్రభాకర్ మాట్లాడుతూ,గోరితోట ప్రాంతాన్ని క్రైమ్ హాట్‌స్పాట్‌గా గుర్తించి, అక్కడ ప్రజల్లో ఉన్న భయాన్ని తొలగించి సురక్షిత వాతావరణాన్ని కల్పించాలనే లక్ష్యంతో ఈ చర్యలు చేపట్టామని దీని ద్వారా ఇకపై ఈ ప్రాంతంలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉందన్నారు. ప్రజలు ఎలాంటి అనుమానాస్పద ఘటనలు గమనించినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పలమనేరు పోలీసులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# జిల్లా హిందూ జన సమితి అధ్యక్షులుగావార్తల శివా యాదవ్

ప్రజా భూమి ప్రతినిధి, తిరుపతి రూరల్



హిందూ జన సమితి తిరుపతి జిల్లా అధ్యక్షుడిగా తిరుపతి రూరల్ మండలం చిగురువాడ పంచాయతీ కి చెందిన వార్తాల శివా యాదవ్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. హిందూ మతం పటిష్టతకు కృషి చేస్తామని ఆయన తెలిపారు. తిరుపతి జిల్లా తిరుపతి రూరల్ మండలం చిగురువాడ పంచాయతీ కి చెందిన వార్తాల శివ యాదవ్ శనివారం హిందూ జనసమితి తిరుపతి జిల్లా అధ్యక్షుడుగా అదే గ్రామంలోని రుక్మిణి సత్యభామ సమేత శ్రీకృష్ణ దేవాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా హిందూ జన సమితి జాతీయ అధ్యక్షుడు డేగల మహేష్ మాట్లాడుతూ హిందు మతంలో పుట్టడమే ఒక అదృష్టంగా మనం భావించాలన్నారు. హిందువులందరూ ఐకమత్యంతో ఉండి హిందూ ధర్మాన్ని మనందరం పరిరక్షించాలన్నారు. తిరుపతి జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన శివాయ యాదవ్ మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో హిందూలు అందరిని కలుపుకొని హిందూ మతాన్ని పరిరక్షిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో హిందూ జన సమితి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# కేంద్ర సహాయ శాఖ మంత్రి ని కలిసిన బిజెపి జిల్లా కార్యదర్శి కాయం హరినాథ్ రెడ్డి



ప్రజాభూమి ప్రతినిధి, తిరుపతి

కేంద్ర ఉక్కు మరియు భారీ పరిశ్రమలు శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ తిరుపతి పర్యటన కు విచ్చేసిన సందర్భంగా తిరుపతి జిల్లా బీజేపీ పార్టీ కార్యాలయం లో నూతన బడ్జెట్ పై పాత్రికేయుల సమావేశం నిర్వహించిన సందర్భంగా, మర్యాద పూర్వకంగా బీజేపీ జిల్లా కార్యదర్శి హరినాథరెడ్డి కాయం కలిశారు. ఈ సందర్భంగా కాయం హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పరిపాలనలో భారతదేశం ఉన్నత శిఖరాలకు చేరుతుందన్నారు. తిరుపతి జిల్లాలో బిజెపి పార్టీ విషయాలపై కాయం హరినాథ్ రెడ్డి కేంద్రమంత్రితో కొద్ది సమయం చర్చించారు. పార్టీ బలోపేతానికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని కేంద్ర సహాయకమంత్రి నాయకులకు కార్యకర్తలకు సూచించారు.

# వడ్లమూడి లక్ష్మమ్మకు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి నివాళులు..!



ప్రజాభూమి ప్రతినిధి,చంద్రగిరి:

చంద్రగిరి మండలం వనపాకం పంచాయతీ, రవణప్పగారిపల్లికి చెందిన మాజీ సింగిల్ విండో చైర్మన్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు వరలక్ష్మీ తల్లి లక్ష్మమ్మ శుక్రవారం రాత్రి ఆకస్మిక మరణం చెందారు. ఆ విషయం తెలుసుకున్న రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి,స్థానిక నాయకులు,స్థానికులతో కలిసి 90 ఏళ్ల ఆ వృద్ధురాలి భౌతిక కాయానికి దహనకార్యక్రమాలు జరిగే పొలంవద్దకు వెళ్లి,పూర్తి అయిన అనంతరం ఇంటివద్ద ఉన్న కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.హర్షిత్ రెడ్డి తోపాటు నివాళి అర్పించిన వారిలో పార్టీ నేతలు వైస్ యంపిపి వెంకటరత్నం,అగరాల దేవారెడ్డి,కుప్పిరెడ్డి భాస్కర్ రెడ్డి,చెంగల్రాయులు,కసాగోపాల్,సిహెచ్ రెడ్డెప్ప,అమాస నాగేశ్వరరావు, సుదర్శన్,హిమగి,స్థానికులు వున్నారు.

# శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ

ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి





చంద్రగిరి మండలం శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాలకు ఫిబ్రవరి 07వ తేదీన అంకురార్పణ జరిగింది. ఆలయంలో రేపటి నుంచి ఫిబ్రవరి 08 నుండి 16వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. శనివారం సాయంత్రం 6 నుండి రాత్రి 8 గంటల వరకు పుణ్యాహవాచనం, మృత్సంగ్రహణం, సేనాధిపతి ఉత్సవం, అంకురార్పణ కార్యక్రమాలు నిర్వహించారు. ఫిబ్రవరి 8న ధ్వజారోహణం శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాలకు ఫిబ్రవరి 8న ఉదయం 8.15 నుండి 8.35 గంటల మధ్య కుంభ లగ్నంలో ధ్వజారోహణం జరుగనుంది. అంతకుముందు తిరుచ్చి ఉత్సవం నిర్వహిస్తారు. రాత్రి 7 నుండి 8 గంటల వరకు పెద్దశేష వాహనసేవ జరుగనుంది.

**బ్రహ్మోత్సవాలకు సర్వం సిద్ధం :** శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి అయినట్లు అధికారులు తెలిపారు.

ప్రజాభూమి

జనరల్ 10

ఆదివారం 08 ఫిబ్రవరి 2025

# పట్టపగలే ఒక మహిళ మెడలో బంగారు చైన్ లాక్కెళ్లిన దొంగలు

**బంగారు, వెండి మెరుగు పెడతామని ఆశ చూపిన దొంగలు ● సంఘటన స్థలాన్ని పరిశీలించిన డి.ఎస్.పి**

ప్రజాభూమి పులివెందుల



సింహాద్రిపురం లో పట్టపగలే మహిళ మెడలో నుంచి బంగారు గొలుసు లాక్కె ళ్లిన సంఘటన చర్చనీయాంశంగా మారింది. శనివారం సింహాద్రిపు రం గ్రామంలోని వేణుగోపాలస్వామి వీధికి చెందిన రంగనాయకమ్మనే మహిళ ఇంటి వద్దకు ఇద్దరు కొత్త వ్యక్తులు వచ్చి బంగారు, వెండి, ఇత్తడి, రాగి వస్తువులకు మెరుగు పెడతామని చెప్పారు. దీంతోఆంజనేయస్వామి ఆలయ అర్చకులు శ్రీనివాసచార్యులు భార్య రంగనాయకమ్మ రాగి వస్తువుకు మెరుగు పెట్టడం చేయించింది. మాటల్లో పెట్టిన అగంతకులు ఆమె మెడలోని మూడు తులాల బంగారు గొలుసును దాదాపు రూ 4 లక్షలు పైచిలుకు చేసే గొలుసును మెడలో నుంచి బలవంతంగా లాకెళ్ళారు. దీంతో బాధితురాలు గట్టిగా అరిచినప్పటికీ బైకుపై స్పీడ్ గా వెళ్లారు. ఇందులో ఓ వ్యక్తి హెల్మెట్ ధరించగా మరో వ్యక్తి సాధారణంగా వచ్చారు. బాధితుల కథనం మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అనిల్ కుమార్ తెలిపారు.అనుమానాస్పద వ్యక్తులు వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. దొంగతనం చోరీ జరిగిన విషయం తెలుసుకున్న డి.ఎస్.పి సింహాద్రిపురం పోలీస్ స్టేషన్ కి వెళ్లి దొంగతనం జరిగిన ఇంటి పరిసర ప్రాంతాలను క్షుణంగా పరిశీలించారు.గ్రామాలలో అనుమానాస్పద వ్యక్తులు తిరిగినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని పులివెందుల డిఎస్పి మురళి నాయక్ సూచించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మరి ముఖ్యంగా కొత్త వ్యక్తులపై చాలా జాగ్రత్తగా ఉండాలి అన్నారు. బంగారు, వెండి, రాగి వస్తువులకు మెరుగులు దిద్దుతామని చెపితే ఏమాత్రం నమ్మవద్దు అన్నారు. అలాంటి వారిపై వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. సిసి ఫుటేజ్ , సెల్ టవర్ లోకేషన్ ఆధారంగా దొంగలను గుర్తించే పనిలో పోలీసులు ఉన్నామన్నారు. ఈయన వెంట పులివెందుల ట్రాఫిక్ సిఐ హాజీవలి, ఎస్సై అనిల్ కుమార్ ఉన్నారు ఉన్నారు.

# ప్రభుత్వం నుండి రెడ్లకు సంక్షేమ పథకాలు అందకపోతే సహించేది లేదు

- రెడ్లంతా ఒకటై ప్రభుత్వం పై ఉద్యమ బాటను సాగిస్తాము
- రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ జాతీయ అధ్యక్షులు యర్రపురెడ్డి సురేంద్ర రెడ్డి

ప్రజాభూమి,పులివెందుల



ప్రభుత్వము నుండి రెడ్లకు సంక్షేమ పథకాలు అందకపోతే సహించేది లేదని, రెడ్లంతా కలిసి ప్రభుత్వం మీద ఉద్యమ బాటను సాగిస్తామని రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు సురేంద్రరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా శనివారం అయిన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో రెడ్డి సమాజంపై కొనసాగుతున్న వ్యవస్థాత్మక వివక్షపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపు 55 నియో జకవర్గాల్లో ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసే శక్తి ఉన్న రెడ్డి సమాజాన్ని ఈ ప్రభుత్వం పూర్తిగా విస్మరిస్తూ ఉందన్నారు. సంక్షేమ పథకాలు ప్రభుత్వ మద్దతు నుంచి దూరం చేస్తోందని విమర్శించా రు.రాష్ట్ర అభివృద్ధికి గణనీయంగా పన్నులు చెల్లిస్తున్న రెడ్లకు, అదే పన్నుల ద్వారా అమలవు తున్న సంక్షేమ పథకాల్లో కనీస న్యాయం కూడా జరగడం లేదన్నారు. ముఖ్యంగా సీఎం రిలీఫ్ ఫండ్ విషయంలో రెడ్లపై వివక్ష స్పష్టంగా కనిపిస్తోందని తెలిపారు. ఒక రెడ్డి బిడ్డ ఎన్నిసార్లు దరఖాస్తు చేసినా, కేవలం రెడ్డి అనే కారణంతో సహాయం నిరాకరించడమే దీనికి నిదర్శనమన్నారు.ఇటీవల ఒక మంత్రి బహిరంగంగా రెడ్లందరూ నాకు ఓటు వేయలేదు, అందుకే మీకు సంక్షేమ పథకాలు రానివ్వనుఅని వ్యాఖ్యానించడం ప్రజాస్వామ్యానికి సిగ్గుచేటు అని ఆయన తీవ్రంగా ఖండించారు. ఇటువంటి వ్యాఖ్యలు రాజ్యాంగ విరుద్ధమైనవే కాకుండా, ప్రజల హక్కులపై బహిరంగ దాడిగా పేర్కొన్నారు.అదేవిధంగా ప్రభుత్వ ఉద్యోగాల్లో ఉన్న రెడ్లపై కూడా కక్ష సాధింపు కొనసాగుతోంద న్నారు. రెడ్లకు పోస్టింగులు ఇవ్వకపోవడం, అనవసర వేధింపులు, అధికార దుర్వినియోగం ద్వారా ఒత్తిడి చేయడం సాధారణంగా మారిందన్నారు. డీఎస్పీలు, కలెక్టర్లు, ఐపీఎస్ అధికారులు, పోలీస్ శాఖ, రెవెన్యూ శాఖల వరకు రెడ్లకు అన్యాయం జరుగుతూనే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.రెడ్ల ఓట్లు కావాలి, రెడ్ల పన్నులు కావాలి కానీ రెడ్లకు మాత్రం సంక్షేమ పథకాలు ఇవ్వకపోవడం ఏ విధమైన పాలన అని ఆయన ప్రశ్నించారు.చంద్రబాబు నాయుడు , రెడ్ల ఓట్లతో మీరు ముఖ్యమంత్రి అయ్యారా లేదా అని నిలదీశారు. మీ ప్రభుత్వంలో ఉన్న రెడ్ల మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా ఈ అన్యాయాలపై స్పందించ కపోవడం బాధాకరమన్నారు.అన్ని కుల కార్పొరేషన్లకు చైర్మన్లను నియమించిన ప్రభుత్వం, రెడ్డి కార్పొరేషన్‌కు మాత్రం ఇప్పటికీ చైర్మన్‌ను నియమించకపోవడం రెడ్డి సమాజంపై ప్రభుత్వ నిర్లక్ష్యానికి స్పష్టమైన ఉదాహరణ అని తెలిపారు. నిరుపేద రెడ్డి రైతులు, వ్యవసాయ కూలీలు, విద్యార్థులు, యువతకు భరోసా కల్పించాలంటే రెడ్డి కార్పొరేషన్‌ను తక్షణమే కార్యాచరణలోకి తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు.

# ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి -ఎస్ఐ అనిల్ కుమార్

ప్రజాభూమి పులివెందుల



ప్రస్తుత సమాజంలో జరుగుతున్న దొంగతనాలు దృష్టిలో పెట్టుకొని, మండల వ్యాప్తంగా ప్రజలంద రూ అప్రమత్తంగా ఉండాలని, 'ఎస్సై అనిల్ కుమార్ తెలిపారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ, గ్రామాల్లో ఎవరైనా బంగారు ఆభరణాలకు, మెరుగు పెడతామని, గ్యాస్, బీరువాలు, రిపేర్ చేస్తామం టూ, వస్తున్న వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. పెళ్లిళ్లు, శుభకార్యాల నిమిత్తం ఎవరైనా వెళ్లేటప్పుడు, పోలీస్ స్టేషన్లో, సమాచారం ఇవ్వాలని ఎవరైనా ఊరిలో అనుమానంగా కనిపించిన, వెంటనే ఈ నెంబర్ '9121100613' ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని అన్నారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో, ఉంటానని ఏ సమస్య వచ్చినా పోలీస్ స్టేషన్ నిర్భయంగా రావచ్చును ఆయన తెలిపారు.

# అంజన్న ఆలయంలో విశేష పూజలు

ప్రజాభూమి పులివెందుల



సింహాద్రిపురం గ్రామంలో అతి పురాతనమైన ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారం మాఘమాసాన్ని పురస్కరించుకుని ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస్ ఆచార్య ఆధ్వర్యంలో ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మాఘమాసం సందర్భంగా వేకువజామునే స్వామివారికి పంచామృత అభిషేకం సహస్రనామార్చన అష్టోత్తర శతనామావళి ఆకు పూజ తదితర పూజ కైకర్యాల అనంతరం స్వామివారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రధాన అర్చకులు నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతి శనివారం మంగళవారం భక్తులు మహిళలు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకొని విశేష పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించి పూజలు నిర్వహించడం జరుగుతుందని, అంతేకాకుండా మంగళవారం శనివారాలలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. మాఘమాసాన్ని పురస్కరించపురస్క వేకువజామున నుండి విశేష పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటు చేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఆలయ నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

# రంగనాథ స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్సీ సతీమణి భూమిరెడ్డి ఉమాదేవి



ప్రజభూమి,పులివెందుల

పులివెందుల పట్టణంలోని ప్రఖ్యాత శ్రీ రంగనాధ స్వామి రథోత్సవ పూజా కార్యక్రమాలు శనివారం ఘనంగా నిర్వహించారు. రంగనాధ స్వామి రథోత్సవ పూజా కార్యక్రమంలో శాసన మండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి సతీమణి భూమిరెడ్డి ఉమాదేవి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయ అధికారులు, వేద పండితులు ఆమెకు సంప్రదాయబద్ధంగా ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె స్వామివారిని దర్శించుకుని రంగనాధ స్వామి ఆశీస్సులు పులివెందుల ప్రజలందరిపై ఉండాలని ప్రార్థించినట్లు ఆమె తెలిపారు.

# టిడిపి అధ్యక్షుడు భూపేష్ రెడ్డి ప్రమాణ స్వీకారానికి భారీ కాన్వాయ్ తో -పేర్ల,పార్థసాదిరెడ్డి

ప్రజాభూమి,వేముల

శనివారం నిర్వహించిన తెలుగుదేశం పార్టీ నూతన జిల్లా అధ్యక్షుడిగా చదిపిరాళ్ల భూపేష్ రెడ్డి ప్రమాణ స్వీకార మహోత్సవానికి మండల కేంద్రం నుంచి తెలుగు తమ్ముళ్లు భారీ ఎత్తున తరలివెళ్లారు.మండల కేంద్రంలోని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారధి రెడ్డి నివాసం నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పార్టీ



జెండాలతో అలంకరించిన వాహనాల ద్వారా భారీ కాన్వాయ్‌గా కడపకు బయలుదేరి వెళ్లారు.భూపేష్ రెడ్డి జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించనున్న సందర్భంగా మండలంలోని తెలుగు తమ్ముళ్లు ఉత్సాహంతో మండల, జిల్లా స్థాయి ముఖ్య నాయకులతో పాటు యువత, మహిళా కార్యకర్తలు కూడా పెద్ద సంఖ్యలో బయలుదేరి వెళ్లారు.పార్టీ బలోపేతమే లక్ష్యంగా భూపేష్ రెడ్డి చేపట్టనున్న కార్యక్రమాలకు తమ పూర్తి మద్దతు ఉంటుందని కార్యకర్తలు పేర్కొన్నారు. పార్టీని గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు మరింత బలోపేతం చేయడంలో భూపేష్ రెడ్డి నాయకత్వం కీలకంగా ఉంటుందని ,భూపేష్ రెడ్డి జిల్లా అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేయడం ద్వారా మండలంలో తెలుగుదేశం పార్టీకి కొత్త ఊపు, ఉత్సాహం వస్తుందని నాయకులు తెలిపారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో భూపేష్ రెడ్డి కీలక పాత్ర పోషిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.



# రంగనాథ స్వామి రథోత్సవంలో 108 టెంకాయలు కొట్టిన సీఐ



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల ప్రజలు సుభిక్షంగా ఉండాలని అర్బన్ సీఐ సీతారామిరెడ్డి రథం వద్ద 108 టెంకాయలు కొట్టి మొక్కులు కోరుకున్నారు. శ్రీ రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం నిర్వహించిన రథోత్సవం లో అర్బన్ సీఐ సీతారామిరెడ్డి సిబ్బందితో కలిసి రథం వద్ద 108 టెంకాయలు కొట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని మొక్కులు కోరుకున్నానని సీఐ తెలిపారు.

# శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామికి ఊంజల సేవా, గ్రామోత్సవం

ప్రజాభూమి ప్రతినిధి అప్పలాయగుంట



అప్పలాయగుంట ప్రసన్న వెంక టేశ్వర స్వామి వారికి శనివా రం ఊంజల సేవ గ్రామోత్సవం వైభ వంగా జరిగింది. వేకువ జామున సుప్రభాత సేవలో స్వామివారిని మేల్కొ లిపిన అర్చకులు నిత్యకైం కర్యాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రం ఉభయదేవేరులతో పాటు స్వామివారి ఉత్సవ మూర్తులను ఊయాలలో కొలువుదీర్చి స్వామివారు గంటపాటు చిద్విలాసంగా ఊయలలుగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం తిరుచ్చి వాహనాన్ని అధిరోహించిన స్వామివారు మాడవీధుల్లో విహరించగా భక్తులు ధూపదీప నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ అధికారి వేణుగోపాల్, జూనియర్ అసిస్టెంట్ బాలాజీ, షరాబు రవీంద్ర, ప్రధాన అర్చకులు సూర్య కుమారాచార్యులు, తిప్పయాచార్యులు, టీటీడీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎఫ్ ఆర్ టి ఐ నేతలు,తిరుపతి డిస్ట్రిక్ట్ అడిషనల్ మేజిస్ట్రేట్, ఎం ఆర్ ఓ,డిప్యూటీ తహసీల్దార్‌తో సమావేశం

ప్రజా భూమి ప్రతినిధి :తిరుపతి

ఎఫ్ ఆర్ టి ఐ జాతీయ అధ్యక్షులు ప్రత్తిపాటి.చంద్రమోహన్,జాతీయ అధ్యక్షులు మట్టా.ప్రసాద్ సూచనల మేరకు,జాతీయ సంయుక్త కార్యదర్శి కుప్పాల.అజయ్ ప్రసన్న కుమార్ నేతృత్వంలో దేశ ప్రఖ్యాతి గాంచిన తిరుపతి జిల్లా రెవిన్యూ ఆఫీసర్ కం జిల్లా అడిషనల్ మేజిస్ట్రేట్ జి.నరసింహులు తో, తిరుపతి అర్బన్ ఎం ఆర్ ఓ వి.సురేష్ బాబు తో, మరియు తిరుపతి అర్బన్ డిప్యూటీ తహసీల్దార్ జి. రామచంద్ర తో, చట్టాలతో కూడిన ఫోరం ఫర్ ఆర్ టి ఐ నూతన క్యాలెండర్ ఆవిష్కరణలో భాగంగా కలిసి, వారి కార్యాలయం లోని సంబంధిత శాఖల అధికారుల నుంచి ప్రజలకు కావలసిన సమాచారాన్ని అడిగిన వెంటనే ఆర్ టి ఐ చట్టం నిర్దేశిత గడువు లోపల అధికారులు ప్రజలకు అందించాలని కోరినప్పుడు,వారి శాఖ నుంచి సమాచారం అడిగిన ప్రజలకు నిర్దేశిత గడువు లోపల అందేలా చేస్తామని వారు తెలిపారు. ఈ సందర్భంగా ఫోరం ఫర్ ఆర్ టి ఐ నేతలు,దేశ ప్రఖ్యాతి గాంచిన వెంకటేశ్వర స్వామి వెలసిన తిరుమల,తిరుపతి లోని అన్ని గవర్నమెంట్ ఆఫీసులలో కూడా అవినీతి లేకుండా ప్రజలకు సేవలు అందేలా చూడాలని కోరటం జరిగింది. రాజకీయ ప్రతినిధులు, వివిధ రంగాల నిపుణులు, వివిధ సంఘాల పెద్దలు సమన్వయ సహకారంతో వెంకటేశ్వర స్వామి వెలసి వున్న ఈ ప్రాంతాన్ని, ఇంకా ఉన్నత స్థితికి తెచ్చేవిదంగా చూడాలని కోరారు. దానికి వారు, నిజాయితీ తో స్వచ్ఛంద సర్వీస్ చేస్తూ,గవర్నమెంట్ అధికారులను సమన్వయం చేసుకుంటూ, ఆర్ టి ఐ ని అడ్డుపెట్టుకుని, రెండు తెలుగు రాష్ట్రాల్లో అవినీతి,అక్రమం గా, ఏ శాఖ అధికారులు, ఏ పారిశ్రామిక వేత్తలు,ఏ రిజిస్టర్డ్ ఎడ్యుకేషనల్ సంస్థలు, ఏ గవర్నమెంట్ రిజిస్టర్డ్ హాస్పిటల్ యాజమాన్యాలు ఏవర్తక,వాణిజ్య సంస్థలు,ఏ రాజకీయ ప్రజా ప్రతినిధులు, మొదలగు వారి నుంచి ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా, నిజాయితీ తో , సమాజం పట్ల బాధ్యత గా ఉంటున్న, ఎఫ్ ఆర్ టి ఐ రిజిస్టర్డ్ సంస్థ అన్ని శాఖల నేతలను,ఆక్టివ్ అవేర్నెస్ సభ్యుల ను అభినందిస్తూ,ఎఫ్ ఆర్ టి ఐ ద్వారా అందే సమాచారం కోరే విజ్ఞాపన లను, ఆంధ్ర, తిరుపతి జిల్లా లోని అన్ని ఆఫీస్ ల నుంచి కూడా , రిప్లై ఇచ్చేవిదంగా, మా సహకారం అందిస్తామని తెలిపారు.అలాగే ప్రజలు అందరికీ కూడా పారదర్శకంగా సేవలు అందేవిధంగా సంబంధిత ఆఫీసుల్లో సిబ్బంది అందరికీ, దిశానిర్దేశం చేసి పబ్లిక్ కు సేవలు అందిస్తామని తెలిపారు.ఈ సమావేశంలో జాతీయ కమిటీ నేత కె .అజయ్ ప్రసన్న కుమార్ తో పాటు,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ కరాటే డి సి ఎస్ రాయల్ , రాష్ట్ర ఎంప్లాయిస్ ప్రెసిడెంట్ ఎం.సుధాకర్ యాదవ్,జిల్లా మహిళా ఇంచార్జి అధ్యక్షురాలు వి.జయ లక్ష్మీ, తిరుపతి నగర కమిటీ అధ్యక్షులు జి.వేణు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



# విద్య, ఐటీ శాఖ మంత్రిని కలసిన బొజ్జ మైసూర్ రెడ్డి



ప్రజాభూమి,పులివెందుల

విద్య, ఐటి శాఖమంత్రి నారా లోకేష్ బాబు ను కడప పార్లమెంటరీ కార్యదర్శి బొజ్జ మైసూరా రెడ్డి శనివారం కేంద్ర పార్టీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పులివెందు ల నియోజకవర్గం లోని సొంత మండలమైన వేముల మండల అభివృద్ధికి సంబంధించి పలు విషయాలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ఇందుకు లోకేష్ బాబుసానుకూలంగా స్పందించడం జరిగిందన్నారు. అదేవిధంగా ప్రభుత్వానికి కొంతమంది అధికారులు చెడ్డపేరు తేస్తున్నారని చెప్పడంతో లోకేష్ బాబు సంబంధిత అధికారుల పై విచారణ జరిపి సంబంధిత అధికారుల మీద చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు.

# స్మశాన వాటికకు సి.సి రోడ్డు పనులు ప్రారంభం

ప్రజాభూమి, సిద్దవటం:



మండలంలోని మాధవరం-1 గ్రామ పంచాయతీ మహబూబ్ నగర్ గ్రామంలోని మస్జీద్ నుంచి ముస్లింల స్మశాన వాటిక వరకు రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథ్ రెడ్డి సహకారంతో శుక్రవారం రోడ్డు పనులను ప్రారంభించినట్లు వైసీపీ అన్నమయ్య ఇంటెలెక్చ్యువల్ ఫోరమ్ అధ్యక్షులు, అడ్వకేట్ షేక్ నాయబ్ రసూల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 సంవత్సరాల నుంచి కలగా ఉన్న మహబూబ్ నగర్ నుంచి మాధవరం-1 ముస్లింల స్మశానానికి దారిని రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథ్ రెడ్డి సహకారంతో రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, రాజంపేట నియోజకవర్గ నాయకులు ఎం.ఆర్.కే.ఆర్ కన్స్ట్రక్షన్ అధినేత మేడా మధుసూదన్ రెడ్డి కృషితో రోడ్డు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు వారికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమర్ ఫరూక్ మస్జీద్ ముతవల్లి మౌలాలి, ఖాదర్ బాషా,ఇమాం మహమ్మద్ అర్షద్, గ్రామ పెద్దలు ఖాశీం సాహెబ్, ఖాశీం, చాన్ బాషా, బాదుల్లా, యూసుఫ్, అహమ్మద్, ముస్రాఫ్, అశ్రాఫ్, యువ నాయకులు సయ్యద్ అజహార్, నూర్,ఖాదర్ వలి, గ్రామ ప్రజలు నాయకులు పాల్గొన్నారు.

# యంగ్ ఎంప్లాయిస్ సోషల్ సర్వీసెస్ వారికి ఉత్తమ సేవలు అందించినందుకు కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రం

ప్రజా భూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి టౌన్



యంగ్ ఎంప్లాయిస్ సోషల్ సర్వీసెస్ వారి ఆధ్వర్యంలో 26 జనవరి 2026 గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని శ్రీకాళహస్తి అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలో ఉత్తమ సేవలందించినందుకు గాను గౌరవ జిల్లా కలెక్టర్ తిరుపతి వారిచే ప్రశంస పత్రాలు అందుకున్నటువంటి మండల స్థాయి క్షేత్రస్థాయి అధికారులకు యంగ్ ఎంప్లాయిస్ సర్వీసెస్ వారిచే సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు హేమ్ కుమార్ మాట్లాడుతూ సమాజంలో ఉద్యోగ బాధ్యతలతో పాటు ఉత్తమ సేవలు అందించినందుకు ప్రభుత్వం తరఫున అవార్డులు అందుకున్న అధికారులకు మరియు అనధికారులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తూ ఇలాంటి చేయడం వలన ప్రభుత్వం అధికారులను గుర్తించి వారి ద్వారా ఇంకొంతమందిని ప్రేరేపితం చేసి మంచి పౌర సేవలు మరియు సమాజ సేవ చేయడానికి బీజం ఏర్పడుతుందని అదేవిధంగా ప్రతి ఒక్కరూ సేవా దృక్పథాన్ని కలిగి ఉండాలని తమ వంతు సేవను చేయాలని ఈ సందర్భంగా మాట్లాడారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సురేంద్రనాథ్ తొట్టంబేడు లోకేష్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్, ప్రీతి అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, హరినాథ్ మండల్ లెవెల్ సర్వేయర్, రవి పోలీస్ డిపార్ట్మెంట్, మునిశేఖర్ ఫైర్ డిపార్ట్మెంట్, బాబు ఆఫీస్ సబార్డినేట్ ఆర్ డి ఓ ఆఫీస్ వారిని ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు సాయికిరణ్, నారాయణ, ప్రదీప్ కుమార్, పార్థసారథి,కాంగ్రెస్, రాజశేఖర్, రమణ. తదితరులు పాల్గొన్నారు

# సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళన వేడుకలు





ప్రజా భూమి ప్రతినిధి నారాయణ మనం

పుత్తూరు సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాలలో జరుగుతున్న సిల్వర్ జూబ్లీ వేడుకలలో భాగంగా 11వ రోజు శనివారం పూర్వ విద్యార్థుల సమ్మేళన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా కేంద్ర భారీ పరిశ్రమల శాఖ సహాయక మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ మాట్లాడుతూ 2001 సంవత్సరంలో స్థాపించి నేటికీ 25 వసంతాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా సిద్ధార్థ కళాశాల చైర్మన్ అశోక్ రాజు, అధ్యాపకులకు, విద్యార్థులకు శుభాశీస్సులు తెలిపారు. నారాయణవనంలోని శ్రీ పద్మావతి సమేత కళ్యాణ వెంకటేశ్వర స్వామివారి పాదాల చెంత నెలకొల్పబడిన ఈ కళాశాల పదివేల మూడు వందల మంది విద్యార్థులతో దిగ్విజయంతో నడపడం ఆ దేవుని ఆశీర్వాదమేనని తెలిపారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ విద్యార్థుల కోసం ఎన్నో బహుతరమైన కార్యక్రమాలు స్టార్టప్, మేక్ ఇండియా, మొదలగు కార్యక్రమాలు చేపడుతున్న స్వర్ణ అవకాశాన్ని బీటెక్ విద్యార్థులకు ఎంతైనా అవసరమన్నారు. రాబోయే కాలంలో యువ ఇంజనీర్లదే కీలకమని దానికి ఇంజనీరింగ్ విద్యార్థుల కృషి దేశానికి అవసరమని తెలిపారు. నేటి యువత దేశం కోసం కొన్ని త్యాగాలు చేస్తే రాష్ట్రం దేశం అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు. అది కాకుండా నేను నా జీవితం నా కుటుంబం అని స్వార్థంతో కూడిన లక్షణాలు వ్యర్థమని, విద్యార్థులను ఉత్తేజపరచడానికి స్ఫూర్తి దాయకమైన ప్రసంగాన్ని అందించారు. ఈ సందర్భంగా చైర్మన్ అశోక్ రాజు మాట్లాడుతూ కేంద్రమంత్రికి విశాఖపట్నం పర్యటనను వేరే కేంద్రమంత్రి కి బాధ్యతలు అప్పగించి మన కళాశాల విద్యార్థులను ఆశీర్వదించడానికి వచ్చినందుకు సిద్ధార్థ కళాశాల కుటుంబం తరపున ధన్యవాదాలు తెలిపారు. అతిథిగా విచ్చేసిన హైదరాబాద్ డిఆర్ డీఓ సైంటిస్ట్ రామమూర్తి మాట్లాడుతూ యువ ఇంజనీర్లు అయిన మీరు చదువుతోపాటు కొత్త ఆలోచన విధానంతో కొత్త శాస్త్రవేత్తలుగా ఎదిగి దేశ అభివృద్ధిలో కిలకంగా మారాలని తెలిపారు. విద్యార్థులు తమ కెరిర్ లో చదువు మీద శ్రద్ధ వహించడం ప్రధాన కర్తవ్యం అని, వారి వారికి ఇంట్రెస్ట్ సబ్జెక్టు మీద దృష్టి సారించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలిపారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన నిధి అగర్వాల్ మాట్లాడుతూ విద్యార్థి దశలో చదువు, క్రీడలు, ఎంటర్టైన్మెంట్ అన్ని సాధించగలిగితే అనుకునేది సాధిస్తామని తెలిపారు. అందరూ మంచిగా చదువుకుని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అందరికీ సిల్వర్ జూబ్లీ శుభాకాంక్షలు తెలియజేశారు. పూర్వ విద్యార్థులకు విచ్చేసి జూనియర్ విద్యార్థులతో తమ అనుభవాలను పంచుకున్నారు. పూర్వ విద్యార్థులను వివిధ కేటగిరీలలో టాపర్లు గా నిలిచిన వారిని సన్మానించారు. 25 సంవత్సరాల కెరిర్ లో ప్రిన్సిపాల్స్, హెచ్ఓ డిలు, ప్లేస్ మెంట్ ఆఫీసర్ గా పని చేసి వెళ్లిన వారిని కళాశాలకు పిలిపించి ఘనంగా సన్మానించారు. కళాశాలలో 20 సంవత్సరాలుకు పైగా సేవలందించిన వారు డిప్లమా ప్రిన్సిపల్స్, రమేష్, హెచ్ ఓ డి హరికృష్ణ, లైబ్రేరియన్ కస్తూరి, సూపర్డెంట్ నిషిద, అకౌంటెంట్ లోకనాథరాజు, సీనియర్ అసిస్టెంట్ ఆనంద్, డ్రైవర్ మణి లను సత్కరించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ అశోక రాజు, కేంద్రమంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ, సైంటిస్ట్ రామ్మూర్తి, హీరోయిన్ నిధి అగర్వాల్, ప్రిన్సిపాల్ మధు, జనార్దన్ రాజు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి

## -నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని కార్మిక సంఘాల పిలుపు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 12న జరగనున్న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి. ఈ నేపథ్యంలో శనివారం తూముకుంట పారిశ్రామిక వాడలో గార్మెంట్స్ రంగానికి చెందిన మహిళా కార్మికులకు సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి రాము, ఐద్వా మహిళా సంఘం నాయకురాలు జ్యోతమ్మల ఆధ్వర్యంలో కరపత్రాలు పంపిణీ చేస్తూ సమ్మె ఉద్దేశ్యాలను వివరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్స్ అమల్లోకి వస్తే కార్మికులు బానిసల పరిస్థితుల్లో పనిచేయాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు కార్మికులు సాధించిన అనేక హక్కులు ఈ కోడ్స్ ద్వారా కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. కార్పొరేట్ సంస్థలకు లాభాలు చేకూర్చేందుకు కార్మికుల హక్కులను బలహీనపరచే విధంగానే ఈ చట్టాలను రూపొందించారని ఆరోపించారు. 2019 నుండి కేంద్ర కార్మిక సంఘాలు ఈ లేబర్ కోడ్స్ కు వ్యతిరేకంగా పలు రూపాల్లో పోరాటాలు నిర్వహించాయని, వాటి అమలు నిలిచిపోయినా ఇప్పుడు మళ్లీ అమలు దిశగా కేంద్ర ప్రభుత్వం ముందుకు రావడం కార్మికులకు మరణశాపం వంటిదని విమర్శించారు. వెంటనే ఈ కోడ్స్ ను రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మెలో అన్ని రంగాల కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో హిందూపురం సిఐటియు నాయకులు రామాంజనప్ప, కిరణ్ కుమార్, వినోద్, పవన్ కుమార్, వెంకటరమణప్ప, నాగేంద్ర, ఆటో యూనియన్ నాయకులు రవీంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్య కళాశాలలో సిల్వర్ జూబ్లీ వేడుకలు

## -రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్




ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

అనంతపురం ప్రభుత్వ వైద్య కళాశాలలోని సెంట్రల్ హాల్‌లో శనివారం నిర్వహించిన సిల్వర్ జూబ్లీ వేడుకల్లో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రివర్యులు సత్యకుమార్ యాదవ్, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిల్వర్ జూబ్లీ పైలాన్ కు మంత్రి, ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ 2000వ సంవత్సరంలో ప్రారంభమైన కళాశాల తొలి బ్యాచ్‌ను స్మరించుకుంటూ, గత 25 ఏళ్లుగా వైద్య విద్యా రంగంలో కళాశాల అందిస్తున్న సేవలను ప్రశంసించారు. గ్రామీణ మరియు వెనుకబడిన ప్రాంతాలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో, సమర్థులైన వైద్యులను తయారు చేయడంలో ఈ కళాశాల కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. అనేక మంది పూర్వ విద్యార్థులు దేశ విదేశాల్లో సేవలందిస్తూ కళాశాల ప్రతిష్ఠను పెంచుతున్నారని అభినందించారు. వైద్య విద్యతో పాటు సేవాభావం కూడా సమాజానికి అందేలా ఈ కళాశాల భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరాలని మంత్రి ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషితోనే 25 ఏళ్ల క్రితం అనంతపురంలో మెడికల్ కళాశాల ఏర్పాటైందని.. ఆ తర్వాత ఆయన హయాంలోనే పీజీ సీట్లు కూడా వచ్చాయని అన్నారు. వెనుకబడిన అనంతపురం జిల్లాకు మెడికల్ కళాశాల తీసుకొచ్చింది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఈ క్యాంపస్ సుమారు 30 ఎకరాల విస్తీర్ణంలో ప్రభుత్వ ఆసుపత్రికి అనుబంధంగా ఉండటం వలన ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతోందన్నారు. ఆ తర్వాత 2014లో పీజీ సీట్లు కూడా వచ్చాయన్నారు. 25 ఏళ్ల పాటు దినదినాభివృద్ధి చెందుతూ అనేక అవార్డులు సాధించే విధంగా కళాశాల మారిందంటే.. ఇక్కడ పని చేసే ఎంతో మంది అధ్యాపకుల కృషి ఉందన్నారు. జిల్లాకు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి కూడా తమ హయాంలోనే వచ్చిందన్నారు. ఇది పేద ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలను అందించడం నిజంగా ఒక వరం అన్నారు. అయితే ఇప్పుడు ప్రభుత్వాసుపత్రిలో రోగుల సంఖ్య భారీగా పెరిగిందని.. 3 వేల మంది అవుట్ పేషెంట్లు, 13 వందల మంది ఇన్ పేషెంట్లు ఉన్నారన్నారు. అందుకే దీనిని 13 వందల పడకల ఆసుపత్రిగా మార్చాలని కోరామన్నారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ జిల్లాపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం మెడికల్ కళాశాలలో అధ్యాపకులు ఇతర స్టాఫ్ 441 మంది ఉండాల్సి ఉండగా 308 మంది మాత్రమే ఉన్నారని ఇంకా 133మంది సిబ్బంది కొరత ఉందన్నారు. వీటిని భర్తీ చేయాలని ఎమ్మెల్యే కోరారు. అలాగే నిర్మాణం పూర్తి చేసుకున్న మహిళా హాస్టల్ ను ప్రారంభించడంతో పాటు నూతన ల్యాబ్ ను ఏర్పాటు చేయాలని మంత్రిని ఎమ్మెల్యే కోరారు. ఈ వేడుకల్లో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, వైద్యులు, పూర్వ విద్యార్థులు, ప్రస్తుత విద్యార్థులు, అధికారులు పాల్గొన్నారు.



# మన ఊరి పాఠశాల...మన బాధ్యత

## -విద్యాంజలి శిక్షణలో హెచ్ఎంలకు దిశానిర్దేశం చేసిన ఎంఈఓ గంగప్ప



ప్రజాభూమి, హిందూపురం టౌన్

మన ఊరి పాఠశాల అభివృద్ధి చేసుకోవడం మనందరి బాధ్యతని ఎంఈఓ గంగప్ప హెచ్ఎంలపై నిర్దేశించారు. పాఠశాలల అభివృద్ధిలో సమాజ భాగస్వామ్యాన్ని పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యాంజలి కార్యక్రమంపై పట్టణంలోని చిన్మయ పాఠశాలలో శనివారం వివిధ పాఠశాలల హెచ్ఎంలకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. పాఠశాలలకు అవసరమైన వసతుల కల్పనలో దాతలను అనుసంధానం చేయడం ప్రధాన లక్ష్యమని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి డాక్టర్ ఏ.హెచ్. గంగప్ప అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాల్లో చదువుకుని ఉన్నత స్థాయికి చేరిన పూర్వ విద్యార్థులు, ఉద్యోగులు, ప్రవాస భారతీయులు వంటి వారిని ప్రేరేపించి పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములను చేయాలని సూచించారు. విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు, ఉపాధ్యాయ సదుపాయాలు, భవనాలు, గ్రీన్ బోర్డులు, కంప్యూటర్లు వంటి మౌలిక వసతుల కోసం దాతలను నమోదు చేయాలని వివరించారు. మొదట పాఠశాలను డైస్ కోడ్ ద్వారా రిజిస్టర్ చేసుకుని, అనంతరం దాతల వివరా లను విద్యాంజలి పోర్టల్ లో నమోదు చేయాలని తెలిపారు. దాతలు దేశంలో ఉన్నా, విదేశాల్లో ఉన్నా వారి పూర్తి వివరాలు పేరు, చిరునామా, ఫోన్ నంబర్ నమోదు చేయడం అవసరమని పేర్కొన్నారు. గ్రామ స్థాయిలో సమావేశాలు నిర్వహించి దాతలను మోటివేట్ చేయడం ద్వారా పాఠశాలలను బలోపేతం చేయవచ్చని చెప్పారు. డాక్టర్ గంగప్ప తన వ్యక్తిగత అనుభవాన్ని పంచుకుంటూ, తాను అమరాపురం మండలం వలస గ్రామానికి చెందినవాడినని, ఆ గ్రామానికి చెందిన 66 మంది ఉద్యోగులు ఒక్కో నెల జీతాన్ని పాఠశాల అభివృద్ధికి విరాళంగా ఇచ్చారని, ఇప్పటికీ పాఠశాల అభివృద్ధికి సహకరిస్తున్నారని తెలిపారు. ఇది ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలవాలని కోరారు. ఈ సందర్భంగా ఆర్.పి. రాజు విద్యాంజలి పోర్టల్లో పాఠశాలలు, దాతలు ఎలా రిజిస్టర్ చేసుకోవాలో ప్రాక్టికల్ గా వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ముదిరెడ్డిపల్లి హెచ్ఎం సుధామణి. నేతాజీ హెచ్ఎం రమణ, చెక్ పోస్ట్ కాలనీ హెచ్ఎం గంగాధర్ నాయక్ తదితర పాఠశాలల హెచ్ఎంలు పాల్గొన్నారు.

# దేవాలయ నిర్మాణానికి విరాళం



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం మున్సిపాలిటీ పరిధిలోని ఎస్.సడ్లపల్లిలో నిర్మిస్తున్న ఆంజనేయస్వామి దేవాలయం కోసం పెద్దిరెడ్డి నాగిరెడ్డి కుమారులు ప్రసన్నకుమార్ రెడ్డి, బాబు రెడ్డి రూ. 1,02,357/- విరాళంగా అందజేశారు. గ్రామంలో నిర్మిస్తున్న దేవాలయం కోసం తమ వంతు సహకారంగా ఈ విరాళం అందజేసినట్లు తెలిపారు. విరాళం అందజేసిన కుటుంబానికి ఆంజనేయస్వామి కృపా కటాక్షాలు ఎప్పుడూ ఉండాలని ఆలయ కమిటీ ప్రతినిధులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు శివారెడ్డి, డాక్టర్ కృష్ణారెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, కర్రయ్య రామిరెడ్డి, స్టోర్ తిమ్మారెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, శబరిష్ రెడ్డి, ప్రణయ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హజ్ యాత్ర ఎంతో పవిత్రం

## -యాత్రికులకు వ్యాక్సినేషన్



ప్రజాభూమి, హిందూపురం టౌన్

ముస్లింల జీవితంలో హజ్ యాత్ర అత్యంత పవిత్రమైనదని ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు వీరయ్య, బాలాజీ పేర్కొన్నారు. శనివారం హజ్ వెళ్లే యాత్రికులకు వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఫైరోజా బేగం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జీవితంలో ఒక్కసారైనా ముస్లింలు మక్కాను సందర్శించాల్సి వుంటుందని ఉందన్నారు. జిల్లా నుండి మక్కా సందర్శించే యాత్రీకులకు ఈ యాత్ర క్షేమ దాయకం కావాలని ఆకాంక్షించారు. ఉమ్మడి రాష్ట్రం హైదరాబాద్ లో హజ్ భవనం కట్టించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుదేనని, ముస్లింలకు తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. జిల్లా నుండి 161 మంది యాత్రకులు, అందులో హిందూపురం ప్రాంతం నుండే 110 మంది వున్నారని నిర్వాహకులు తెలిపారు. యాత్రకులు విదేశీ పర్యటనలో ఆయా దేశాలకు సంబంధించిన నియమ,నిబంధనలు పాటించాలని సూచించారు. ఆరోగ్య సమస్యలుంటే తెలియజేయాలని, జిల్లా వైద్యశాఖధికారులు డాక్టర్ ఫైరోజాబేగం, డాక్టర్ మంజువాణి, డిఐఓ డాక్టర్ సురేషబాబు, డాక్టర్ నాయక్ తెలియజేశారు. ఈ కార్యక్రమం లో వైద్యులు కిరణ్మయి, ఉషారాణి, హజ్ కమిటీ నుండి షేక్ నూరుద్దీన్, డైమాండ్ బాబా, ఇర్షాద్, వైద్య సిబ్బంది వన్నప్ప, ముస్తఫా, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పెంకాక్ సిలాట్ విజేతలను అభినందించిన ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు




ప్రజాభూమి, హిందూపురం టౌన్

ఉత్తరాఖండ్ రాష్ట్రం డెహ్రాడూన్‌లో గత నెల 28వ తేదీ నుండి 31వ తేదీ వరకు జరిగిన ఆల్ ఇండియా పెంకాక్ సిలాట్ పోటీల్లో జాతీయ స్థాయిలో విజయం సాధించిన ఎల్.ఆర్.జి. విద్యాలయ విద్యార్థులను ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు వీరయ్య, బాలాజీలు అభినందించారు. విద్యాలయంకు విద్యార్థులు కె.మణితేజ, షఫీవుద్దీన్ అత్యుత్తమ ప్రదర్శన కనబరిచారు. కోచ్ ప్రవీణ్ కుమార్ ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ క్రీడాకారుల సాధనను ప్రశంసిస్తూ, వారి కష్టపడిన ప్రయత్నాలకు శుభాలు కలగాలని ఆకాంక్షించారు. పెంకాక్ సిలాట్ రంగంలో దేశవ్యాప్తంగా వచ్చిన క్రీడాకారులతో పోటీలలో గెలిచిన క్రీడాకారులను శాలువలతో సత్కరించారు. యువ క్రీడాకారుల ప్రోత్సాహానికి ఎల్లప్పుడూ ముందుండి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. హిందూపురం స్థానికంగా క్రీడా, విద్య, సాంస్కృతిక కార్యక్రమాల్లో ఎమ్మెల్యే కార్యాలయం సహకారం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో హిందూపురం పట్టణ అధ్యక్షులు వెంకటేష్, దుర్గ నవీన్, జేపీకె రాము, రామాంజనేయులు, అయూబ్, భార్గవ్, పెంకాక్ సిలాట్ జిల్లా కార్యదర్శి జనార్ధన్ రెడ్డి, కోశాధికారి రియాజ్ భాష తదితరులు పాల్గొన్నారు.

# బకాయిలు వెంటనే చెల్లించాలి

## -ఏపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వినయ్ మోహన్



ప్రజాభూమి, హిందూపురం టౌన్

ప్రభుత్వ ఉద్యోగులకు రావాల్సిన పి.ఆర్.సి, డిఏ బకాయిలు, సరెండర్ లీవుల నగదు సహా సుమారు రూ.35 వేల కోట్ల పెండింగ్ మొత్తాలను తక్షణమే విడుదల చేయాలని ఏపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వినయ్ మోహన్ డిమాండ్ చేశారు. రాష్ట్ర అధ్యక్షుల సూచనల మేరకు శనివారం స్థానిక ఎమ్మెల్యే బాలకృష్ణ కార్యాలయంలో పిఏలకు హిందూపురం తాలూకా ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వినయ్ మోహన్, జిల్లా అధ్యక్షులు శ్రీ వి.బి. భాస్కర్ రెడ్డిలు మాట్లాడుతూ, ఉద్యోగులు తమ హక్కుల కోసం ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్నారని, పెండింగ్ బకాయిల చెల్లింపులలో జాప్యం వల్ల కుటుంబాలపై తీవ్ర ఆర్థిక భారం పడుతోందని అవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి బకాయిల విడుదలపై స్పష్టమైన ప్రకటన చేయాలని కోరారు. లేనిపక్షంలో ఉద్యమాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఉధృతం చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా కార్యదర్శి రామాంజినేయులు, జిల్లా ఉపాధ్యక్షులు లోకేశ్వర రెడ్డి, జిల్లా జాయింట్ క్రటరీ శ్రీదేవి, వెంకటేశులు, హిందూపురం తాలూకా అధ్యక్ష, కార్యదర్శులు రవీంద్రారెడ్డి, ప్రహల్లాదరెడ్డి, తాలూకా నాయకులు అశోక్, స్టేట్ ప్రెసిడెంట్ జగదీష్, ట్రెజరర్ హర్షద్, వైస్ ప్రెసిడెంట్లు శ్రీరాములు, రియాజ్, సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.

# విధిగా కుటుంబ సర్వే చేయించుకోవాలి



ప్రజాభూమి, హిందూపురం టౌన్

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి కుటుంబం తప్పనిసరిగా సమగ్ర కుటుంబ సభ్యుల సర్వే చేయించుకోవాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి దామోదరమ్మ తెలిపారు. ఇప్పటికే గ్రామాల్లోని సచివాలయాల సిబ్బంది ఇంటింటా తిరిగి ఆయా కుటుంబంలో ఉన్న సభ్యుల వివరాలను నమోదు చేస్తూ సర్వే చేయడం జరుగుతోందన్నారు. అనివార్య కారణాలవల్ల ఇంటి వద్ద లేని కుటుంబాలు సంబంధిత సచివాలయాల వద్ద కుటుంబ సభ్యులు అందరూ వెళ్లి సర్వే చేయించుకోవాలన్నారు. త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పథకాలకు సంబంధించి స్మార్ట్ ఫ్యామిలీ కార్డులను జారీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్డు జారీ కావాలంటే తప్పనిసరిగా ఆయా కుటుంబంలోని అందరి వివరాలు నమోదై ఉండాలన్నారు. ఆయా విషయాలను గమనించి ఇప్పటివరకు సర్వే చేయించుకుని కుటుంబాలు తప్పనిసరిగా సర్వే చేయించుకోవాలని ఆమె సూచించారు.

# లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం చట్ట విరుద్ధం..

## పిండలింగ నిర్ధారణచేసే వారిపై కఠిన చర్యలు.. ఆర్డీవో ఎస్.మల్లి బాబు





ప్రజాభూమి ప్రతినిధి కాకినాడ

గర్భస్థ పిండలింగ పరీక్షలు చేయడం చట్ట విరుద్ధమని, పిండ లింగ నిర్ధారణకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కాకినాడ రెవెన్యూ డివిజనల్ అధికారి ఎస్.మల్లి బాబు అన్నారు. సబ్ డిస్టిక్ లెవెల్ మల్టీ మెంబర్ అప్రో ప్రియేట్ అథారిటీ, డివిజన్ స్థాయి పీసీ, పీఎన్డీటీ సమన్వయ కమిటీ సమావేశం శని వారం కాకినాడ రెవిన్యూ డివిజన్ కార్యాల యం లో ఆర్డీవో ఎస్.మల్లిబాబు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో వైద్య ఆరోగ్యశాఖ, రెవెన్యూ, లీగల్, పోలీస్, సమాచార శాఖ, స్వచ్ఛంద సంస్థల ప్రతిని ధులు హాజరైన ఈ సమావేశంలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పిండలింగ పరీక్షలు చేసే స్కానింగ్ కేంద్రాలపై నిఘా, తనిఖీలు, కొత్త స్కానింగ్ కేంద్రాలు ఏర్పాటుకు అనుమతులు వంటి ఇతర అంశాలపై జిల్లా ఇమ్యూనికేషన్ అధికారి డా. కె.వి. సుబ్బరాజు సభకు వివరిం చారు. ఈ సంద ర్భంగా ఆర్డీవో మల్లి బాబు మాట్లాడు తూ.. గర్భస్థ పిండ ఆరోగ్య పర్యవేక్షణకు సంబంధించిన పరీక్షలను లింగ నిర్ధారణకు దుర్వినియోగం కాకుండా అల్ట్రాసౌండ్ స్కానింగ్ సెంటర్లపై పటిష్ట నిఘా పెట్టమన్నారు. అల్ట్రాసౌండ్ వైద్య పరీక్షలు లింగ నిర్ధారణకు ఉపయోగించు కోవడం చట్ట రీత్యా నేరమని, డివిజన్ స్థాయిలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధం గా లింగనిర్ధారణ పరీక్షలు నిర్వహించే స్కానింగ్ సెంటర్లపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. ముఖ్యంగా ఆడపిల్ల యొక్క ప్రాముఖ్యతను, వివా హ వయసు వచ్చిన యువతీ యువకులకు, గర్భిణీ స్త్రీలకు, వారి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించాలన్నారు. స్కాన్ సెంటర్స్ నిర్వహిస్తున్న వైద్యులు లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తున్నట్టు తెలిస్తే పీసీపీఎన్డీటీ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, స్కానింగ్ సెంటర్ ను సీజ్ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. కాకినాడ డివిజన్ స్థాయిలో గుర్తింపు పొందిన 117 స్కానింగ్ సెంటర్లపై డెకాయ్ ఆపరే షన్లు, ఆకస్మిక తనిఖీలు సక్రమంగా నిర్వహిం చడం జరుగుతుందన్నారు. డిసెంబరు, జనవరి నెలల్లో 1 డెకాయ్ ఆపరేషన్, 28 స్కానింగ్ సెంటర్లపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరుగు తుందన్నారు. పిండ లింగ నిర్ధారణ చట్టంపై ప్రతి గ్రామ స్థాయిలో వైద్య ఆరోగ్యం, స్త్రీ శిశు సంక్షేమ, స్వచ్ఛంద సంస్థలను సమన్వయం చేసుకుంటూ ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహణకు అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధత అధికారులను ఆయన ఆదేశించారు. గ్రామస్థాయిలో ఏఎన్ఎం, ఆశ వర్కర్లు సంయుక్తగా గర్భిణీ స్త్రీ గృహాలను సందర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆర్డీవో మల్లి బా బు సూచించారు. కాకినాడలోని కీర్తి స్కాన్ సెంట ర్, రమణ క్లినిక్ ల్యాబ్, శాంతి నర్సింగ్ హోం, న్యూరో స్టార్ హాస్పిటల్, అనుమతి పునరుద్ధరణకు- 4, మెడ్ క్వెస్ట్ సెంటర్ - చేంజ్ ఆఫ్ ఎం ప్లాయ్-1, ఆద్యశ్రీ డయాగ్నొస్టిక్ సెంటర్ యా డింగ్ అఫ్ మీషన్-1, యాడింగ్ ఆఫ్ ఎంప్లాయ్-1, ఒలివ హెల్త్ కేర్ - యాడింగ్ ఆఫ్ ఎంప్లాయ్ -1, విజన్ ఆసుపత్రి, - చేంజ్ ఆఫ్ మిషన్ బయ్ బ్యాక్ -1, బాదం బాలకృష్ణ ల్యాబ్ క్లినిక్, –చేంజ్ ఆఫ్ మిషన్ బయ్ బ్యాక్, మెడ్ క్వెస్ట్ స్కాన్ సెంటర్, మమత స్కాన్ సెంటర్- చేంజ్ అఫ్ ఎంప్లాయ్ గా నమోదు చేసుకున్న వాటిని ఈ సబ్ డిస్ట్రిక్ట్ లెవెల్ కమిటి ఆమోదించి, జిల్లా స్థాయి కమిటీకి పంపించడం జరుగుతుందని ఆయన తెలిపారు. డిఐవో డా. సుబ్బరాజు మాట్లాడుతూ.. పిండ లింగ నిర్ధారణకు మొదటిసారి ఈ చట్ట పరిధిలో చేసిన ఏదేని తప్పుకు (అతిక్రమణకి) 3 సంవత్సరాల వరకు జైలు శిక్ష మరియు 10,000 జరిమానా, రెండవ సారి ఈ చట్ట పరిధి లో చేసిన ఏదేని తప్పుకు 5 సంవత్సరాల వరకు జైలు శిక్ష మరియు 50,000 జరిమానా విధించ బడుతదన్నారు. పై శిక్షలతో పాటు వైద్యుల మొదటి అతిక్రమణకు భారత వైద్య మండలి / రాష్ట వైద్యులు సంఘం నుండి న్యాయ స్టానంలో పిర్యాదు నమోదు చేయడం, దాని పరిష్కారము కోర్ట్ ద్వారా జరిగే వరకు వారి పేరు మండలి రిజిస్టరు నుంచి ఉప సం హరించ బడు తుం దన్నారు. నేర నిర్ధారణ జరిగితే వారి పేరు వైద్య మండలి రిజిస్టర్ నుండి 5 సంవత్స రాల వరకు తొలగింప బడుతుందని ఆయన తెలిపారు. జిల్లాలో చట్ట వ్యతిరేకంగా గర్భస్థ శిశు లింగ నిర్ధారణ పరీక్షలు చేసే స్కానింగ్ కేంద్రాల సమచారము లేక నమోదు కానీ స్కానింగ్ కేంద్రా లు మరియు అర్హత లేని వైద్యులు వివరములు ఈ దిగువ టోల్ ఫ్రీ నెంబర్ -1800 425 3365, వాట్స్ యాప్ మొబైల్ నెంబర్ - 9494113365 కు తెలియజేయాలని ఆయన కోరారు.ఈ సమావే శంలో జీజీహెచ్ రేడియాల జీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. నవీన్ చక్రవర్తి, పిడియాటిషియన్, వన్ టౌన్.ఎఎస్ఐ వై.బాల రామ కృష్ణ, సమాచార పౌర సంబంధాల శాఖ ఏఈఐఈ సీ.బాబురావు, స్వచ్ఛం ద సంస్థ ప్రతినిధులు కె.సింహాద్రి, వి.వరలక్ష్మి, హెల్త్ఎడ్యుకేటర్లు డి.కృష్ణ శేకర్, కె.విజయ లక్ష్మి, జి.రాం బాబు, గోవింద రాజు, హెల్త్ అసిస్టెంట్, ఎల్.శృతి మోనిటరింగ్ కాన్సల్టెంట్ ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# త్వరలో రాజమండ్రి విమానాశ్రయ నూతన టెర్మినల్ ప్రారంభం

## కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు

ప్రజాభూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

రాజమండ్రి విమానాశ్రయంలో నిర్మాణంలో ఉన్న నూతన టెర్మినల్ భవన పనులను కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయు డు శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించి సమీక్షించారు. విమానాశ్రయానికి చేరుకున్న అనంతరం విమానాశ్రయ అధికారులు, ఎయిర్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఏ ఏ ఐ ) అధికారులతో నిర్మాణ పురోగతిపై ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా విమానాశ్రయంలో జరుగుతున్న టెర్మినల్ అభివృద్ధి పనులను ప్రత్యక్షంగా పరిశీలించిన మంత్రి, పనులను వేగవంతం చేసి మార్చి 31లోపు పూర్తి చేయాలని అధికారులకు, కాంట్రాక్టర్ సంస్థకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.నూతన టెర్మినల్ భవనం ఆధునిక సౌకర్యాలతో ప్రయాణికులకు మరింత సౌకర్యవంతంగా ఉండేలా రూపుదిద్దుకుంటున్నట్లు అధికారులు మంత్రికి వివరించారు. తదుపరి విమానాశ్రయ ప్రాంగణంలో "ఏక్ పెడ్ మా కే నామ్ సే" కార్యక్రమంలో భాగంగా కేంద్ర మంత్రి మొక్కను నాటారు. రాబోయే గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని, రాజమహేంద్రవరం సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబించేలా విమానాశ్రయాన్ని అభివృద్ధి చేస్తున్నామని మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దార్శనికతకు అనుగుణంగా, గోదావరి ప్రాంత ప్రజలకు గేట్‌వేగా మారేలా ఈ విమానాశ్రయం అభివృద్ధి చెందుతోందని పేర్కొన్నారు.ఈ నూతన టెర్మినల్ ద్వారా



ప్రాంతీయ కనెక్టివిటీ, పర్యాటకం, ఆర్థిక వృద్ధికి మరింత ఊతం లభిస్తుందని, త్వరలో రాజమండ్రికి మరిన్ని విమాన సర్వీసులు కూడా ప్రారంభించనున్నట్లు కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు బత్తుల బలరామ కృష్ణ, ఆదిరెడ్డి శ్రీనివాస్, రుడా చైర్మన్ బొడ్డు వెంకట రమణ,విమానాశ్రయ డైరెక్టర్ ఎస్.కే. శ్రీకాంత్,టెర్మినల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె. రామాచారి,ఇంజనీర్ ప్రీతా, ప్రాజెక్ట్ డీజీఎంలు వి. శ్రీనివాస్, ఆర్.ఎస్.ఎం. మూర్తి,ఇతర ఇంజనీరింగ్, ఎయిర్పోర్ట్ అధికారులు పాల్గొన్నారు.

# డ్రెడ్జింగ్ బోట్లు సీజ్

ప్రజాభూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

రాజమహేంద్రవరం రూరల్ మండలం, కాతేరు గ్రామ పరిధిలో గల డిసిల్టేషన్ ఇసుక రీచ్ వద్ద జిల్లా గనులు మరియు భూగర్భ శాఖ అధికారి, రాజమహేంద్రవరం వారి ఆధ్వర్యంలో గనులు శాఖ క్షేత్రస్థాయి సిబ్బంది, ఇరిగేషన్ శాఖ అధికారులు మరియు స్థానిక రెవెన్యూ అధికారులతో కలిసి శనివారం సంయుక్త తనిఖీలు నిర్వహించడం జరిగింది. తనిఖీల సందర్భంగా కాతేరు డిసిల్టేషన్ ఇసుక రీచ్ ఒడ్డున మూడు డ్రెడ్జింగ్ బోట్లు అలాగే వాటి సమీపంలో రెండు ఇసుక గుట్టలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. డ్రెడ్జింగ్ బోట్లలో ఇసుక ఆనవాళ్లు లభించడంతో, అవి గోదావరి నదిలో నియమ విరుద్ధంగా ఇసుక త్రవ్వకాలలో పాల్గొన్నట్లు అధికారులు నిర్ధారించారు. నియమాలను ఉల్లంఘిస్తూ డ్రెడ్జింగ్ ద్వారా ఇసుక త్రవ్వకాలకు పాల్పడినట్లు నిర్ధారించిన మూడు డ్రెడ్జింగ్ బోట్లను సీజ్ చేసి, వాటిపై కేసు నమోదు చేయుటకు సంబంధిత శాఖ అయిన ఇరిగేషన్ శాఖ అధికారులకు అప్పగించడం జరిగింది. అదేవిధంగా డ్రెడ్జింగ్ బోట్ల సమీపంలో ఉన్న ఇసుక గుట్టలను కొలతలు వేసి, అవి సుమారు 642 టన్నుల పరిమాణంలో ఉన్నట్లు నిర్ధారించి, సదరు ఇసుక గుట్టలను సీజ్ చేసి తదుపరి చర్యలు తీసుకునే వరకు స్థానిక రెవెన్యూ అధికారుల సంరక్షణకు అప్పగించారు. భవిష్యత్తులో కాతేరు డిసిల్టేషన్ ఇసుక రీచ్‌లో నియమ విరుద్ధంగా డ్రెడ్జింగ్ ద్వారా ఇసుక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని సంబంధిత ఏజెన్సీ నిర్వాహకులను అధికారులు హెచ్చరించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం మాత్రమే ఇసుక కార్యకలాపాలు నిర్వహించాలని స్పష్టం చేశారు. ఈ తనిఖీల్లో జిల్లా గనులు మరియు భూగర్భ అధికారి డి. ఫణి భూషణ్ రెడ్డి, అసిస్టెంట్ జియాలజిస్ట్ జి. విఘ్నేశ్వరుడు, గనులు మరియు భూగర్భ శాఖ క్షేత్రస్థాయి సిబ్బంది,ఇరిగేషన్ శాఖ అధికారులు,స్థానిక రెవెన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ఏపీపీఎస్సీ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

## జిల్లా రెవెన్యూ అధికారి టి. సీతారామ మూర్తి

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

తూర్పు గోదావరి జిల్లాలో 09 వ తేది నుంచి 13 వ తేది వరకు నిర్వహించనున్న ఏపీపీఎస్సీ రాత పరీక్షల (OMR ఆధారిత ఆబ్జెక్టివ్ విధానం) సజావు నిర్వహణకు సంబంధించి జిల్లా రెవెన్యూ అధికారి టి. సీతారామ మూర్తి శనివారం కలెక్టరేట్‌లో సమన్వ యశాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పరీక్షల నిర్వహణకు జిల్లా రెవెన్యూ అధికారిని సమన్వయ అధికా రిగా వ్యవహరిస్తున్న డి.ఆర్.ఓ. టి. సీతారామ మూర్తి మాట్లాడుతూ, ఏపీపీఎస్సీ ద్వారా జారీ చేసిన



నాలుగు నియామక నోటిఫికేషన్లకు సంబంధించి తూర్పు గోదావరి జిల్లా పరిధిలోని పరీక్షా కేంద్రాల్లో తీసుకోవాల్సిన చర్యలపై పకడ్బందీ కార్యాచరణ అమలు చేయాలని పేర్కొన్నారు. ఏపీపీఎస్సీ జారీ చేసిన మార్గదర్శకా లను కచ్చితంగా అనుసరించి పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేపట్టాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు, ప్రశ్నాపత్రాలు ఓ ఎం ఆర్ షీట్ల రవాణా భద్రత, 144 సెక్షన్ అమలు, నిరంతర విద్యుత్ సరఫరా, వైద్య సదుపాయాలు, పరీక్షా కేంద్రాలకు వెళ్లే మార్గాల్లో బస్సుల ఏర్పాటు, కంట్రోల్ రూమ్ నిర్వహణ తదితర అంశాలపై శాఖల వారీగా విధులు, బాధ్యతలపై సమగ్రంగా చర్చించడం జరిగిందన్నారు. పరీక్షల సమయంలో అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వివిధ నియామక నోటిఫికేషన్లకు సంబంధించి ఫిబ్రవరి 9వ తేది నుంచి 13 వ తేది న వరకు జరిగే మెయిన్స్ పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు అన్ని శాఖల సమన్వయంతో సమగ్ర ఏర్పాట్లు చేపట్టినట్లు అధికారులు తెలిపారు.అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పరీక్ష కేంద్రాల్లో భద్రత, మౌలిక వసతులు, పరీక్ష నిర్వహణ సిబ్బంది, వైద్య సదుపాయాలు సిద్ధం చేయడం జరిగిందని పేర్కొన్నారు. ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించేలా ముందస్తు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

రోజువారీగా పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థుల వివరాలు

9 వ తేది న (సోమవారం) ఫారెస్ట్ బీట్ ఆఫీసర్, అసిస్టెంట్ బీట్ ఆఫీసర్, తానేదార్ పరీక్షలు – 1,72,300 మంది, 10 వ తేది న (మంగళవారం) ఫారెస్ట్ బీట్ ఆఫీసర్,అసిస్టెంట్ బీట్ ఆఫీసర్, తానేదార్ (పేపర్–II) – 1,72,300 మంది, 11 వ తేది న (బుధవారం) ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గ్రేడ్–III 20,106 మంది, 12 వ తేది న (గురువారం) ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గ్రేడ్–III క్వాలిఫైయింగ్ టెస్ట్, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ 22,452 మంది, 13 వ తేది న (శుక్రవారం) ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ (పేపర్–II & III) 2,346 మంది పరీక్షలకు హాజరు కావాల్సి ఉందన్నారు.

అభ్యర్థులకు సూచనలు

పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు హాల్ టికెట్‌తో పాటు చెల్లుబాటు అయ్యే ఫోటో గుర్తింపు కార్డును తప్పనిసరిగా తీసుకురావాలని, పరీక్ష ప్రారంభానికి కనీసం గంట ముందే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్లు, మొబైల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్‌లు, పుస్తకాలు, నోట్స్ వంటి నిషేధిత వస్తువులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించబోమని స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రాల్లో ప్రశాంత వాతావరణాన్ని కాపాడేందుకు అభ్యర్థులు ఏపీపీఎస్సీ నిబంధనలను కచ్చితంగా పాటించాలని కోరారు.ఈ సమావేశంలో ఏపీపి ఎస్సీ, రెవెన్యూ, పోలీసు, పరిక్ష కేంద్రాల నిర్వాహకులు, పోస్టల్, రైల్వే తదితర సమన్వయ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# 2047 నాటికి ఆంధ్ర ప్రదేశ్‌ను దేశంలోనే అగ్రరాష్ట్రంగా నిలపేందుకు సీఎం కృషి

## 2026–27 కేంద్ర బడ్జెట్ యువత, అభివృద్ధి లక్ష్యంగా రూపొందింపు కేంద్ర మంత్రి కే. రామ్మోహన్ నాయుడు

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం




కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రాన్ని 2047 నాటికి భారతదేశంలోనే అగ్రస్థానంలో నిలిపేందుకు మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృఢమైన చర్యలు చేపడుతున్నారని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కే. రామ్మోహన్ నాయుడు తెలిపారు.శనివారం స్థానిక ప్రవేటు (మంజీరా) కన్వెన్షన్ హాల్‌లో 2026–27 కేంద్ర బడ్జెట్‌పై ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ఆయన పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ, సాంస్కృతిక రాజధాని అయిన రాజమహేంద్రవరం రావడం తనకు ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. వికసిత్ భారత్ కార్యక్రమంలో భాగంగా 2047 నాటికి భారతదేశాన్ని సంపూర్ణంగా అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ప్రధాని నరేంద్ర మోడీ కృషి చేస్తున్నారని అన్నారు. అదే దిశగా, 2047 కల్లా ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అగ్రరాష్ట్రంగా నిలపాలనే లక్ష్యంతో మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిరంతరం శ్రమిస్తున్నారని పేర్కొన్నారు.ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ఏడు శాతం వృద్ధిరేటు ప్రధాని దార్శినికతకు నిదర్శనం అని, గతంలో బలహీనమైన ఆర్థిక వ్యవస్థగా పరిగణించబడిన భారతదేశం, నేడు ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగడం వెనుక ప్రధాని దార్శినికత ఉందని మంత్రి తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న ప్రతికూల పరిస్థితుల మధ్య కూడా భారతదేశం గత కొంతకాలంగా సగటున ఏడు శాతం వృద్ధిరేటు సాధిస్తోందని అన్నారు.లక్షలాది మంది యువతీ యువకుల అభిప్రాయాలు, వారి ఆలోచనలు, ఆకాంక్షలను పరిగణనలోకి తీసుకొని 2026–27 కేంద్ర బడ్జెట్‌ను రూపొందించామని పార్లమెంటులో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్న విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. రాజకీయాలకు అతీతంగా దేశ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఈ బడ్జెట్ రూపుదిద్దుకుందని అన్నారు. యువతకు ఉపాధి, రాష్ట్రాభివృద్ధికి కీలక కేటాయింపులు రేర్ ఎర్త్ మాగ్నెట్ కారిడార్, హైస్పీడ్ రైల్వే కారిడార్స్ ఏర్పాటు యువతను ప్రోత్సహించే దిశగా తయారీ రంగం, బయోఫార్మా ఇండస్ట్రీ, స్పోర్ట్స్ గూడ్స్, ఐటీ రంగం వంటి కీలక రంగాలకు కేంద్ర బడ్జెట్‌లో గణనీయమైన కేటాయింపులు చేసినట్లు కేంద్రమంత్రి తెలిపారు. అలాగే రేర్ ఎర్త్ మాగ్నెట్ కారిడార్, హై స్పీడ్ రైల్వే కారిడార్స్ ఏర్పాటు చేయడం వల్ల ఆంధ్రప్రదేశ్‌కు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. ఉడాన్ పథకం ద్వారా సామాన్యులకు కూడా విమానయానం అందుబాటులోకి వచ్చిందని పేర్కొన్నారు. దేశంలో విమానాల తయారీని ప్రోత్సహించేందుకు అవసరమైన విడిభాగాల దిగుమతిపై సుంకాన్ని తొలగించడం జరిగిందన్నారు.అదేవిధంగా పోలవరం ప్రాజెక్టు, అమరావతి నిర్మాణం, విశాఖపట్నం రైల్వే జోన్ పనులకు కేంద్ర బడ్జెట్‌లో తగిన కేటాయింపులు జరిగాయని తెలిపారు. యువతకు ఉపాధి కల్పన లక్ష్యంగా రాష్ట్రంలో ప్రతి జిల్లాలో అందుబాటులో ఉన్న వనరుల ఆధారంగా ఆయా రంగాలను అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమం లోరాజమహేంద్రవరం సిటీ శాసనసభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, రాజమహేంద్రవరం రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, రుడా చైర్మన్ బొడ్డు వెంకట రమణ, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# వి ఈ ఆర్ గ్లోబల్ ఎకనామిక్ హబ్ గా అభివృద్ధిలో తూర్పు గోదావరి కీలక పాత్ర

## కార్యాచరణ, లక్ష్య సాధన పై జిల్లా స్థాయి సమీక్ష తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి

ప్రజాభూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ లక్ష్యమైన విశాఖపట్నం ఎకనామిక్ రీజియన్ (వి ఈ ఆర్ )ను గ్లోబల్ ఎకనామిక్ హబ్‌గా అభివృద్ధి చేయడంలో భాగంగా శనివారం సాయంత్రం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో అమరావతి నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన జిల్లా కలెక్టర్ల వర్క్‌షాప్‌లో కలెక్టర్ కీర్తి చేకూరి జిల్లా అధికారులతో కలిసి పాల్గొన్నారు.ఈ సమావేశంలో వి ఈ ఆర్ ప్రాజెక్టుల పురోగతి, జిల్లా స్థాయి అమలు విధానాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన 7 ప్రధాన వృద్ధి రంగాలు, 65-70 కీలక ప్రాజెక్టుల అమలులో తూర్పు గోదావరి జిల్లా పాత్రపై విస్తృతంగా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి చర్చించారు. వ్యవసాయం, పౌల్ట్రీ, ఆక్వాకల్చర్, నర్సరీ హబ్, పర్యాటకం వంటి రంగాల్లో జిల్లాకు ఉన్న సహజ బలాలు, వాటిని ఉపయోగించి ఉపాధి అవకాశాలు, అదనపు ఆదాయం సృష్టించడంపై దృష్టి సారించాలన్నారు. వి ఈ ఆర్ లక్ష్యమైన 2032 నాటికి గణనీయమైన జిడిపి వృద్ధి సాధనలో జిల్లా సహకారం కీలకమని కలెక్టర్ కీర్తి పేర్కొన్నారు. ప్రత్యేకంగా పౌల్ట్రీ ఫార్ముల విస్తరణ, హ్యాచరీల ఏర్పాటు, ఆక్వాకల్చర్ విస్తీర్ణం పెంపు, అరటి ఆయిల్‌పామ్ విలువ పెంపు, నర్సరీ క్యాపిటల్‌గా తూర్పు గోదావరి అభివృద్ధి, అలాగే గోదావరి నది తీర అభివృద్ధి, పుష్కరాల దృష్ట్యా పర్యాటక మౌలిక వసతుల సృష్టి వంటి అంశాలపై కార్యాచరణ రూపొందించాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. వి ఈ ఆర్ గ్లోబల్ ఎకనామిక్ హబ్ లక్ష్యాన్ని సాధించేందుకు అన్ని శాఖల సమన్వయంతో వేగవంతమైన అమలు, భూసేకరణ, మౌలిక వసతుల కల్పన, పెట్టుబడి దారులకు అనుకూల వాతావరణం కల్పించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ కీర్తి చేకూరి స్పష్టం చేశారు. జిల్లా అభివృద్ధి రాష్ట్ర ఆర్థిక వృద్ధికి దోహదపడేలా ప్రతి ప్రాజెక్టును కాలపరిమితిలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి టి సీతారామ మూర్తి, ఎస్డిసి ఎస్ భాస్కర్ రెడ్డి, కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత, జిల్లా పశు సంవర్ధక అధికారి శ్రీనివాస్ రావు, జిల్లా హార్టికల్చర్ అధికారి ఎన్ మల్లిఖార్జున రావు, జిల్లా సూక్ష్మ నీటిపారుదల అధికారి ఏ దుర్గేష్, టూరిజం ఈ డి ఎన్ వి వి ఎస్ మూర్తి, జిల్లా టూరిజం అధికారి పి వెంకట చలం, డిపిటివో వై వి మూర్తి, పీఆర్ ఎస్ ఈ టి బాలకృష్ణ, జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక అధికారి టివి సూర్య ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.





Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at sri lakshmi narasimha artprinters, H.NO. 28-5-257,housing board colony, Anantapur-515001, Andhra Pradesh.and Published from H.NO. 28-5-257,housing board colony, ANANTAPUR-515001, Andhra Pradesh. Editor : A.RAMAMOHANREDDY.RNI NO:APTEL/2023/90641, Cell: 9502116677

## దివంగత ఉపాధ్యాయుడు మొడియం గంగరాజుకు ఎమ్మెల్యే చిర్రి బాలరాజు నివాళులు



ప్రజాభూమి - బుట్టాయగూడెం

మండలంలోని దొరమామిడి గిరిజన సంక్షేమ పాఠశాలకు చెందిన దివంగత ప్రధానోపాధ్యాయుడు మొడియం గంగరాజుకు పోలవరం శాసనసభ్యుడు బాలరాజు ఘనంగా నివాళు లర్పించారు. మండలంలోని మెట్టగూడెంకు చెందిన గంగరాజు ఆయన స్వగృహంలో శనివారం ఉదయం హఠాన్మరణం పొందారు. గంగరాజు మృతి ఏజెన్సీ ప్రాంతంలో తీవ్ర విషాదాన్ని కలిగించింది. ఈ విషయం తెలిసిన వెంటనే పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మెట్టగూడెం గంగరాజు నివాసానికి చేరుకుని, గంగరాజు మృతదేహాన్ని సందర్శించి, నివాళులు అర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఉపాధ్యాయ వృత్తిలో గంగరాజు చేసిన సేవలను కొనియాడుతూ, ఆయన అకాల మరణం విద్యా రంగానికి తీరని లోటని అన్నారు. ఈ దుఃఖ సమయంలో కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే ధైర్యం చెప్పి, ప్రభుత్వం తరఫున అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. గంగరాజు గారి ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు దేవుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, అభిమానులు పాల్గొన్నారు.

# 2047 నాటికి ఆంధ్ర ప్రదేశ్‌ను దేశంలోనే అగ్రరాష్ట్రంగా నిలపేందుకు సీఎం కృషి



- 2026-27 కేంద్ర బడ్జెట్ యువత, అభివృద్ధి లక్ష్యంగా రూపొందింపు
- కేంద్ర మంత్రి కే. రామ్మోహన్ నాయుడు

ప్రజాభూమి ప్రతినిధి - రాజమహేంద్రవరం

కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రాన్ని 2047 నాటికి భారతదేశంలోనే అగ్రస్థానంలో నిలిపేందుకు మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృఢమైన చర్యలు చేపడుతున్నారని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కే. రామ్మోహన్ నాయుడు తెలిపారు. శనివారం స్థానిక ప్రవేటు (మంజీరా) కన్వెన్షన్ హాల్‌లో 2026--27 కేంద్ర బడ్జెట్‌పై ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ఆయన పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ, సాంస్కృతిక రాజధాని అయిన రాజమహేంద్రవరం రావడం తనకు ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. వికసిత్ భారత్ కార్యక్రమంలో భాగంగా 2047 నాటికి భారతదేశాన్ని సంపూర్ణంగా అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ప్రధాని నరేంద్ర మోడీ కృషి చేస్తున్నారని అన్నారు. అదే దిశగా, 2047 కల్లా ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అగ్రరాష్ట్రంగా నిలపాలనే లక్ష్యంతో మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిరంతరం శ్రమిస్తున్నారని పేర్కొన్నారు.

**ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్**

ఏడు శాతం వృద్ధిరేటు ప్రధాని దార్శనికతకు నిదర్శనం అని, గతంలో బలహీనమైన ఆర్థిక వ్యవస్థగా పరిగణించబడిన భారతదేశం, నేడు ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగడం వెనుక ప్రధాని దార్శనికత ఉందని మంత్రి తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న ప్రతికూల పరిస్థితుల మధ్య కూడా భారతదేశం గత కొంతకాలంగా సగటున ఏడు శాతం వృద్ధిరేటు సాధిస్తోందని అన్నారు. లక్షలాది మంది యువతీ యువకుల అభిప్రాయాలు, వారి ఆలోచనలు, ఆకాంక్షలను పరిగణనలోకి తీసుకొని 2026-27 కేంద్ర బడ్జెట్‌ను రూపొందించామని పార్లమెంటులో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్న విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. రాజకీయాలకు అతీతంగా దేశ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఈ బడ్జెట్ రూపుదిద్దుకుందని అన్నారు.

**యువతకు ఉపాధి, రాష్ట్రాభివృద్ధికి కీలక కేటాయింపులు**

రేర్ ఎర్త్ మాగ్నెట్ కారిడార్, హైస్పీడ్ రైల్వే కారిడార్స్ ఏర్పాటు యువతను ప్రోత్సహించే దిశగా తయారీ రంగం, బయోఫార్మా ఇండస్ట్రీ, స్పోర్ట్స్ గూడ్స్, ఐటీ రంగం వంటి కీలక రంగాలకు కేంద్ర బడ్జెట్‌లో గణనీయమైన కేటాయింపులు చేసినట్లు కేంద్రమంత్రి తెలిపారు. అలాగే రేర్ ఎర్త్ మాగ్నెట్ కారిడార్, హై స్పీడ్ రైల్వే కారిడార్స్ ఏర్పాటు చేయడం వల్ల ఆంధ్రప్రదేశ్‌కు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. ఉడాన్ పథకం ద్వారా సామాన్యులకు కూడా విమానయానం అందుబాటులోకి వచ్చిందని పేర్కొన్నారు. దేశంలో విమానాల తయారీని ప్రోత్స హించేందుకు అవసరమైన విడిభాగాల దిగుమతిపై సుంకాన్ని తొలగించడం జరిగిందన్నారు. అదేవిధం గా పోలవరం ప్రాజెక్టు, అమరావతి నిర్మాణం, విశాఖపట్నం రైల్వే జోన్ పనులకు కేంద్ర బడ్జెట్‌లో తగిన కేటాయింపులు జరిగాయని తెలిపారు. యువతకు ఉపాధి కల్పన లక్ష్యంగా రాష్ట్రంలో ప్రతి జిల్లాలో అందుబాటులో ఉన్న వనరుల ఆధారంగా ఆయా రంగాలను అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో రాజమహేంద్రవరం సిటీ శాసనసభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, రాజమహేంద్రవరం రూరల్ శాసనసభ్యు లు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, రుడా చైర్మన్ బొడ్డు వెం కట రమణ, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## 'బాల్యవివాహాల నిరోధం' అవగాహన సదస్సు




ప్రజాభూమి - ఏలూరు

ఏపి న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాలు ప్రకారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాదు, శనివారం ఏలూరు అమీనా పేటలోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమశాఖ కళాశాల బాలికల వసతి గృహం-2 నందు "బాల్య వివాహాలు నిరోధం" వందరోజులు కార్యక్రమాలలో భాగంగా అవగాహన సదస్సు ను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాదు మాట్లాడుతూ విద్యార్థులకు బాల్యవివాహాలు వల్ల కలిగే అనర్థాలపైన, మహిళా చట్టాలు పైన పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. దేశ భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉందని, చిన్న వయసులో వివాహాలు నిర్వహించి వారి భవిష్యత్తు మీద భారం మోపవద్దని సూచించారు. చిన్నతనములో వివాహాలను నిర్వహించడం వల్ల కుటుంబ భారము పిల్లలపై పడుతుందని, శారీరక, మానసిక ఎదుగుదల లేక కుటుంబ నిర్వహణలో సతమతం అవుతారని తెలిపారు, వివాహ వయసు అనగా ఆడపిల్లలకు 18 సంవత్సరాలు, మగ పిల్లలకు 21 సంవత్సరాలు పూర్తిగా నిండిన తర్వాత మాత్రమే వివాహాలు నిర్వహించాలని అన్నారు. బాలలకు ఉన్నత విద్యను ఇవ్వటమే వారి భవిష్యత్తుకు ఉపయోగపడుతుంది సూచించారు. విద్యార్థులు తెలుసుకున్న విషయాలను తమ తల్లిదండ్రులతో పాటు ఇతరులకు కూడా అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనరు పి.రత్నరాజు, హాస్టల్ వార్డెన్ సర్వమంగళ, హాస్టల్ సిబ్బంది, విద్యార్థినులుపాల్గొన్నారు.

## రెడ్డి గణపవరం ఆలయ ట్రస్ట్ బోర్డు ఏర్పాటుకు ప్రతిపాదనలు చేసిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



ప్రజాభూమి - బుట్టాయగూడెం

మండలంలోని రెడ్డి గణపవరం శ్రీ కనకదుర్గ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి వారి దేవస్థానానికి ట్రస్ట్ బోర్డు ఏర్పాటు చేయాలని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ప్రతిపాదించారని శాసనసభ్యుని కార్యాలయం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొంది. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్‌కు ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అధికారికంగా లేఖ పంపించారని తెలిపారు. ఆలయ అభివృద్ధి, నిర్వహణ మరింత సక్రమంగా జరిగేందుకు స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ వర్గాలకు చెందిన ప్రముఖులతో ట్రస్ట్ బోర్డు ఏర్పాటు చేయాలని లేఖలో పేర్కొన్నట్లు చెప్పారు. ప్రతిపాదిత ట్రస్ట్ బోర్డు సభ్యులుగా మొత్తం 39 మంది పేర్ల జాబితాను లేఖకు జతచేశారు. ఈ జాబితాలో రైతులు, వ్యాపారులు, సామాజిక కార్యకర్తలు, విద్యావంతులు, వివిధ కులాలు--వర్గాలకు చెందిన ప్రతినిధులు ఉన్నట్లు సమాచారం. అలాగే, ఆలయ పరిరక్షణ, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం, ఆధ్యాత్మిక కార్యక్రమాల అభివృద్ధి లక్ష్యంగా ఈ ట్రస్ట్ బోర్డు కీలకంగా పనిచేస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రతిపాదనను పరిశీలించి త్వరితగతిన ఉత్తర్వులు జారీ చేయాలని దేవాదాయ శాఖను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కొమరం బాలరాజు, కణితి రాంబాబు, వామిశెట్టి వెంకటేశ్వరరావు, పసుమర్తి భీమేశ్వరరావు, గురజాల వెంకటేశ్వరరావు, గన్నిన సూర్యచంద్రరావు, యాంద్ర రమేష్, అందుగుల ఫ్రాన్సిస్, కొమరం శ్రీరాములు గద్దె కృష్ణ విజయ్, తదితరులు హాజరయ్యారు."

**ఆలయ కమిటీ కార్యదర్శిగా గురజాల వెంకటేశ్వరరావు.**

రెడ్డిగణపవరం కనకదుర్గమ్మ తల్లి ఆలయ కమిటీ కార్యధర్శిగా రెడ్డి గణపవరంకు చెందిన గురజాల వెంకటేశ్వరరావును ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ప్రకటించారు. వెంకటేశ్వరరావు నియామకంపట్ల పలువురు హర్షంవ్యక్తం చేశారు.

## ఘనంగా పాలకొల్లు మాంటిస్సోరిలో ఫేర్వెల్ డే




ప్రజాభూమి ప్రతినిధి - పాలకొల్లు

పాలకొల్లు మాంటిసోరి స్కూల్ అండ్ జూనియర్ కళాశాల విద్యార్థుల్లో సీనియర్ సీనియర్ విద్యార్థులకు జూనియర్ విద్యార్థులు అత్యంత ఉత్సాహభరిత వాతావరణ మధ్య ఫేర్వెల్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న భీమవరం అన్ అకాడమీ ప్రిన్సిపాల్ ఎస్ సుభాష్ మాట్లాడుతూ విద్యార్థులు సుమారు ఆరు ఏడు సంవత్సరాలు పాటు టెన్త్ నుంచి ఇంజనీరింగ్ వరకు లేదా మరేదన్న డిగ్రీ కంప్లీట్ అయ్యేవరకు ఎంత కష్టపడి చదువు పూర్తి చేస్తారో దాని మీదే ఆ వ్యక్తి తాలూకా 60, 70 సంవత్సరాల భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని, విద్యార్థులు అందరూ కూడా ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని తమ విద్యని కొనసాగించాలని అన్నారు. ఉన్నతమైనటువంటి లక్ష్యాలు ఏర్పరచుకుని, లక్ష్యాల సాధన కోసం ఇష్టపూర్వకంగా పనిచేస్తూ ముందుకు సాగినప్పుడు జీవితాంతం సంతోషకరంగా జీవన ప్రయాణం కొనసాగుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ అక్కడికి మీరు డైరెక్టర్ కెవి కృష్ణ వర్మ డైరెక్టర్ చిలుకూరి కుమార్ ప్రిన్సిపల్ కిషోర్, రామారావు, షణ్ముఖ సాయి అధ్యాపక సిబ్బంది పలువురు అతిథులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థుల క్రమశిక్షణలో వ్యాయమోపాధ్యాయులదే కీలక పాత్ర




ప్రజాభూమి - బుట్టాయగూడెం

**రీజినల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ బి.జాన్సన్**

పాఠశాలల్లో విద్యార్థుల క్రమశిక్షణలో వ్యాయామోపాధ్యా యులదే కీలక పాత్ర అని రీజనల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ బి.జాన్సన్ అన్నారు. మండలంలోని బుట్టాయగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం వ్యాయామ ఉపాధ్యాయుల పనితీరును పరిశీలించే క్రమంలో వార్షిక తనిఖీల్లో భాగంగా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జాన్సన్ మాట్లాడుతూ వ్యాయామ విద్య క్యాలెండర్ ప్రణాళికను అనుసరించి విద్యార్థులలో క్రీడలపై ఆసక్తిని పెంపొందించాలన్నారు. విద్యార్థులలో క్రీడల పట్ల మక్కువ పెరిగేందుకు వ్యాయామ విద్య క్యాలెండర్ ను అనుసరించి, మంచి ఫలితాలు సాధించాలని తెలిపారు. యోగ, సంప్రదాయ క్రీడలకు ప్రాధాన్యతనిస్తూ విద్యార్థులలో క్రీడా స్ఫూర్తిని పెంచాలన్నారు. పాఠశాలల్లో క్రీడా సౌకర్యాలు, భద్ర తపై ప్రత్యేక శ్రద్ధ చూపించలన్నారు. క్రీడామైదానంలో గాయాలైనప్పుడు చేయవలసిన ప్రాథమిక చికిత్స, ఇతర వైద్య సహాయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించా లని సూచించారు. విద్యార్థుల పట్ల అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని, వారికి గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై అవగాహన కల్పించాలని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు సుబ్బలక్ష్మి మాట్లాడుతూ పాఠశాల నిర్వహ ణలో వ్యాయామోపాధ్యాయుల సహాయ, సహకారాలు ఎంతో అవసరం అన్నారు. విద్యార్థులకు క్రీడలతోపాటు క్రమశిక్షణ, నైతిక విలువలు నేర్పిస్తూ, విద్యార్థుల అభివృద్ధికి వ్యాయామ ఉపాధ్యాయులు కృషి చేస్తారని అన్నారు. సాధారణ ఉపాధ్యాయుల కంటే వ్యాయామోపాధ్యా యులనే విద్యార్థులు ఎక్కువగా ఇష్టపడటం గమనార్హం అన్నారు. నియోజవర్గంలోని బుట్టాయిగూడెం, పోలవరం, కొయ్యలగూడెం, జీలుగుమిల్లి,టి.నర్సాపురంమండలాల వ్యాయామోపాధ్యాయులు పాల్గొన్నారు.

## మంత్రి చేతుల మీదుగా సుజుకి జు-యాక్సిస్‌జుఎ స్కూటర్ లాంచింగ్ కార్యక్రమం



ప్రజాభూమి - ఏలూరు

నగరంలోని హోటల్ చీ లో శ్రీకృష్ణ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ డైరెక్టర్, ఏలూరు జనసేన నాయకులు నారా శేషు ఆధ్వర్యంలో శ్రీకృష్ణ సుజుకి షోరూం తరపున సరికొత్త సుజుకి జు-యాక్సెస్ జుఎ స్కూటర్ లాంచింగ్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఏలూరు జిల్లా ఇంచార్జ్ మంత్రి, సివిల్ సప్లై శాఖ, జనసేన పార్టీ పి ఏ సి చైర్మన్ నాదెండ్ల మనోహర్ స్వహస్తాలతో ప్రారంభించగా, ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ, జీరో పొల్యూషన్ కాన్సెప్ట్‌తో అత్యాధునిక సాంకేతికతతో రూపొందించిన ఈ జుఎ స్కూటర్ పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుందని, వినియోగదారుల ఆదరణతో భారీ విజయాన్ని సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉంగుటూరు శాసనసభ్యులు పట్సమట్ల ధర్మరాజు, జనసేన ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షులు కోటికలపూడి గోవిందరావు, ఏలూరు జనసేన పార్టీ ఇంచార్జ్ రెడ్డి అప్పలనాయుడు, రాష్ట్ర వడ్డీ కార్పొరేషన్ చైర్మన్ ఘంటసాల వెంకటలక్ష్మి, ఏలూరు నగర డిప్యూటీ మేయర్ కర్రి శ్రీనివాస్, శ్రీకృష్ణ గ్రూప్ చైర్మన్ నారా వెంకట నరసింహమూర్తి, డైరెక్టర్లు, ఉద్యోగులు, కస్టమర్లు పాల్గొన్నారు. నారా శేషు ఈ లాంచింగ్ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అతిథులు, కస్టమర్లు, మిత్రులు, శ్రేయోభిలాషులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఓపిఎస్ పునరుద్ధరణ చేయాలని మంత్రి నిమ్మలను కోరిన ఉద్యోగుల సంఘం

### పరిష్కార దిశగా పనిచేస్తానని హామీ



ప్రజాభూమి ప్రతినిధి - పాలకొల్లు

ఉద్యోగుల సంఘం జిల్లా ప్రతినిధి బృందం రానున్న బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో పాలకొల్లు క్యాంప్ కార్యాలయంలో జలవనరుల శాఖా మంత్రి డా.నిమ్మల రామానాయుడు ని మర్యాదపూర్వకంగా కలిసి ఉద్యోగుల సమస్యలపై వినతిపత్రం అందజేసింది. ఉద్యోగుల పెండింగ్ బకాయిలు, ఐర్, వేతనసవరణ కమిషన్ ఏర్పాటు, సీపీఎస్‌రద్దు - ఒపీఎస్ పునరుద్ధరణ వంటి ముఖ్య అంశాలను ఈ బడ్జెట్‌లో పరిష్కరించాలని కోరారు. మంత్రి నిమ్మల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార దిశగా పనిచే స్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వై మోహన రావు, జిల్లా అసోసియట్ ప్రెసిడెంట్ ఉమర్ అలీషా, జిల్లా ఉపాధ్యక్షులు సాయిబాబా, రాహుల్, జిల్లా విమెన్స్ వింగ్ జనరల్ సెక్రటరీ రాజ్యలక్ష్మి, పాలకొల్లు తాలూకా యూనిట్ ప్రెసిడెంట్ సునీల్, వైస్ ప్రెసిడెంట్ నారాయణ రాజు, జనరల్ సెక్రటరీ బి రామకృష్ణ, నరేంద్ర పాల్గొన్నారు.

# విలువ జోడింపు ఉత్పత్తులపై రైస్ మిల్లర్లు దృష్టి సారించాలి



ప్రజాభూమి ప్రతినిధి - భీమవరం

- పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి
- బియ్యం మిల్లింగ్‌లో వచ్చే ఉప ఉత్పత్తుల సక్రమ వినియోగంతో ఆర్థిక వృద్ధి
- వినూత్న ఆలోచనతోనే వ్యాపార విస్తరణ
- పారిశ్రామిక అభివృద్ధి ద్వారా ఉద్యోగ కల్పన

రైస్ మిల్లింగ్‌లో లభించే ఉప ఉత్పత్తులను సమర్థవంతంగా వినియోగిస్తే లాభాలు పెరగడంతో పాటు ఉపాధి అవకాశాలు, పారిశ్రామిక అభివృద్ధి కూడా సాధ్యమవుతాయని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. రైస్ మిల్లర్లు సంప్రదాయ మిల్లింగ్‌కు పరిమితం కాకుండా విలువ జోడింపు ఉత్పత్తులపై దృష్టి సారించాలని ఆమె సూచించారు. కాళ్ల మండలం పెద్దఅమీరంలోని నిర్మలాదేవి ఫంక్షన్ హాల్‌లో జిల్లా పరిశ్రమల కేంద్రం, జిల్లా పౌర సరఫరాల శాఖ సంయుక్త ఆధ్వర్యంలో రైస్ మిల్లుల వైవిధ్యీకరణ, విలువ జోడింపు అవకాశాలపై నిర్వహించిన ఎంఎస్ఎంఈ అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నాగరాణి మాట్లాడుతూ పశ్చిమగోదావరి జిల్లా రాష్ట్రంలో రైస్ మిల్లింగ్‌కు మంచి గుర్తింపు పొందినప్పటికీ, అనుబంధ పరిశ్రమల లేమి వల్ల ఆశించిన స్థాయిలో అభివృద్ధి చెందలేదన్నారు. మిల్లులు సంవత్సరంలో కొన్ని నెలలే పనిచేయడం బాధాకరమని పేర్కొన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్, వినూత్న ఉత్పత్తుల వైపు మిల్లర్లు ముందడుగు వేయాలన్నారు. జిల్లా యంత్రాంగం రైస్ మిల్లర్లకు అవసరమైన సహకారం అందిస్తుందని, సందేహాల నివృత్తికి జిల్లా కలెక్టరేట్‌లో హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పారిశ్రామిక అభివృద్ధిపై అవగాహన కోసం తరచూ వర్క్‌షాప్‌లు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. రైస్ బ్రాన్ ద్వారా ఆయిల్, పశువుల ఆహారం, సబ్బులు, కాస్మెటిక్స్, నూకతో పిండి, స్నాక్స్, పాపడ్స్, బీర్, ఆల్కహాల్ తయారీకి ముడి పదార్థంగా వినియోగించవచ్చని తెలిపారు. అలాగే బియ్యం తౌక్క ద్వారా బయోమాస్ ఎనర్జీ, సిలికా, వరి గడ్డి ద్వారా బయోగ్యాస్, పేపర్ ఉత్పత్తులు తయారు చేయవచ్చున్నారు. రైస్ బ్రాన్ ఆయిల్‌కు అంతర్జాతీయ మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉందని చెప్పారు. పశ్చిమగోదావరి జిల్లాలో సిలికా క్లస్టర్ ఏర్పాటు దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో సుమారు 207 రైస్ మిల్లులు ఉన్నాయని, వాటిని క్లస్టర్లుగా ఏర్పాటు చేసి బై-ప్రాడక్ట్ ఆధారిత యూనిట్లు నెలకొల్పితే జిల్లా జిడిపి పెరుగుతుందన్నారు. రైస్ మిల్లర్లు నూతన సాంకేతికతను స్వీకరించి పారిశ్రామిక అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ అవగాహన కార్యక్రమంలో జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సామంతపూడి శ్రీరామరాజు, అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సూరిబాబు, ఎన్ ఆర్ డి ఎన్ ఆర్ డి సి ప్రతినిధి శాంతన్, క్లస్టర్ కన్సల్టెంట్ ఫణి, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు.మంగపతిరావు, సివిల్ సప్లయిస్ జిల్లా మేనేజర్ ఎం.డి ఇబ్రహీం, డీఎస్ఓ ఎన్ సరోజ, లీడ్ బ్యాంకు మేనేజర్ ఎ.నాగేంద్రప్రసాద్, విశాఖపట్నం ఎన్ఆర్డిసి జూనియర్ సైంటిఫిక్ మేనేజర్ జి.శంతను కుమార్, క్లస్టర్ కన్సల్టెంట్ ఫణి, లలిత ఇండస్ట్రీస్ శ్రీనివాస్, ఈస్ట్ గోదావరి ప్రెసిడెంట్ వెంకటరెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్ వెంకటేశ్వరరావు, డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎంఎస్ఎస్ వేణుగోపాల్, ఏఎస్ఓ రవిశంకర్, రైస్ మిల్లుల యజమానులు, ఎం ఆర్ ఎం ఎస్ ఎం ఈ ప్రతినిధులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తంగెళ్ళ మూడి గంగమ్మ తల్లి జాతర ట్రాఫిక్ మార్గదర్శకాలు

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, ఆదేశాల తంగెళ్లముడి లో శ్రీ గంగమ్మ తల్లి జాతర సందర్భంగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగ కుండా పోలీసు సిబ్బంది తో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేసిన ఏలూరు జిల్లా పోలీసులు.పోలీసు అధికారుల జాతర విధులపై సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు.ఏలూరు డిఎస్పీ డి. శ్రావణ్ కుమార్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ లక్ష్మణరావు, కైకలూరు రూరల్ ఇన్స్పెక్టర్ వి రవికుమార్,ఏలూరు 2 టౌన్ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్ అధికారులకు పలు సూచనలు అందించారు. ఏలూరు జరిగిన 2 జాతరలలో అనుభవము లను దృష్టి లో పెట్టుకొని సిబ్బంది భక్తులతో మర్యాదగా ప్రవర్తించాలి. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు మరియు చిన్న పిల్లలకు ప్రత్యేక సహాయం అందించాలి తెలిపారు.క్యూ లైన్లలో తోపులాట జరగకుండా చూడాలి. ముఖ్యంగా విద్యుత్ వైర్లు ఉన్న ప్రాంతాల్లో భక్తులు అప్రమత్తంగా



ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మూవింగ్ పార్టీ సిబ్బంది నిరంతరం పర్యవేక్షిస్తూ, ప్రధాన రహదారులపై వాహనా లు నిలవ కుండా పార్కింగ్ ప్రదేశాలకు మళ్లించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.భక్తుల కేటాయించిన పార్కింగ్ ప్రదేశాలు భక్తులు తమ వాహనాలను పార్కింగ్ ప్రాంతాలలో పార్కింగ్ చేయాలని విజ్ఞప్తి చేశారు.

**భక్తులకు విన్నపం**

జాతర ప్రశాంతంగా, భక్తి శ్రద్ధలతో జరుపుకు నేందుకు పోలీసు వారు అందిస్తున్న సూచనల ను పాటించి, రక్షణ చర్యల్లో సహకరించ వలసింది గా జిల్లా పోలీసు యంత్రాంగం తెలియజేశారు.

## విద్యాంజలి-2.0ను విజయవంతం చేయాలి



ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో సమాజాన్ని భాగస్వామ్యం చేయాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విద్యాంజలి-2.0 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆగిరిపల్లి మండల విద్యాశాఖాధికారి-2 ఆనంద్ కుమార్ మండలంలోని ప్రధానోపాధ్యాయులను కోరారు. జాతీయ విద్యా విధానం-2020లో భాగంగా రూపొందించిన ఈ కార్యక్రమంపై ఆగిరిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ కార్యక్రమం ద్వారా పదవీ విరమణ పొందిన ఉద్యోగులు, పూర్వ విద్యార్థులు, యువత, వృద్ధులు స్వచ్ఛందంగా పాఠశాలల అభివృద్ధికి సహకరించవచ్చని తెలిపారు. విద్యార్థులకు జ్ఞానం, నైపుణ్యాలు అందించడంతో పాటు పుస్తకాలు, కంప్యూటర్లు, క్రీడా సామగ్రి వంటి వాటి ని విరాళంగా ఇవ్వవచ్చన్నారు. గ్రామాల్లో స్వచ్ఛందులను గుర్తించి విద్యాంజలి పోర్టల్‌లో నమోదు చేయాలని అడవి నెక్కలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పీవీ రమణ వివరించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి-1 ఎస్ హేబేలు, ఆనంద మహిళా మండలి చైర్మన్ టి.సంధ్యారాణి, శోభనాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్ దాసరి రాంప్రసాద్‌తో పాటు ఈదర, ఈదులగూడెం, సూరవరం, బొద్దనపల్లి, ఆగిరిపల్లి పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు. కార్యక్రమ ఆర్పీగా డేవిడ్ డేవిడ్ రాజు వ్యవహరించారు.

## గంజాయి తరలిస్తున్న ఇద్దరు యువకులు ఒక మహిళ అరెస్ట్

**02 స్కూటీలు, రూ. 2.02 లక్షల విలువైన సొత్తు స్వాధీనం.**

**2 టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు.**

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా



ఏలూరు జిల్లా ఎస్పీ కొమ్మి ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాల మేరకు, మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ యు. రవిచంద్ర పర్యవేక్షణలో మహిళా సీఐ సుబ్బారావు ఆధ్వర్యంలో పట్టణంలో అసాంఘిక కార్యకలాపాలపై నిరంతర నిఘా కొనసాగుతోంది. శక్తి టీం సభ్యులు ఏలూరు పాత బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా, ఒక స్కూటీపై ఉన్న ఇద్దరు యువకులు, ఒక మహిళ పోలీసులను చూసి భయంతో పారిపోవడానికి ప్రయత్నించారు. వారి ప్రవర్తనపై అనుమానం వచ్చిన శక్తి టీం సభ్యులు వెంటనే వారిని అదుపులోకి తీసుకుని తనిఖీ చేశారు. వారి వద్ద నుంచి 300గ్రా నిషిద్ధ గంజాయి లభ్యమైంది. దీనిపై శక్తి టీం వెంటనే ఏలూరు టూ టౌన్ ఇన్‌స్పెక్టర్ అశోక్ కుమార్కి సమాచారం అందించారు. టూ టౌన్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని నిందితులను ఏలూరు తాసిల్దార్ యొక్క సమక్షం లో అదుపు లోకి తీసుకున్నారు కేసు నమోదు చేశారు.

# రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన పెంచుకోవాలి

- జిల్లా ఎస్పీ రాహుల్ మీనాలి
- రావులపాలెంలో విద్యార్థులకు అవగాహన సదస్సు.

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట.

విద్యార్థి దశ నుంచే రోడ్డు భద్రతా నియమాలపై సంపూర్ణ అవగాహన పెంచుకోవాలని అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ రాహుల్ మీనా సూచించారు. రోడ్డు ప్రమాదాల్లోనే అధికంగా ప్రాణనష్టం జరుగుతోందని, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించి ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఆయన కోరారు. శనివారం రావులపాలెంలో ని టివిఎస్ఎస్బి ఫంక్షన్ హాల్ లో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు కొత్తపేట డీఎస్పీ సుంకర మురళీ మోహన్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, సోషల్ మీడియా వినియోగంపై జాగ్రత్తలు తదితర అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్పీ రాహుల్ మీనా విద్యార్థులతో మాట్లాడి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చిన్న వయసులోనే ట్రాఫిక్ నియమాలపై అవగాహన కలిగి ఉంటే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. హెల్మెట్, సీట్‌బెల్ట్ తప్పనిసరిగా వినియోగించాలని, అతివేగం, నిర్లక్ష్య డ్రైవింగ్ వల్ల అనేక



కుటుంబాలు అనాథలవుతున్నాయని అన్నారు. యువత తమ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని బాధ్యతగా ప్రవర్తించాలని సూచించారు. అలాగే మాదక ద్రవ్యాల వినియోగం యువత జీవితాలను నాశనం చేస్తోందని హెచ్చరించారు. డ్రగ్స్ వంటి అలవాట్లకు దూరంగా ఉండి చదువుపై దృష్టి సారించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని పిలుపునిచ్చారు. ఒక్కసారి తప్పుదారి పట్టితే జీవితమంతా దాని ప్రభావం ఉంటుందని, కాబట్టి స్నేహితుల ఒత్తిడికి లోనుకాకుండా జాగ్రత్తగా నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. సోషల్ మీడియా విషయానికి వస్తే, విద్వేషాలు రెచ్చగొట్టే పోస్టులు, తప్పుడు ప్రచారాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఒకసారి కేసు నమోదైతే అది జీవితాన్ని పూర్తిగా దెబ్బతీస్తుందని, చట్టాన్ని గౌరవిస్తూ బాధ్యతాయుతంగా సోషల్ మీడియాను ఉపయోగించాలని తెలిపారు. డీఎస్పీ సుంకర మురళీ మోహన్ మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రుల ఆశలకు అనుగుణంగా లక్ష్యాలను నిర్దేశించుకుని భవిష్యత్తును తీర్చిదిదుకోవాలని సూచించారు. రోడ్డు భద్రతా నియామకాలపై అవగాహన పెంచుకోవడంతో పాటు మహిళల పట్ల గౌరవంగా మెలగాలని కోరారు. భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాల్సిన వయసులో డ్రగ్స్, అసాంఘిక కార్యకలాపాల జోలికి వెళ్ళి జీవితం నాశనం చేసుకోవద్దని సూచించారు. ఈ సందర్భంగా కళాశాల నుంచి రిపబ్లిక్ డే పరేడ్ కు ఎంపికై పాల్గొని వచ్చిన కళాశాల విద్యార్థి వినయ్ ను ఎస్పీ రాహుల్ మీనా, పోలీసు అధికారులు అభినందించారు. అనంతరం స్థానిక ఏ.ఎస్.ఎల్. హాస్పిటల్ ఆధ్వర్యంలో అందజేసిన ట్రాఫిక్ నియంత్రణ హోర్డింగులను ఎస్పీ ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో రావులపాలెం టౌన్ సిఐ ఎం.శేఖర్ బాబు, రూరల్ సిఐ సి.హెచ్.విద్యాసాగర్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, కళాశాల ఎన్.ఎస్.ఎస్. అధికారి అరుణ్ కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రాణ రక్షణే లక్ష్యం - హెల్మెట్ అవగాహనలో నూజివీడు గ్రామీణ పోలీసుల వినూత్న చొరవ

**చిన్న ప్రమాదం ప్రాణాంతకం కావచ్చు**



ప్రజా భూమి ప్రతినిధి-నూజివీడు

ఏలూరు జిల్లా నూజివీడు డీఎస్పీ ఆదేశాల మేరకు, గ్రామీణ సీఐ రామకృష్ణ పర్యవేక్షణలో నూజివీడు రూరల్ ఎస్ఐలు జ్యోతి బాసు, లక్ష్మణ్ లు నూజివీడు సమీపంలోని తొక్కులూరు సెంటర్లో ద్విచక్ర వాహనాల తనిఖీలు నిర్వహించి హెల్మెట్ లేని వాహనదారులకు జరిమానా విధించకుండా అవగాహన కల్పిస్తూ అక్కడికక్కడే హెల్మెట్లు కొనుగోలు చేయించారు. హెల్మెట్ భారం కాదు, ప్రాణ రక్ష అని వివరించిన ఎస్ఐలు, చిన్న ప్రమాదం కూడా ప్రాణాంతకం కావచ్చని, కుటుంబ బాధ్యత గుర్తుంచుకుని తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. ప్రమాదాలకు ఎక్కువగా యువతే గురవుతుండటంతో వేగం తగ్గించి రక్షణ కవచమైన హెల్మెట్‌ను విధిగా ధరించాలని పిలుపునిచ్చారు. పోలీసుల ఈ వినూత్న చర్యపై స్థానికులు, వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తూ ప్రశంసలు కురిపించారు. ఈ కార్యక్రమంలో రూరల్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మహాశివరాత్రి ఏర్పాట్లపై బలివే వీరేశ్వర స్వామి ఆలయంలో పోలీసుల పరిశీలన

ప్రజా భూమి ప్రతినిధి-నూజివీడు

ముసునూరు మండలం బలివే గ్రామంలోని వీరేశ్వర స్వామి దేవాలయంలో ఈ నెల 15న జరిగే మహాశివరాత్రి పండుగ నేపథ్యంలో శుక్రవారం నూజివీడు ఉపవిభాగ పోలీస్ అధికారి కె.వి.వి.ఎన్.వి. ప్రసాద్, నూజివీడు గ్రామీణ సీఐ కె.రామకృష్ణ, ముసునూరు ఎస్ఐ చిరంజీవిలతో కలిసి ఆలయం మరియు పరిసర ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. తమ్మిలేరు నుంచి ఆలయం వరకు భద్రత, క్యూ లైన్లు, భక్తుల ప్రవేశ--నిష్క్రమణ మార్గాలు సజావుగా ఉండేలా దేవస్థాన కమిటీకి సూచనలు చేశారు. వాహన రద్దీ నివారణకు పార్కింగ్ ప్రదేశాల ఏర్పాటు, పర్యవేక్షణ కెమెరాలు, నియంత్రణ కేంద్రం నిర్వహణపై మార్గదర్శకాలు ఇచ్చారు. తమ్మిలేరు వద్ద స్నానాలు చేసే భక్తుల భద్రతపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, విజయరాయి వైపు నుంచి వచ్చే మార్గాల్లో రాకపోకలకు అంతరాయం లేకుండా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ద్విచక్ర వాహనాలను ఆలయం వరకు అనుమతించకుండా పార్కింగ్ ప్రాంతాల్లో నిలిపేలా,



మైకుల ద్వారా భక్తులకు ఎప్పటికప్పుడు సూచనలు ఇవ్వాలని ఆదేశిస్తూ, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు.

# నాణ్యతలేని, కల్తీ విత్తనాలు సరఫరా చేసే వారిపై క్రిమినల్ కేసులు నమోదు.

- జిల్లాలో ఎక్కడా ఎరువుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలి.
- రాష్ట్ర, జిల్లా జివిఏ పెంచే ఉద్యానవన పంటలను ప్రోత్సహించాలి.
- పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితుల పెండింగ్ లో ఉన్న ఆర్ అండ్ ఆర్ పరిహారంపై ఒకరోజు ప్రత్యేక సదస్సు నిర్వహిస్తాం.
- పారిశ్రామిక పార్కులు, ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటుకు త్వరితగతిన చర్యలు తీసుకోవాలి.
- మే నెలాఖరు నాటికి జిల్లాలో రోడ్ల నిర్మాణం, మరమ్మత్తు పనులు పూర్తి చేయాలి.
- టిడ్కో గృహాలను లబ్దిదారులకు త్వరితగతిన అందించాలి.
- రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, ఎంపీ, ప్రజాప్రతినిధులతో కలిసి జిల్లా సమీక్షా సమావేశంలో పలు అంశాలపై సమీక్షించిన జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్..

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

జిల్లాలో నాణ్యతలేని, కల్తీ విత్తనాలు సరఫరా చేసేవారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలనీ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మరియు జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు. స్థానిక కలెక్టరేట్ లో శనివారం జిల్లా సమీక్షా సమావేశం ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన జరిగింది. రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, ఎంపీ పుట్టా మహేష్ కుమార్, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ , ఎమ్మెల్సీ లు వంకా రవీంద్రనాథ్, జయమంగళ వెంకటరమణ, ఎమ్మెల్యేలు బడేటి రాధాకృష్ణయ్య (చంటి), చింతమనేని ప్రభాకర్, పత్సమట్ల ధర్మరాజు, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె. అభిషేక్ గౌడ, ప్రభృతులు పాల్గొన్నారు. సమావేశంలో వ్యవసాయం, అనుబంధ రంగాలు, గృహ నిర్మాణం, రెవిన్యూ, పోలవరం ప్రాజెక్ట్ ఆర్ అండ్ ఆర్, తదితర అంశాలపై సమీక్ష జరిగింది. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ జిల్లాలో నాణ్యతలేని, కల్తీ విత్తనాలు కారణంగా ఏ ఒక్కరైతు కూడా నష్టపోకూడదన్నారు. కల్తీ విత్తనాలు సరఫరా చేసే వారిపై క్రిమినల్ కేసులునమోదు చేయడంతోపాటు పీడి యాక్ట్ ప్రకారం కేసులు నమోదు చేయాలనీ, నష్ట పోయిన రైతులకు సంబంధించి కంపెనీల నుండి పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో రైతులకు ఎరువుల సరఫరాలో ఎటువంటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రాధమిక వ్యవసాయ పరపతి సంఘాల పరిధిలో ఎరువుల కొరత లేకుండా ముందస్తుగానే నిల్వలు చేసుకోవాలన్నారు. జిల్లాలో నాసిరకం పత్తి విత్తనాలు, కొబ్బరి మొక్కలు సరఫరా చేసిన అంశాలపై విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. జిలాల్లో ఇంకా పెండింగ్ లో ఉన్న 22ఏ కేసుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. 22ఏ భూ సమస్యలలో ఏలూరు నియోజకవర్గంలో దేవాదాయ శాఖకు సంబందించిన కేసులను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర, జిల్లా జివిఏ పెరిగేందుకు అవకాశం ఉన్న ఉద్యానవన పంటలకు ప్రోత్సహించాలన్నారు. ఆయిల్ పామ్, కోకో, కొబ్బరి పంటల విస్తీర్ణాన్ని మరింత పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. కోకో గింజల నాణ్యత పెంచేందుకు తీసుకోవలసిన చర్యలపై రైతులకు అవగాహన కలిగించాలన్నారు. జిలాల్లో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు 50 ఏర్పటు చేశామని, మరో 60 ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు జాప్యం లేకుండా మంజూరు చేయాలన్నారు. జిల్లాలో చేపట్టిన పేదల గృహాలను త్వరితగతిన పూర్తిచేసి లబ్దిదారులకు అందించాలన్నారు. ఏలూరులో టిడ్కో గృహాలను పూర్తిచేసి లబ్దిదారులకు త్వరితగతిన అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పాపికొండల వద్ద పర్యాటకాన్ని అభివృద్ధి చేసేలా చర్యలు తీసుకోవాలని, అందుకు అవసరమైన హోటల్స్, మౌలిక సదుపాయాల కల్పనకు అటవీ శాఖాధికారులతో సమన్వయము చేసుకోవాలన్నారు. జిల్లాలో రోడ్లు, భవనాల శాఖ ద్వారా గుంతలు వెంటనే పూడ్చాలని, రోడ్ల నిర్మాణ, మరమ్మత్తు పనులను మే నెలాఖరునాటికి పూర్తిచేయాలని మంత్రి ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. జిల్లాలో మట్టి అక్రమ రవాణా పై నిఘా ఉంచాలన్నారు. ద్వారకా తిరుమల మండలం లోని రాయల చెరువు అభివృద్ధిలో భాగంగా చెరువు పూడిక తీసి, చెరువులోని మట్టితో గట్లు ఎత్తుపెంచి అభివృద్ధి చేయాలన్నారు. అక్రమంగా తరలిస్తున్నారు ఆరోపణలపై విచారణ చేసి తగు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలందేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ జిల్లాలో ఎరువుల సరఫరాకు ఎటువంటి కొరతా లేకుండా చూడాలని, ప్రతీ పిఏసిఎస్ లలో ఏ మేరకు అవసరం, ఎరువులు పంపిణీ, నిల్వ, తదితర వివరాలను నోటీసు బోర్డులో ప్రదర్శించాలన్నారు. రైతులకు పెద్దమొత్తంలో ఎరువులు అందించకుండా చిన్న, సన్నకారు రైతులకు ఎరువుల పంపిణీకి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. షెడ్యూల్డ్ కులాల కాలనీలలో పేదల ఇళ్లకు ఉచితంగా విద్యుత్ కనెక్షన్లు అందించేలా చర్యలు తీసుకోవాలని, గతంలో సగం పూర్తి ఐన ఎన్టీఆర్ గృహాలకు సంబంధించి బిల్లులు చెల్లింపులకు చర్యలు తీసుకోవాలన్నారు. ఇల్లు మంజూరై, ప్రభుత్వ నిధులు తీసుకుని నిర్మాణం చేపట్టకుండా వదిలివేసిన వారిపై కేసులు నమోదు చేయాలనీ, ఆయా ఇళ్లను అర్హులైన ఇతరులకు అందించేలా




ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తామన్నారు. ఒకే ఇంటి నిర్మాణంపై రెండు సార్లు బిల్లులు పొందిన వారిపై కేసులు నమోదు చేసి, ఆ సొమ్మును రికవరీ చేయాలన్నారు. ఏలూరు-నూజివీడు రోడ్డు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. పేదల ఇళ్లను సగం నిర్మాణం పూర్తిచేసి, వదిలేసిన కాంట్రాక్టర్ల నోటీసులు ఇచ్చి వారిపై చర్యలు తీసుకోవాలని, సదరు నిర్మాణ పనులను మరొక కాంట్రాక్టర్ అప్పగించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. మామిడి పంటకు వచ్చే కోడిపేను వ్యాధి నియంత్రణకు రైతులకు అవగాహన కలిగించాలన్నారు. నూజివీడు మామిడి జి ఐ టాగింగ్ చేయించాలన్నారు. ఎం.ఆర్. అప్పారావు కాలనీలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ప్రజలకు ప్రభుత్వం అందించే సేవలలో ప్రజల సంతృప్తి స్థాయిని పెంచేలా అధికారులు కృషి చేయాలన్నారు.

జిల్లాలో ఆర్టీసీ సేవలలో ప్రజల సంతృపిస్తాయి కనిష్ట స్థాయిలో ఉందని, ప్రజలకు సంతృప్తికరమైన రీతిలో సేవలందించేలా చర్యలు తీసుకోవాలని, ఏలూరు, నూజివీడు, చింతలపూడి, జంగారెడ్డిగూడెం, తదితర బస్సు స్టాండ్ లలో ఆర్ఓ వాటర్, టాయిలెట్లు, ప్రయాణీకులు కూర్చునేందుకు అవసరమైన కుర్చీలు ఏర్పాటుచేయాలన్నారు. చనుబండ, కృష్ణవరం గ్రామాలకు బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ, పథకాలు, కార్యక్రమాలపై పత్రికలలో ప్రచురించబడే వ్యతిరేక వార్తలపై అధికారులు వెంటనే స్పందించి వివరణలను పత్రికలకు వెంటనే అందించాలన్నారు.

జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడా ఎరువుల సరఫరాకు కొరత లేకుండా చర్యలు తీసుంటున్నామన్నారు. ఎరువులను అధిక ధరకు అమ్మే వారిపై 6ఏ కేసులు నమోదు చేస్తున్నామన్నారు. జిల్లాలో ఉద్యానవన పంటల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నాని, రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలతో జిల్లాలో 200 ఎకరాలలో కోకో సిటీ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. కోకో పంటకు మద్దతు ధర అంశంపై ప్రభుత్వం కమిటి ని నియమించిందన్నారు. పోలవరం ప్రాజెక్ట్ ఏ ఎస్ ఆర్ జిల్లాకు చెందిన నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ పనుల నిమిత్తం ఏలూరు జిల్లాలో 2000 ఎకరాలు గుర్తించామన్నారు. జిల్లాలోని నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి అమలు చేస్తున్నామన్నారు. శాసనమండలి సభ్యులు వంకా రవీంద్రనాథ్ మాట్లాడుతూ జంగారెడ్డిగూడెంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల కొరత సమస్యను పరిష్కరించాలన్నారు. అసంపూర్తిగా ఉన్న ప్రభుత్వ భవనాలు, అంగన్వాడీ భవనాల నిర్మాణాలు పూర్తిచేయాలన్నారు. ద్వారతిరుమల రాయల వారి చెరువులో మట్టి అక్రమ తవ్వకాలపై చర్యలు తీసుకోవాలన్నారు. డిజిటల్ లైబ్రరీల నిర్మాణాలు చేపట్టాలన్నారు. శాసనమండలి సభ్యులు జయమంగళ వెంకటరమణ మాట్లాడుతూ కైకలూరు నియోజకవర్గంలో ఇల్లకాలనీలను మెరక చేయాలన్నారు. కొల్లేరు 5వ కాంటూరులో రోడ్ల అభివృద్ధి చేయాలన్నారు. మండవల్లి మండలంలో 6 ఎకరాల గ్రామ కంఠం భూమిని పేదలకు ఇళ్లస్థలాలుగా మంజూరు చేయాలనీ కోరారు. ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) మాట్లాడుతూ ఏలూరు నియోజకవర్గంలో 22ఏ భూ సమస్యలకు సంబంధించి దేవాదాయ శాఖ వద్ద పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలన్నారు. ఏలూరు నియోజకవర్గంలో ఇళ్ళు మంజూరై ఇల్లు నిర్మించుకోకుండా ఉన్నవారికి సదరు ఇల్లును రద్దు చేసి, అర్హత కలిగిన వేరేవారికి అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. మాదేపల్లిలో టిడ్కో గృహాల కోసం సేకరించిన భూమిలో గృహాల నిర్మాణ పనులు మొదలుపెట్టని కారణంగా, వాటికి పేదలకు ఇళ్ల స్థలాలుగా మంజూరు చేయాలనీ కోరారు. దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ రైతులకు నాసిరకం కొబ్బరి మొక్కలను అందించిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఏలూరు-పంగిడిగూడెం , ఏలూరు-పెరికీడు రోడ్ల నిర్మాణ పనులు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. కొల్లేరులో రోడ్ల మరమ్మత్తు పనులు చేపట్టకుండా అటవీ శాఖ అధికారులు అడ్డుకుంటున్నారని, వాటిని పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. కోతుల బారి నుండి కోకో, కొబ్బరి పంటలను కాపాడుకునేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. మెట్ట ప్రాంతాలలోకూడా కోకో ను అంతర పంటకు వేసుకునే రైతులకు ప్రోత్సహించాలన్నారు. ఉంగుటూరు శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు మాట్లాడుతూ ఉంగుటూరు నియోజకవర్గంలోని పెదనింద్రకొలనులో పేదల కాలనీలో 20 అడుగులు రోడ్డు, 10 అడుగుల రోడ్డుకు తగ్గించారని, కాలనీలో కొంతమంది లబ్ధిదారులు ఇళ్ల స్థలాలు తీసుకోలేదని, వారి స్థానంలో అర్హులకు మంజూరు చేయాలనీ కోరారు.